ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

25-10-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 267 పేజీలు: 10+4 వెల: 6.50

కెనడా ప్రధాని ట్రూడోపై ఎగసిపడిన అసమ్మతి
ప్రియాంక ఆస్తులు రూ. 12 కోట్లు! 5వ

# అమరావతికి కొత్త రైలు మార్గం




## కేంద్ర కేబినెట్ ఆమోదం: రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్

## రూ. 2245 కోట్ల వ్యయంతో 57 కి.మీ. రైల్వే లైన్

## ప్రాజెక్టులో భాగంగా కృష్ణానదిపై 3.2 కి.మీ వంతెన

## అశ్వినీ వైష్ణవ్‌తో విడియో సమావేశంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపి పురందేశ్వరి

**విజయవాడ అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. అమరావతికి 57 కి.మీల మేర కొత్త రైల్వే లైన్ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపినట్టు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. రూ.2245 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టుకు పచ్చజెండా ఊపింది. హైదరాబాద్ కోల్‌కతా, చెన్నై సహా దేశంలోని ప్రధాన మెట్రో నగరాలతో రాజధాని అమరావతిని కలుపుతూ కొత్త రైల్వే ప్రాజెక్టు చేపట్టనున్నట్లు రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా కృష్ణానది పై 3.2 కి.మీ పొడవైన వంతెన నిర్మాణం చేపట్టనున్నారు. అమరావతికి రైల్వేలైన్ మంజూరు చేసిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. అశ్వినీ వైష్ణవ్ నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు పవన్ కల్యాణ్, కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎపి బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరి వర్చువల్‌గాపాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ కొత్త రైల్వేలైన్ ఏర్పాటుతో అమరావతి దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధాన కానుందన్నారు. విశాఖ రైల్వే జోన్ అంశం దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉందని ఈసందర్భంగా గుర్తు చేశారు. భూసేకరణ సహా ఇతర అంశాల్లో రాష్ట్ర సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చరిత్రాత్మక రోజు అని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు అభివర్ణించారు. ఎన్డీయే ప్రభుత్వంపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందన్నారు. రాజధాని నుంచి ఏ ప్రాంతానికైనా అనుసంధానం చాలా కీలకమన్నారు. పది రోజుల స్వల్ప వ్యవధిలోనే కొత్త రైల్వే లైన్ ప్రతిపాదనలు కేబినెట్ ముందుకు తెచ్చారని చెప్పారు. మల్టీ మోడల్ లాజిస్టిక్ హబ్‌గా పరిటాల మారనుందని కేంద్ర రైల్వేశాఖమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. పరిటాలవద్ద మల్టీమోడల్ కార్గో >>2



## కొత్త సిజెఐగా సంజీవ్ ఖన్నా

### నవంబరు 11న బాధ్యతల స్వీకారం

**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్‌ఖన్నా నియామకం జరిగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈమేరకు నియామకాన్ని నోటిఫైచేసారని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్ సోషల్‌మీడియా ఎక్స్‌లో పోస్టుచేసారు. ఆయన నియామకం వచ్చేనెల 11వ తేదీనుంచి అమలులోకివస్తుంది. రాజ్యాంగంనుంచి దాఖలుపడిన అధికారాల మేరకు తాను సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్‌ఖన్నాను నియమిస్తున్నట్లు రాష్ట్రపతి తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయ మూర్తి అయిన ఖన్నా నియామకం నవంబరు 11వ తేదీనుంచి అమలులోకి వస్తుందని ఉత్తర్వుల్లో వివరించారు. ఆ కాపీని కేంద్రన్యాయశాఖ మంత్రి ఎక్స్‌పోస్టుచేసారు. 1960 మే 14వ తేదీ >>2

## హైకోర్టుకు ముగ్గురు కొత్త జడ్జిలు

### న్యాయవాదులు కె. మహేశ్వర రావు, టి. చంద్రధనశేఖర్, చల్లా గుణరంజన్‌లు అదనపు జడ్జిలుగా నియామకం

**విజయవాడ అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ముగ్గురు కొత్త న్యాయమూర్తులు నియమితులయ్యారు. ప్రస్తుతం ఏపీ హైకోర్టులోనే న్యాయవాదులుగా సేవలందిస్తున్న కుంచం మహేశ్వర రావు తూట చంద్రధనశేఖర్ చల్లా గుణరంజన్ లను అదనపు జడ్జిలుగా నియామకానికి రాష్ట్ర >>2

## తీరం దాటుతున్న దానా తుపాను

### గంటకు 120 కిమీ వేగంతో ఈదురుగాలులు, భారీనుంచి అతిభారీ వర్షాలు

**భువనేశ్వర్, అక్టోబరు 24:** వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రానురాను తీవ్ర తుపానుగా మారింది. వాతావరణశాఖ అధికారులు ఈ తుపానుకు దానా పేరుపెట్టిన సంగతి తెలిసిందే గడచిన ఆరుగంటల్లో గంటకు 12 కిలోమీటర్ల వేగంతో వాయవ్య దిశగా కదులుతూ శుక్రవారం ఉదయం 8.30 గంటలకు పరదీప్‌కు ఆగ్నేయంగా 210 కిలోమీటర్ల దూరంలో సాగర్ ద్వీపానికి 310 కిలోమీటర్ల దూరంలో తుపాను కేంద్రీకృతమై ఉంటుందని భారత వాతావరణశాఖ వెల్లడించింది. గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం వేకువజామున తుపాను తీరందాటే అవ >>2

## హెజ్‌బొల్లా కాబోయే చీఫ్ సైఫిద్దీన్ హతం

**బీరూట్, అక్టోబరు 24:** హెజ్‌బొల్లా కాబోయే కొత్తచీఫ్‌నుసైతం మట్టుబెట్టామని ఇజ్రాయెల్ ప్రకటించుకుంది. దక్షిణ బీరూట్‌లోనే ఈనెల తొలి నాళ్లలోనే ఆతడిని అంతంచేసామని ప్రకటించింది. ఇజ్రాయెల్‌మిలిటరీ వివరాలప్రకారం దహియే సబర్బన్ ప్రాంతంలోనే కాబోయే కొత్త చీఫ్ హాషీమ్ సైఫెద్దీన్ లక్ష్యంగాచేసుకుని దాడులుచేసామని, ఆతడితోపాటు మిలిటెంట్‌గ్రూప్ ఇంటెలిజెన్స్ చీఫ్ అలి హుస్సేన్ హజిమానుకూడా కాల్పుల్లో మట్టుబెట్టామనిచెప్పారు. మొదటిసారిగా ఇజ్రాయెల్ తన ప్రత్యర్థి ఉగ్రవాదసంస్థగా పరిగణిస్తున్న హెజ్‌బొల్లా సీనియర్ నాయకుడి మరణంపై ప్రకటన చేసింది

## రూ. 76వేల కోట్లతో రోడ్ల మరమ్మతు

### రూ. 45,300 కోట్లతో నాలుగు గ్రీన్‌ఫీల్డ్ రహదారులు

**విజయవాడ అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జాతీయ రహదారి వ్యవస్థను పూర్తి స్థాయిలో విస్తరిస్తామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఇందుకోసం నిర్దేశించిన ప్రతి కార్యచరణ ప్రణాళికను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో నేషనల్ హైవే ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారు. బెంగళూరు-విజయవాడ ఎకనామిక్ కారిడార్. విజయవాడ-నాగపూర్, రేణిగుంట-నాయుడుపేట, ఔటర్ రింగ్, అమరావతిని కలిపే గుంటూరు- అనంతపురం జాతీయ రహదారి ఇలా పలు జాతీయ రహదారుల పనుల పురోగతిపై సమీక్షించారు. ఇందులో సిఎం చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో చేపట్టబోయే ప్రాజెక్టులన్నింటికి 3 నెలల్లో భూసేకరణ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు,. బెంగుళూరు-కడప-విజయవాడ ఎక్స్‌ప్రెస్ వేకు సమస్యలు ఉన్నాయన్నారు, ఈ ప్రాజెక్టు 15 రోజుల్లో పర్యావరణం అనుమతులు సాధించాలన్నారు. నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తి చేయాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు, బెంగుళూరు-కడప-ఎక్స్‌ప్రెస్ వేకు కొన్ని సమస్యలున్నాయన్నారు. ఈ ప్రాజుక్టు 5 రోజుల్లో పర్యావరణ అనుమతులు సాధించాలన్నారు, నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తి చేయాలి ఆదేశించినట్లు చెప్పారు. దాదాపు రూ.60వేల కోట్లతో పనులు పూర్తిచేయాల్సి ఉందన్నారు. హైదారాబాద్ నుంచి మచిలీపట్టణానికి గ్రీన్‌ఫీల్డ్ ఎక్‌ప్రెస్‌వే నిర్మాణం జరుగనుందన్నారు. ఎకో గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా ఎపి మారనుందని తెలి >>2




TEST DRIVE TODAY | CALL 1800 102 1800 | WWW.MARUTISUZUKI.COM/SWIFT

AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: MITHRA AUTO: CALL: 8297174444. SANTOSH: CALL: 9209094999. VARUN: CALL: 9885260333. BHARGAVI: (NELLORE) CALL: 9676667885. JAYALAKSHMI: (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. REDDY & REDDY MOTORS: (ELURU) CALL: 9133377574. VISHNU CARS PVT. LTD.: (NELLORE) CALL: 9121179380. NOVELTY REDDY & REDDY: (BHIMAWARAM) CALL: 9948814222. E-OUTLETS: VARUN: (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. MITHRA AUTO: (MACHILIPATNAM) CALL: 8886063493. JAYALAKSHMI: (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. BHARGAVI: (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. REDDY & REDDY: (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455. VISHNU CARS : (TADA) CALL: 9121295081.

Creative visualisation. Accessories and features shown may not be part of standard fitment and may vary according to variant. Images used are for illustration purposes only. Black glass on the vehicle is due to lighting effect. Colours shown may vary from actual body colours due to printing on paper. ^Fuel efficiency as certified by test agency Rule 115 of CMVR 1989. #The claim 'Best-in-Segment Mileage' is supported by JATO Dynamics certificate dated 30th April 2024 for Petrol & 27th August 2024 for CNG. **Offers may vary subject to the model and variant purchased. All offers are applicable till 31st October'24 or till stocks last.




గురువారం న్యూఢిల్లీలో ఇండో-జర్మన్ శాస్త్ర, సాంకేతిక సహకారం స్వర్ణోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి డా. జితేంద్రసింగ్ తదితరులు

# కొత్త సిజెఐగా సంజీవ్ ఖన్నా

>> జన్మించిన జస్టిస్ ఖన్నా తన న్యాయవాదవృత్తిని కెరీర్‌ను 1983నుంచి ప్రారంభించారు. ఢిల్లీ బార్‌కౌన్సిల్‌లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. వివిధకోర్టుల్లో ఆయన ప్రాక్టీసుచేసారు. తీస్ హజారి జిల్లాకోర్టులు, ఢిల్లీ హైకోర్టుల్లోకూడా ఖన్నా ప్రాక్టీసు చేసారు. రాజ్యాంగ న్యాయసూత్రాలు, టాక్సేషన్, మధ్యవర్తిత్వం ఇంకా అనేక అంశాలపై సంజీవ్‌ఖన్నాకు మంచి పట్టు ఉన్నట్లు ఇప్పటికీ న్యాయకోవిదులు చెపుతారు. ఆదాయపు పన్ను శాఖకు స్థాయీ సంఘ కౌన్సెల్‌గా కూడా వారి చారు. ఢిల్లీహైకోర్టులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కూడా చారు. కొన్ని కేసులకు కోర్టు ఆయన్ను అమికస్‌క్యూరీగా కూడా నియమించింది. ఢిల్లీ ఎన్సీటీఆర్‌కు ఆయన స్టాండింగ్‌కౌన్సిల్‌గా కూడా నియమితులయ్యారు. ఢిల్లీ హైకోర్టు అదనపు జడ్జిగా 2005లో వచ్చారు. శాశ్వత న్యాయమూర్తిగా 2006లో నియామకం పొందారు. ఢిల్లీ హైకోర్టు, ఢిల్లీ జ్యుడీషియల్ అకాడమీ, ఢిల్లీ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్, జిల్లాకోర్టు మీడియేషన్ సెంటర్లకు సైతం నేతృత్వం వహించారు. 2019 జనవరి 18వ తేదీ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ప్రస్తుతం ఆయన జాతీయ న్యాయసేవల ప్రాధికార సంస్థకు ఎగ్జిక్యూటివ్‌ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. సుప్రీం చీఫ్‌జస్టిస్‌గా పదోన్నతి పొందిన తర్వాత ఆయన 2025 మే 13వ తేదీ రిటైర్ కానున్నారు.

# తీరం దాటుతున్న దానా తుపాను

>> కాశం ఉంది. తీరం దాటే సమయంలో బలమైన ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరించింది. గంటకు 100నుంచి 120 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని చెప్పింది. తుపాను ప్రభావం ఎక్కువగా ఒడిశా, పశ్చిమ బెంగాల్‌పై ఉంటుందని ఎండి డిజి డాక్టర్ మృత్యుంజయ్ మహాపాత్ర అన్నారు. తుపాను తీరం దాటాక ఉత్తరవాయవ్య దిశగా కదులుతుందని, ఆ ప్రభావంతో దక్షిణ జార్ఖండ్‌లోకూడా వర్షాలు కురుస్తాయన్నారు. భారీనుంచి అతిభారీ వర్షాలు ఉంటాయి. గురు,శుక్రవారాల్లోఝార్ఖండ్‌లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు ఉంటాయని వివరించారు. ఇక తీవ్ర తుపాను నేపథ్యంలో పూరీ బీచ్‌లో అలలు భారీగా ఎగిసిపడుతున్నాయి. సముద్రతీరప్రాంతం నుంచి పర్యాటకులతోపాటు స్థానికులను అధికారులు సురక్షితప్రాంతాలకు తరలించారు. భద్రక్‌జిల్లాలో బలమైనగాలులు వీస్తున్నాయి. తుపాను నేపథ్యంలో భారత నావికాదళం మానవతా దృక్పథంతో సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధం అయింది. నౌకాదళకమాండ్ ఒడిశా, ఎపి, పశ్చిమబెంగాల్ అధికారులతో కలిసి కార్యకలాపాలు పర్యవేక్షిస్తోంది. నేవీ సహాయ కార్యక్రమాల్లో సహాయం అందిస్తున్నారు. శుక్రవారం ఉదయం నుంచే వర్షాలు కుండపోతగా కురుస్తాయన్న సమాచారంతో పశ్చిమబెంగాల్‌లోని తీరప్రాంత జిల్లాలను ప్రభుత్వం అప్రమత్తం చేసింది. తుపాను భితర్‌కనికనేషనల్ పార్కు, ధమ్రాపోర్టు సమీపంలో తీరం దాటుతుందని మెట్ అధికారులు ప్రకటించారు. ఒడిశా, పశ్చిమబెంగాల్ తీరప్రాంతాల్లోను, పూరి, సాగర్ ఐలాండ్ ప్రాంతాల్లో గురువారం అర్థరాత్రినుంచి శుక్రవారం వేకువఝామువరకు కూడా 110 కిలోమీటర్ల వేగంతోకూడిన ఈదురుగాలులతోకూడిన భారీ వర్షాలుంటాయని హెచ్చరించడంతోబెంగాల్, ఒడిశా రాష్ట్రాల్లోని తీరప్రాంత జిల్లాల్లోని లోతట్టువాసులను ఖాళీచేయిస్తున్నారు.

# కొత్త రైలు మార్గం

>> టెర్మినల్ వస్తుందని వెల్లడించారు. ఎపిలో 73రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. 160 కి.మీ వేగంతోవెళ్లేలా సెమీ హైస్పీడ్ రైల్వేలైన్ల నిర్మాణం. మొత్తం మూడు కారిడార్లను అప్‌గ్రేడ్ చేస్తున్నాం. అమరావతి-హైదరాబాద్, అమరావతి-చెన్నై కారిడార్ల అభివృద్ధి. అమరావతి బెంగుళూరు కారిడార్ అప్‌గ్రేడ్ చేస్తున్నాం. రైల్వేలైన్ ద్వారా అమరావతికి ప్రత్యక్ష అనుసంధానం ఉంటుంది. పరిశ్రమల స్థాపన ప్రజా రవాణాకు మెరుగైన వ్యవస్థలా ఉంటుంది. బహుళ ట్రాకింగ్ సులభతరంతో పాటు రద్దీని తగ్గిస్తుంది అని కేంద్రమంత్రి వివరించారు. అమరావతికి 57 కి.మీ మేర కొత్త రైల్వేలైన్ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపినట్లు రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. రూ.2245 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టుకు పచ్చ జెండా ఊపింది. హైదరాబాద్ కోల్‌కతా చెన్నై సహా దేశంలోని ప్రధాన మెట్రో నగరాలతో రాజధాని అమరావతిని కలుపుతూ కొత్త రైల్వే ప్రాజెక్టు చేపట్టనున్నట్లు రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా కృష్ణానది పై 3.2 కి.మీ పొడవైన వంతెన నిర్మాణం చేపట్టనున్నారు.

# రూ. 76వేల కోట్లతో రోడ్ల మరమ్మతు


>> పారు ఆక్వా,హార్టికల్చర్ ఎగుమతులకు అవకాశాలు ఉన్నాయని వివరించారు. ఈ సమీక్షకు రాష్ట్ర నేషనల్ హైవే అధికారులు వివిధ ప్రాజెక్టుల పనులు చేస్తున్న ఏజెన్సీల ప్రతినిధులు హాజరయ్యారు. రాష్ట్రంలో ప్రస్తుతం 129 నేషనల్ హైవే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. 3300 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణాలు చేపట్టనున్నారు. రాష్ట్రంలో మొత్తం రూ.76 వేల కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు జరుగుతున్నట్లు ఈ సందర్భంగా సిఎం చంద్రబాబుకు అధికారులు తెలిపారు. రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి కేంద్ర రూ.272.42 కోట్లు మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. శ్రీకాకుళం జిల్లా రణస్థలం వద్ద ఆరు వరుసల ఎలివేటేడ్ కారిడార్ నిర్మాణం చేపట్టనున్నారు. ఈ కారిడార్ నిర్మాణానికి కేంద్రం నిధులు మంజూరు చేసిందన్నారు.

**పోలవరంలో ఫేజ్ 1 పనుల కోసం రూ.7213 కోట్లతో భూ సేకరణ, ఆర్ అండ్ఆర్ ప్యాకేజ్ కింద ఖర్చు**

పోలవరం పనులను నిర్దేశిత వ్యవధిలో నిర్వహించే దశలో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు. జలవనరుల శాఖ, సాగునీటి పథకాలపై ఆయన మంత్రి నిమ్మల రామానాయుడుతో కలిసి అధికారులతో సమీక్షించారు. పోలవరం పనుల్లో ఇసిఆర్ఎఫ్ డ్యామ్ ఏరియాలో డీ వాటర్ పనులు మొదలు పెట్టినట్లు అధికారులు వివరించారు. ఈ ప్రాంతంలో వాటర్ లెవల్‌ను 19 మీటర్ల నుంచి 16 మీటర్లకు ఇప్పటి వరకు తగ్గించినట్లు , ఇప్పటివరకు 0.29 టిఎంసి వాటర్‌ను డీవాటరింగ్ ద్వారా తీసివేసినట్లు అధికారులు వివరించారు. 2026 మార్చి నాటికి డయాఫ్రం వాల్ పనులు పూర్తి చేస్తాం అని బావర్ కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అంతకంటే ముందుగానే పూర్తి చేసే విధంగా ప్రణాళిక రూపొందించాలని సీఎం చంద్రబాబు అన్నారు. పోలవరంలో ఫేజ్ 1 పనుల కోసం రూ.7213 కోట్లతో భూ సేకరణ, ఆర్ అండ్ఆర్ ప్యాకేజ్ కింద ఖర్చు పెట్టాల్సి ఉందని తెలిపిన అధికారులు. దశల వారీగా ఈ నిధుల మంజూరుతో పనులు పూర్తి చేయాలన్న సిఎం, డయా ఫ్రం వాల్ ఈసిఆర్ఎఫ్ డ్యాం నిర్మాణాలకు ఎంత సమయం పడుతుందనేది నిర్ధిష్ట యాక్షన్ ప్లాన్‌తో రావాలని అధికారులకు సూచించారు. హంద్రీనీవా సుజల స్రవంతి మెయిన్ కెనాల్ సామర్థ్యాన్ని పెంచే అంశంపై చర్చించారు. రూ.2561 కోట్లు ఖర్చుపెడితే మొత్తం హంద్రీనీవా కాలువల లైనింగ్ పనులు పూర్తి చెయ్యవచ్చని అధికారులు తెలిపారు. దీని ద్వారా కాలువల సామర్థ్యం పెంపుతో పాటు లైనింగ్ పనులు కూడా పూర్తి చెయ్యవచ్చని అధికారులు తెలుపగా దీనికి సిఎం అంగీకరించారు. హంద్రీనీవా రెండవ ఫేజ్‌లో భాగంగా అడవి పల్లి రిజర్వాయర్‌కు నీవా బ్రాంచ్ కెనాల్‌కు నీటిని తీసుకెళ్లేందుకు పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చెయ్యాలని సిఎం ఆదేశించారు. చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ఫేజ్ 1 పూర్తికి ఇంకా రూ.2043 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు తెలిపారు. వచ్చే సీజన్ నాటికి మొదటి దశలో నీరు అందించేందుకు అవసరమైన పనులు పూర్తి చేయాలని సిఎం ఆదేశించారు.

## జగన్ ఒక్క పైసా ఇవ్వలేదు..
# ఇవ్వడు: హోంమంత్రి అనిత

**విజయనగరం, అక్టోబరు 24: ప్రభాతవార ప్రతినిధి:** జగన్‌తీరు హుద్‌హుద్‌నుంచి చూస్తూనే ఉన్నామని, ఆయన ప్రకటిస్తాడు కానీ ఒక్క పైసాకూడా ఇవ్వడని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అపహాస్యంచేసారు. ఆడపిల్లల్ని అడ్డంపెట్టుకుని రాజకీయం చేయాల్నదే జగన్ ఆలోచన అని అంతకుమించి ఆయన సాధించింది, శోధించింది ఏమీలేదని ఎద్దేవాచేసారు. గురువారం ఆమె జిల్లాలోని గుర్ల గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలను భయపెడుతూ సానుభూతి పొందడం జగన్‌కి అలవాటేనని విమర్శించారు. గత ఐదేళ్లలో జగన్ ఒక్కరినికూడా ఎందుకు పరామర్శించలేదని ఆమె ప్రశ్నించారు. కలలోకి ఏది వస్తే అది మాట్లాడటం ఆయనకి అలవాటు అని దెప్పిపొడిచారు. ఇదే సందర్భంలో ఆమెజిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు చెప్పిన వాటిని ఉటంకిస్తూ కూటమి ప్రభుత్వాన్ని సమర్థించారు.




కొత్త రైలు మార్గం రేఖాచిత్రం

# గంటకు 160 కి.మీ వేగంతో రైళ్లు
## అమరావతి రైల్వే లైన్ ప్రత్యేకతలనేకం

**గుంతకల్లు రైల్వే,అక్టోబరు 24,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పటంలో మరో కొత్త రైలు మార్గం ఎక్కనుంది. నవ్యాంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతిని కలుపుతూ ఎర్రుపాలెం- నంబూరుల మధ్య 57కి.మీలతో రూ.2,245 కోట్ల వ్యయంతో నూతన రైలు మార్గాన్ని నిర్మించేందుకు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని అంగీకరించిన కేంద్రం నూతన రైలు మార్గాన్ని చేపట్టేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదించింది. ఈమేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం ఏర్పాటు చేసిన వర్చువల్ మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ ఆదేశాల మేరకు స్థానిక డిఆర్ఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అదనపు డిఆర్ఎంయు సుధాకర్ కీలక విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు శ్రావణ్ కుమార్, రామకృష్ణ, మురళీకృష్ణ, జయశంకర్ చౌహాన్, అభిమార్, ముఖేష్ కుమార్ నాగర్, ధనుంజయ కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కొత్తగా నిర్మించనున్న ఈ రైలు మార్గం వివరాలను అదనపు డిఆర్ఎం సుధాకర్ పాత్రికేయులకువివరించారు. విజయవాడ- సికింద్రాబాద్ ప్రధాన రైలు మార్గంలోని ఎర్రుపాలెం నుంచి గుంతకల్లు-గుంటూరు-విజయవాడ ప్రధాన రైలు మార్గంలోని నంబూరుల మధ్య రాష్ట్ర రాజధాని అమరావతిని కలుపుతూ 57కిలోమీటర్ల నూతన రైలు మార్గాన్ని నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా కృష్ణానదిపై 3.233కి.మీల పొడవుగల అతిపెద్ద రైల్వే వంతెన నిర్మిస్తున్నామన్నారు. గంటకు 160కి.మీల వేగంతోతిరిగే విధంగా రైలు మార్గాన్ని పటిష్టంగా నిర్మిస్తున్నామన్నారు. మచిలీపట్నం, క్రిష్ణపట్నం, కాకినాడ,ఓడరేవులకు సరుకు రవాణా నిర్వహించేందుకు సౌలభ్యంగా ఉంటుందని చెబుతూ ఎర్రుపాలెం-నంబూరుల మధ్య పెదాపురం, చెన్నారావుపాలెం, గొట్టు ముక్కల్, పరిటాల, కొత్తపల్లి, వడమాను, అమరావతి, తాడకొండ, కొప్పవరం, రైల్వేస్టేషన్లను నిర్మిస్తున్నామన్నారు. తద్వారా నవీన రాజధాని అమరావతికి సికింద్రబాద్, న్యూఢిల్లీ, చెన్నై, విశాఖపట్నం, కలకత్తా,ముంబైవంటి ప్రధాన నగరాలకు వాణిజ్య, వర్తక వ్యాపారాల నిమిత్తం రాకపోకలు సాగించే వినియోగదారులకు ఇది ఎంతోసౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ ప్రాజెక్టును రానున్న మూడు/నాలుగేళ్లలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

# హైకోర్టుకు ముగ్గురు కొత్త జడ్జిలు

>> పతి ఆమోదం లభించింది. వీరి నియామకంకోసం ఇటీవల సుప్రీంకోర్టు కొలీజియం కేంద్రానికి సిఫారసు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిలతో చర్చించిన తర్వాత వీరిని ఎపి హైకోర్టులో అదనపు జడ్జిలుగా నియమిస్తున్నట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ ఎక్స్‌లో వెల్లడించారు. అలాగే కర్ణాటక హైకోర్టులో అదనపు జడ్జిగా ఉన్న జస్టిస్ సిద్ధయ్య రాచయ్యను అదే హైకోర్టులో శాశ్వత జడ్జిగా నియమించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఎపి హైకోర్టులో 26 మంది న్యాయమూర్తులు పనిచేస్తున్నారు. వీరిలో సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ నరేందర్ ఉత్తరాఖండ్ హైకోర్టు సిజెగా ఇటీవల సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసిన విషయం తెలిసిందే. తాజాగా వీరి నియామకంతో హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 29కి చేరింది. ఎపి హైకోర్టులో మొత్తం 37 మంది జడ్జీల నియామకానికి ఆమోదం ఉంది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 24/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 162640
2nd Prize Rs.7000/- 53996
3rd Prize Rs.3500/-
22822 28171 37888 46743 58303
62159 62533 73914 82268 86438
4th Prize Rs.200/-
2163 2379 2588 3544 3932
4534 7634 8380 9763 9775
5th Prize Rs.100/-
1008 2446 3029 3539 3709
3927 6382 7418 8392 9523
6th Prize Rs.50/-
0029 1774 3759 5129 6656 8454
0227 1797 3788 5153 6883 8485
0235 2079 3851 5484 6926 8652
0257 2167 4026 5488 6980 8715
0387 2260 4199 5508 7125 9094
0411 2265 4232 5668 7307 9190
0521 2283 4269 5671 7314 9368
0560 2493 4480 5812 7472 9383
0627 2591 4614 5830 7583 9411
0704 2741 4629 6007 7620 9488
0860 2879 4635 6051 7916 9576
1171 3091 4808 6095 7919 9581
1193 3242 4867 6347 7969 9792
1554 3367 4891 6349 8103 9839
1569 3533 4981 6435 8159 9917
1610 3568 5029 6482 8366
1662 3667 5117 6566 8446

SINGAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 354499
2nd Prize Rs.7000/- 54711
3rd Prize Rs.3500/-
07372 09257 15705 18166 23941
33450 39169 57370 70997 77542
4th Prize Rs.200/-
4350 5355 5538 5583 7041
7478 8192 8203 9229 9506
5th Prize Rs.100/-
0807 1571 2553 3697 3727
4435 4583 4759 5584 5959
6th Prize Rs.50/-
0017 1393 3189 5059 7080 8445
0315 1399 3192 5254 7166 8486
0363 1415 3287 5377 7203 8674
0373 1440 3448 5465 7315 8733
0399 1641 3922 5511 7361 9047
0442 2127 3979 5539 7426 9278
0528 2139 3999 5550 7544 9444
0739 2284 4059 5769 7610 9526
0800 2380 4083 6031 7724 9563
0899 2660 4226 6114 7941 9573
0993 2807 4267 6349 8003 9691
1011 2881 4395 6364 8110 9742
1020 2935 4530 6436 8228 9802
1046 2939 4584 6472 8233 9813
1095 2992 4620 6711 8237 9866
1167 2994 4730 6870 8396
1192 3099 4951 7077 8421

KUIL SERIES Dr No:17
1st Prize Rs.100000/- 162413
2nd Prize Rs.7000/- 72725
3rd Prize Rs.3500/-
07604 07639 12641 14992 17126
25598 41386 58077 69829 84389
4th Prize Rs.200/-
0730 1095 1331 2421 2446
5198 5630 6136 6882 9210
5th Prize Rs.100/-
1238 1600 1686 2830 4059
4748 5234 5594 6024 9084
6th Prize Rs.50/-
0210 1355 2469 4388 6533 8618
0268 1358 2870 4841 6545 8826
0269 1425 2914 4856 6582 8964
0405 1657 2950 4913 6596 9020
0512 1780 3073 4983 6710 9050
0622 1804 3076 5016 6743 9073
0628 1864 3439 5082 6925 9105
0631 1907 3466 5460 7356 9362
0708 1990 3801 5519 7546 9389
0712 2086 3821 5538 7635 9393
0820 2118 3822 5982 7751 9419
0866 2320 4014 6018 7795 9493
0878 2357 4051 6089 7930 9623
0885 2423 4091 6092 7936 9662
0917 2424 4167 6113 8158 9774
1097 2462 4179 6175 8360
1302 2463 4294 6337 8500

ROSA SERIES Dr No:17
1st Prize Rs.100000/- 811216
2nd Prize Rs.7000/- 13534
3rd Prize Rs.3500/-
31940 34355 37884 50362 57554
58756 66544 69938 76742 97490
4th Prize Rs.200/-
0660 1465 2065 3779 6318
6876 7565 7981 8076 9897
5th Prize Rs.100/-
1016 1153 3049 4120 4298
4621 6303 7224 8320 9803
6th Prize Rs.50/-
0123 1714 3250 4896 6689 8394
0156 1824 3252 5005 6795 8525
0167 2029 3294 5105 6848 8527
0173 2269 3299 5137 7016 8703
0192 2284 3414 5197 7017 8864
0195 2360 3502 5284 7093 9090
0236 2394 3558 5343 7213 9091
0298 2398 3587 5361 7260 9109
0440 2500 3617 5426 7402 9153
0449 2521 3676 5819 7458 9365
0474 2596 3919 6016 7702 9417
0753 2635 3985 6118 7727 9651
0871 2645 4056 6177 7780 9757
1077 2707 4169 6387 7802 9767
1169 3043 4354 6401 7858 9932
1319 3127 4446 6404 7874
1671 3176 4553 6595 8087

DEAR SERIES Dr No:17
1st Prize Rs.100000/- 472631
2nd Prize Rs.7000/- 18374
3rd Prize Rs.3500/-
01918 07095 28472 61474 61697
64170 69603 88279 92463 92830
4th Prize Rs.200/-
0058 1909 2039 2258 4793
7561 8430 8559 8735 8939
5th Prize Rs.100/-
0280 0978 3616 4247 6708
7165 7278 8003 8695 9665
6th Prize Rs.50/-
0104 1430 3174 4711 6493 9086
0109 1449 3213 5027 6857 9088
0131 1491 3286 5226 6973 9158
0333 1518 3298 5259 7077 9211
0392 1564 3327 5307 7138 9304
0485 1614 3648 5383 7385 9307
0674 1670 3678 5424 7573 9351
0779 2077 3682 5658 7651 9381
0828 2086 3976 5713 7959 9545
0847 2230 4038 5776 8046 9555
0883 2277 4053 5824 8398 9640
0928 2297 4068 5902 8426 9693
0947 2555 4105 6011 8431 9698
0950 2597 4132 6070 8623 9731
0959 2649 4271 6325 8868 9950
1125 2776 4379 6401 8975
1161 3155 4486 6422 9028

THANGAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 382288
2nd Prize Rs.7000/- 96232
3rd Prize Rs.3500/-
04309 13092 20888 39129 51701
56244 57094 61675 81454 87888
4th Prize Rs.200/-
0470 0722 0893 3996 4963
6450 6815 6876 8660 8931
5th Prize Rs.100/-
0164 0813 1092 3400 3594
3838 6046 6998 7379 7616
6th Prize Rs.50/-
0057 1973 3465 5338 7163 8861
0087 2034 3527 5449 7191 8944
0177 2087 3538 5667 7199 8962
0300 2106 3584 5676 7213 9127
0376 2469 3655 5961 7378 9154
0460 2607 3711 6003 7731 9248
0575 2720 4040 6087 7785 9256
0715 2807 4071 6206 7816 9288
0871 2820 4193 6225 7923 9378
0875 2888 4215 6253 8028 9471
0896 2982 4335 6421 8039 9694
0942 3003 4464 6424 8156 9770
1094 3193 4556 6814 8250 9872
1103 3195 4804 7016 8370 9930
1213 3205 5098 7028 8437 9980
1255 3382 5259 7054 8588
1963 3455 5315 7124 8608

THE GOVERNMENT OF BODOLAND
Results of 24/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 718135
2nd Prize Rs.7000/- 03811
3rd Prize Rs.3500/-
10407 30124 39171 41521 46079
61407 61752 61892 72473 86818
4th Prize Rs.200/-
0590 1885 2535 3420 8934
9065 9409 9639 9826 9905
5th Prize Rs.100/-
2955 3910 4411 5026 5252
7156 7165 7696 8645 8998
6th Prize Rs.50/-
0244 1463 3475 5139 6266 8836
0299 1535 3554 5208 6537 8855
0474 1581 3637 5338 6540 9086
0488 1649 3679 5509 6543 9302
0570 1689 4166 5553 6711 9449
0613 1724 4178 5562 7032 9484
0669 2033 4214 5587 7047 9526
0713 2142 4449 5607 7104 9561
0741 2233 4547 5693 7184 9574
0750 2289 4696 5715 7486 9637
0914 2748 4718 5763 7669 9641
0943 2865 4932 5783 7911 9857
1044 2888 4975 5837 7984 9926
1100 3029 4978 5931 8266 9940
1296 3034 5050 5961 8513 9958
1359 3186 5072 6124 8618
1426 3333 5102 6261 8681

NALLANERAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 248334
2nd Prize Rs.7000/- 90537
3rd Prize Rs.3500/-
10162 24022 24729 27056 34421
41369 46061 52543 64681 95915
4th Prize Rs.200/-
0931 3324 3428 3644 3784
4638 5235 7287 9022 9873
5th Prize Rs.100/-
2457 4324 6789 6833 6858
7229 8771 9234 9288 9343
6th Prize Rs.50/-
0010 1386 3806 5243 6929 8855
0127 1642 3845 5267 7005 8884
0215 1762 4017 5378 7033 9000
0237 1807 4038 5385 7145 9028
0362 1861 4239 5676 7221 9093
0376 1905 4242 5775 7223 9100
0398 2226 4365 5828 7336 9133
0461 2239 4430 5832 7542 9175
0572 2646 4695 6005 7832 9218
0616 2675 4758 6068 8173 9460
0714 2717 4883 6126 8251 9581
0727 2727 4916 6358 8318 9755
0950 2995 4966 6564 8406 9774
1075 3049 4986 6595 8567 9788
1189 3096 5001 6679 8624 9915
1285 3491 5036 6800 8746
1378 3713 5069 6818 8823

KUMARAN SERIES Dr No:17
1st Prize Rs.100000/- 766347
2nd Prize Rs.7000/- 38214
3rd Prize Rs.3500/-
11361 13325 31822 37816 45909
51323 69663 81143 87243 95063
4th Prize Rs.200/-
0057 0465 1687 2024 2946
3122 3641 3878 6636 9867
5th Prize Rs.100/-
0094 0570 2178 4404 5479
5543 7057 8242 9082 9984
6th Prize Rs.50/-
0076 1525 3030 5301 6571 8394
0258 1537 3091 5334 6609 8434
0275 1670 3499 5357 7255 8576
0427 1679 3677 5370 7424 8728
0493 1721 3711 5400 7782 8907
0503 1759 3728 5419 7785 9084
0739 2153 4334 5656 7823 9123
0925 2283 4499 5705 7880 9187
0957 2525 4504 5832 7907 9508
0965 2599 4547 5842 7968 9544
1056 2608 4572 5957 7995 9623
1075 2728 4887 6012 8116 9674
1332 2815 4951 6304 8122 9678
1349 2858 5058 6333 8140 9887
1414 2867 5109 6387 8204 9924
1429 2909 5121 6439 8264
1456 3001 5125 6494 8313

VISHNU SERIES Dr No:17
1st Prize Rs.100000/- 983649
2nd Prize Rs.7000/- 76125
3rd Prize Rs.3500/-
00915 23498 28846 33934 34727
46020 51734 53029 82922 98261
4th Prize Rs.200/-
1076 2809 2866 3795 4070
4328 5287 5642 9018 9914
5th Prize Rs.100/-
0050 0085 1285 3214 5422
6679 8978 9104 9130 9243
6th Prize Rs.50/-
0070 1815 3484 4585 6718 8201
0098 1817 3511 4678 6809 8335
0147 1831 3562 4699 6904 8386
0258 2068 3574 4758 6951 8511
0335 2270 3602 4800 6999 8582
0652 2396 3619 4940 7161 8682
0673 2658 3667 5391 7213 8690
0714 2682 3809 5482 7346 9200
0763 2834 3829 5538 7364 9481
0823 3044 3927 5542 7405 9486
0873 3067 3929 5706 7418 9646
1033 3165 4270 5768 7602 9687
1582 3198 4353 5853 7753 9884
1592 3304 4410 6279 7796 9949
1716 3333 4433 6356 7858 9966
1719 3411 4455 6686 7901
1790 3426 4509 6714 8010

SWARNALAXMI SERIES Dr No:17
1st Prize Rs.100000/- 574834
2nd Prize Rs.7000/- 96492
3rd Prize Rs.3500/-
17181 28245 28568 39326 39932
41145 52799 63783 85370 96264
4th Prize Rs.200/-
1513 1880 1918 2566 3119
6139 6508 6575 7734 9701
5th Prize Rs.100/-
0767 2110 2486 4841 7586
8009 8281 9284 9767 9800
6th Prize Rs.50/-
0109 1966 3880 5156 6414 8501
0124 2005 3886 5277 6613 8604
0381 2042 3889 5287 6668 8742
0499 2151 3914 5299 6777 8793
0765 2160 3921 5342 6878 8875
0781 2311 4002 5403 6957 8954
0908 2324 4033 5588 7001 9000
1009 2389 4372 5709 7086 9051
1036 2456 4426 5782 7411 9098
1081 2482 4456 5867 7496 9346
1120 2999 4619 5921 7619 9418
1237 3369 4832 6060 7695 9434
1243 3444 4938 6161 7743 9528
1470 3468 4969 6241 7844 9546
1605 3480 5026 6273 8035 9799
1694 3550 5072 6287 8072
1803 3715 5076 6382 8280


LION SERIES Dr No:17
1st Prize Rs.100000/- 816865
2nd Prize Rs.7000/- 62751
3rd Prize Rs.3500/-
16215 27366 38107 49464 51868
62340 73567 73787 84632 95575
4th Prize Rs.200/-
0055 0159 1639 2504 2986
3099 3238 4889 5214 8726
5th Prize Rs.100/-
0113 0432 0598 1021 1515
2715 3020 3632 5989 8513
6th Prize Rs.50/-
0105 1593 3574 5343 6919 8273
0148 1768 3613 5482 7130 8311
0258 1973 3740 5516 7227 8314
0417 2042 3830 5539 7237 8406
0456 2118 3904 5570 7340 8422
0522 2142 4112 5576 7453 8985
0541 2291 4302 5676 7717 9197
0617 2306 4444 5865 7760 9282
0692 2409 4447 6171 7886 9336
0703 2543 4515 6261 7967 9340
0723 2585 4638 6296 8024 9353
0844 2648 4851 6379 8066 9600
0906 2961 5049 6407 8109 9750
1116 3063 5086 6505 8177 9808
1150 3226 5122 6568 8205 9866
1358 3287 5285 6717 8237
1439 3540 5293 6756 8268

# చెల్లిపై ప్రేమతో జగన్ షేర్లు బదలీ చేసారనేది పచ్చి అబద్ధం
## పిసిసి అధ్యక్షురాలు షర్మిల

**విజయవాడ,అక్టోబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** చెల్లిపై ప్రేమతో జగన్ షేర్లు బదలీ చేసారనేది పచ్చి అబద్ధమని ఆయన సోదరి, పిసిసి అధ్యక్షురాలు షర్మిల వ్యాఖ్యానించారు. ఆమె గురువారం మీడియాతో మాట్లాడుతూ జగన్ బెయిల్ రద్దుకు కుట్ర అనడం శతాబ్దపు పెద్ద జోక్‌గా అభివర్ణించారు, ఆస్తుల వ్యవహారంలో షర్మిల తన అన్న జగన్‌ను పలు ప్రశ్నలు సంధించారు. ఆస్తులపై ప్రేమతో రక్తబంధం అనుబంధాలను మార్చారన్నారు. కుటుంబవిషయాలను రోడ్లమీదకు తీసుకుని వచ్చారు ఇది చాలదన్నట్లు ఇప్పుడు కోర్టుల వరకు తీసుకుని వెళ్లారు.

ఆస్తులు లాక్కోవడానికి కారణాలు చెబుతున్నారు, వాటిలోనిజంలేదు, ఇడి కేసులు బెయిల్ రద్దవుతుందని కారణాలు చెబుతున్నారు. కానీ వాస్తవం లేదన్నారు. ఇడి కేసులు, బెయిల్ రద్దవుతుందని కారణాలు చెబు తున్నారు. సరస్వతి కంపెనీ షేర్లును ఇడి అటాచ్ చేయలేదన్నారు. 2019లో 100శాతం వాటాలు బదలాయిస్తామని ఎంవోయూపై సంతకం చేసారు. కాలగతిలో అదేమైందన్నారు. అప్పుడు అసలు బెయిల్ సంగతి గుర్తురాలేదన్నారు. 2021 క్లాసిక్స్, నందూరు ఫేర్ల కొనుగోలు ఎలా అనుతినిచ్చారు? అప్పుడు బెయిల్ సంగత ఏమైంద న్నారు. భార్య ఆమె తల్లి షేర్ల గిఫ్ట్ డీడ్ ఎలా ఇచ్చారు ? అని షర్మిలను ప్రశ్నించారు.

# చంద్రబాబూ... మీ ఇళ్లల్లో గొడవలు లేవా?
## మాజీ సిఎం వైఎస్ జగన్



**విజయనగరం, అక్టోబరు 4 (ప్రభాతవార్త ప్రతినిధి):** చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, ఇష్యూస్‌ని కవరప్ చేసే ప్రయత్నం చేస్తున్నారని మాజీ సిఎం, వైసీపీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్ ఆక్షేపించారు. వంద రోజుల పాలన, సూపర్‌సిక్స్ పథకాల గురించి అడిగితే తిరుపతి లడ్డు అంశాన్ని తీసుకొచ్చారని ఎద్దేవా చేశారు. గురువారం ఆయన జిల్లాలోని గుర్ల గ్రామాన్ని సందర్శించి డయేరియా బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ చంద్రబాబుతో పాటు కొన్ని పత్రికలు, ఛానెళ్లపై మండిపడ్డారు. తమ కుటుంబ ఆస్తులు, పంపకాలపై వచ్చిన కథనాలపై స్పందిస్తూ ఇలాంటి గొడవలు మీ ఇళ్లల్లో లేవా అని చంద్రబాబుతో పాటు ఆయా పత్రికలు, ఛానెళ్ల యజమాన్యాలని ప్రశ్నించారు. తమ కుటుంబ వ్యవహారాలను జగన్ 'ఘర్ ఘర్‌కి కహానీలు'గా అభివర్ణించారు. విజయనగరం జిల్లా గుర్ల గ్రామంలో ఇంత దారుణం జరిగితే పట్టించుకోని చంద్రబాబు తాను ఇక్కడికి వస్తున్నానని ఇవాళ్టికి ఇవాళ తన ఫోటోతో పాటు తన చెల్లి, తల్లి ఫోటోలు వేయించారని జగన్ మండిపడ్డారు. లేని పోని వాటిని క్రియేట్ చేయడం, వక్రీకరించడం మానుకుని పరిపాలనపై దృష్టి సారించాలని బాబుకి సూచించారు.

**అసహనం...**

పాత్రికేయులతో మాట్లాడుతున్న సమయంలో జగన్ అసహనానికి గురయ్యారు. అక్కడికి వచ్చిన జనం అరుపులు, కేకలు వేయడంతో ఆపాలని ఆయన పదే పదే విజ్ఞప్తి చేశారు. అయినా జనం వినకపోవడంతో తన మీద ఏ మాత్రం గౌరవం ఉన్నా ఆపాలని మరోసారి కోరారు. అప్పటికీ కేకలు ఆపకపోవడంతో వెళ్లిపోమంటే వెళ్లిపోతానని అంటూ వెళ్లిపోయేందుకు సిద్ధమైపోయారు. దీంతో స్థానిక నాయకులు జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దారు. మాజీ డిప్యూటీ సిఎం పాముల పుష్పశ్రీ వాణి, జిల్లా వైసీపీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, వరుదు కళ్యాణి, మాజీ ఎమ్మెల్యేలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేదీ : 25-10-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
నవమి రా.3.23,
పుష్యమి ఉ.7.39
వర్జ్యం : రా.9.34-11.19
దు.ఉ.8.30-9.16,(2) మ.12.23-1.09
శుభసమయం: ఉ.9.25-10.45,
సా.6.00-7.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** ఆర్థిక లావాదేవీలు కొంత నిరాశ పరుస్తాయి. ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**వృషభం:** సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. కుటుంబ సభ్యుల నుండి సాయం అందుతుంది.

**మిథునం:** జీవిత భాగస్వామ్య సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కర్కాటకం :** కాంట్రాక్టులు దక్కించుకొంటారు. సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఇంటాబయటా అనుకూలం.

**సింహం:** ఉద్యోగులలో బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. మీ ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

**కన్య :** చర్చలు మందకొడిగా సాగుతాయి. బంధువుల నుండి కీలక సమాచారం అందుతుంది. అందరిలోనూ గుర్తింపు పొందుతారు.

**తుల :** దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకొంటారు. ప్రముఖులతో ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తారు.

**వృశ్చికం:** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**ధనుస్సు:** కళాకారులు, రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి ప్రభుత్వ రంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**మకరం:** ఎంతో కాలంగా వేధిస్తున్న సమస్యలు కొంతవరకు తీరుతాయి. వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి.

**కుంభం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. విలువైన వస్తు వస్త్రాభరణాలు కొనుగోలు చేస్తారు.

**మీనం :** సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆదాయమార్గాలు మెరుగు పడును. ఇంటా బయటా ప్రోత్సాహం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



ఎస్ఆర్ఎం విద్యార్థిని నిత్యకు రూ.50వేల చెక్కును ప్రదానం చేస్తున్న సీఎం చంద్రబాబు, పక్కన కేంద్రమంత్రి రామ్మోహన్నాయుడు, రాష్ట్రమంత్రులు అచ్చెన్నాయుడు,జనార్ధన్‌రెడ్డి

# ఎస్ఆర్ఎం విద్యార్థులకు సిఎం ప్రశంసలు

## - రూ.50వేల నగదు బహుమతి అందజేత

**మంగళగిరి,అక్టోబర్ 24,ప్రభాతవార్త :** ఏపి ఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ విద్యార్థులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభినందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం, ఏపి డ్రోన్ కార్పొరేషన మరియు కేంద్ర పౌర విమానయాన శాఖలు సంయుక్తంగా సోమ, మంగళవారాల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి డ్రోన్ సమ్మిట్‌కు ముఖ్యఅతిధిగా హాజరైన ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఎస్ఆర్ఎం విద్యార్థులు ప్రదర్శించిన డ్రోన్ టెక్నాలజీ ఎగ్జిబిషన్‌ను తిల కించి ప్రశంసలు కురిపించారు.మల్లి స్పెక్ట్రల్ ఇమేజింగ్,మెషిన్ లెర్నింగ్,డ్రోన్ టెక్నాలజీలను అనుసంధానం చేసి సరస్సులు,నదుల్లోని నీటి నాణ్యతను గుర్తించే శాస్త్ర సాంకేతికతను విద్యార్థులు తయారుచేసి డ్రోన్ సమ్మిట్ ప్రదర్శనలోఉంచారు.ఈ ప్రాజెక్టు వివరాలను తెలుసుకున్న ముఖ్యమంత్రి విద్యార్థులు నిత్య,సుమయామ్రీన్,హితేశ్వరరాజులను అభి నందించారు. రూ.50వేల నగదు బహు మతిని కూడా అందజేశారు.

కార్యక్రమంలో యూనివర్సిటీ సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్లు డాక్టర్ ప్రణవ్ పెద్దింటి,డాక్టర్ హరీష్‌లు ఈ ప్రాజెక్టుకు మెంటార్లుగా వ్యవహరించారు. యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ మనోజ్‌కుమార్ అరోరా.సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ రవితేజలు విద్యార్థులను అభినందించారు.

# నేటి నుంచి జాతీయస్థాయిలో పశుగణన

### రాష్ట్రంలో 1.50 కోట్ల కుటుంబాలకు సంబంధించిన పశువుల వివరాలు నమోదు

### 21,173 గ్రామాలు, పట్టణ ప్రాంతాలలో సమాచార సేకరణ

### పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖల కార్యదర్శి యమ్.యమ్. నాయక్

**సచివాలయం. అక్టోబర్ 24. ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా 25 అక్టోబర్ 2024 నుండి 28 ఫిబ్రవరి 2025 వరకు 21వ అఖిల భారత పశు గణన చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభి వృద్ధి, మత్స్య శాఖల కార్యదర్శి యమ్.యమ్. నాయక్ తెలిపారు. గురువారం పశు సంవర్ధక శాఖ కార్యాలయం నుండి ఆ శాఖ కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారులకు 21వ అఖిల భారత పశు గణన నిర్వహణపై తగు సలహాలు, సూచనలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో మన రాష్ట్రంలో మొత్తం 1.50 కోట్ల కుటుంబాలకు సంబంధించిన పశువుల వివరాలను నమోదు చేయాల్సి ఉందన్నారు. విషయ సేకరణదారులు మీ గృహ సందర్శనకు వచ్చిన సమయంలో తమ వద్ద ఉన్న పశువులు మరియు కోళ్ళ సంఖ్యపై సరైన సమాచారాన్ని వారికి అందించాలన్నారు. పశు గణనలో భాగంగా గణన ప్రక్రియ పూర్తయినట్లు గుర్తుగా ప్రతి ఇంటి ముందు తలుపు యొక్క కుడి ఎగువ మూలన స్టిక్కర్లు ఉంచుతారని తెలిపారు. ఈ పశు గణన భవిష్యత్ ప్రణాళిక మరియు విధాన రూపకల్పనకు కీలకమైన సమాచారాన్ని అందిస్తుందన్నారు. ఇది పశు సంవర్ధక రంగానికి మరియు ఆంధ్రప్రదేశ్‌లోని పశు సంవర్ధక రంగంపై ఆధారపడిన కుటుంబాల జీవనోపాధికి తోడ్పడేలా కార్యక్రమాలు సమర్ధవంతంగా రూపొందించడానికి దోహదపడుతుందన్నారు. వ్యవసాయంపై ఆదారపడిన కుటుంబాలకు పశు పోషణ అదనపు ఆదాయాన్ని అందిస్తుం దన్నారు. అనేక భూమిలేని కుటుంబాలకు ప్రాథమిక జీవనోపాధిగా పని చేస్తుందన్నారు. పశు పోషణ ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాలు మరియు సంక్షోభ సమయాల్లో గ్రామీణ ప్రాంతాలలో కీలకమైన ఆదాయ వనరుగా ఉంటుందన్నారు. పశు గణన ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించడుతుం దన్నారు. పశు గణన మొట్ట మొదటి సారిగా 1919, 1920వ సంవత్సరంలో నిర్వ హించారన్నారు. అప్పటి నుండి ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక సారి నిర్వహిస్తారన్నారు. ఇప్పటి వరకు 20 పశు గణనలు నిర్వహించబడ్డాయని మరియు చివరి పశు గణన 2019లో చేశారన్నారు. 21వ పశు గణన 25 అక్టోబర్ 2024న ప్రారంభం కానుందన్నారు. ఈ పశు గణన ద్వారా పశువులు, గేదెలు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలు మరియు వివిధ రకాల కోళ్ళు, పక్షులతో సహా 16 రకాల పెంపుడు జంతువులపై జాతుల వారీగా సమాచారాన్ని సేకరిస్తారన్నారు. నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డ్ భాగస్వామ్యంతో భారత ప్రభుత్వం అభివృద్ధి చేసిన అండ్రాయిడ్ అప్లికేషన్‌ను ఉపయోగించి ఈ పశు గణన ఆన్ లైన్‌లో నిర్వహిస్తారన్నారు. ఆంధ్రప్రదేశ్ పశు గణనలో 5390 వంటి విషయ సేకరణదాలు, 1237 మంది సూపర్‌వైజర్లు, 45 మంది న్యూనీ ఆఫీసర్లు మరియు ఇతర ఫీడ్ సిబ్బంది ఉంటారన్నారు. 21173 గ్రామాలు మరియు పట్టణ ప్రాంతాలలో (17244 గ్రామీణ గ్రామాలు మరియు 3929 పట్టన వార్డులు) గృహ మరియు గృహేతర వ్యక్తుల నుండి సమాచారం సేకరిస్తారన్నారు. 21వ పశు గణన మన రాష్ట్రంలో నిర్వహించడానికి 5390 ట్రావెలింగ్ కిట్లు, 60 వేల వాల్ పోస్టర్లు, 1.50 కోట్ల గృహ స్టిక్కర్లు మరియు 8 వేల ఐడీ కార్డులతో సహా కీలకమైన మెటీరియల్‌ను పశు గణన కార్యకలాపాలు సజావుగా జరిగేలా జిల్లాలకు పంపిణి చేయడం జరిగిందన్నారు.

## వైఎస్సార్సీ మాజీ ఎంపి నందిగం సురేష్ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

**విజయవాడ అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా మాజీ ఎంపీ నందిగం సురేష్ బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణ జరిపింది. తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. వెలగపూడిలో మరియమ్మ అనే మహిళ హత్య కేసులో నందిగం సురేష్ నిందితుడిగా ఉన్నారు. ఈ కేసులో బెయిల్ పిటిషన్ కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం సురేష్ ఈ కేసులో అరెస్టై గుంటూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

# డయేరియా మరణాలను కప్పిపుచ్చేందుకు కూటమి పెద్దల యత్నం

## మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విమర్శ


డయేరియాతో మృతి చెందిన కుటుంబీకులను ఓదారుస్తున్న జగన్మోహన్‌రెడ్డి

**గుర్ల, (విజయనగరం జిల్లా), అక్టోబరు 24 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లాలోని మండల కేంద్రం గుర్లలో డయేరియా మరణాలను కప్పిపుచ్చేందుకు కూటమి ప్రభుత్వ పెద్దలు ప్రయత్నించారని మాజీ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి విమ ర్శించారు. డయేరియా మరణాలు సంభ వించిన గుర్లలో ఆయన గురువారం పర్యటించారు. బాధితులను పరామర్శ చేశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మరణాలపై అధికారులు, మంత్రులు చెప్పిన మాటలకు పొంతన లేకుండా పోయిందని ఆయన ఎద్దేవా చేశారు. గుర్లలో డయేరియా వల్ల ఏకంగా 14 మంది మరణించారని ఆయన పేర్కొన్నారు అయినప్పటికి ప్రభుత్వం నుంచి స్పందన కనీస స్థాయిలో కూడా లేదని ఆరోపించారు. ఇష్యు పెద్దది కావడంతో చంద్రబాబునాయుడు ఎట్టకేలకు ఒప్పుకుని 8 మంది మరణించారని ప్రకటించారని, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పర్యటించి పది మరణాలు అని చెప్పారని జిల్లా కలెక్టర్ దారుణంగా ఒకే ఒక్కరే మరణించారని చెప్పారని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వ హయాంలో గ్రామ స్వరాజ్యం ఎలా తయారయిందో చెప్పడానికి గుర్ల గ్రామం ఒక ఉదాహరణ గా చెప్పుకోచ్చని అన్నారు గుర్లలో తాగునీరు బాగాలేక డయేరియాతో మరణాలు సంభవించాయని జగన్ ఆరోపించారు. మరణాల సంఖ్యను తక్కువ చేసి చూపించేందుకు మంత్రులు, అధికారులు ప్రయత్నించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామానికి ఆనుకుని ఉన్న చంపావతిలో దారుణాతి దారుణ పరిస్థితులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు ముఖ్య మంత్రి అయిన తర్వాత రక్షిత మంచినీటి పథకాలు మెయింటనెన్స్ రెన్యువల్‌కూడా చేయలేదని విమర్శించారు. దాని ఫిల్టర్లు మార్చారా?లేదా? కనీసం క్లోరినేషన్ జరిగిందా ? అన్న కనీసం ఆలోచన కూడా లేదని ఆయన ఆరోపించారు. గ్రామంలో సచివాలయం ఉన్నా శానిటేషన్ చేయాలన్న ఆలోచన కూడా రాలేదని జగన్ ఆరోపించారు. ఈ మండలానికి సంబంధించి 345 మంది ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేరగా, ప్రైవేటు ఆసుపత్రుల్లో అంత కంటే ఎక్కువగా దాదాపు 450 మంది చికిత్స పొందుతున్నారని వివరించారు. ఇప్పటికీ గరివిడి, గజపతినగరం, దత్తిరాజేరు మండలాల్లో డయేరియా కేసులు ఉన్నాయని జగన్ తెలిపారు. డయేరియా బాధితులను మెరుగైనవైద్యంకోసం ఇటు జిల్లా కేంద్రం విజయనగరం గాని, అటు విశాఖపట్నంగాని ఎందుకు పంపించలేకపోయారని జగన్ ప్రశ్నించారు.గుర్లలో డయేరియాతో 14 మంది మరణించడం దారుణమని ఆయన పేర్కొన్నారు. మరి ప్రభుత్వానికి బాధ్యతలేదా అని ఆయన ప్రశ్నించారు. తాము విపక్షంలో ఉన్నా బాధితులను పార్టీ నుంచి ఆదుకుంటామని, డయేరియాతో మరణించిన వారికి చెరో 2 లక్షల రూపాయిల వంతున ఆర్థిక సాయం చేస్తామని ఆయన ప్రకటించారు. ఇప్పటికైనా చంద్రబాబునాయుడు డైవర్షన్‌పోలిటిక్స్ ఆపి వాస్తవాలను ప్రజలతో పంచుకోవాలని జగన్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, వరుదు కళ్యాణి , మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారామ్; ధర్మాన కృష్ణదాస్,బొత్స అప్పలనర్సయ్య, పాముల పుష్పశ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

# డయేరియాను అదుపు చేయాలి

### వాటర్ ఫిల్టర్ బెడ్లు, పైపులైన్లు ఏర్పాటు చేయిస్తాం

### డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే యరపతినేని పర్యటన



**పిడుగురాళ్ల, అక్టోబరు 24 ప్రభాతవార్త:** డయేరియాను అదుపు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. గురువారం దాచేపల్లి పట్టణంలోని 12వ వార్డు నారాయణపురంలోని అంజనాపురం కాలనీలో డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. సైడు డ్రెయిన్లు, తాగునీటి పంపులు, పైపులైన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడుతూ డయేరియా సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. డయేరియా ప్రభావిత కాలనీలో రూ. 25 లక్షలతో వాటర్ ఫిల్టర్ బెడ్‌లు, పైపులైన్లు ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం డయేరియాతో మృతిచెందిన బండారు చిన వీరయ్య, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు కుటుంబాలను పరామర్శించారు. అలాగే నారాయణపురం రైల్వే స్టేషన్ రోడ్డులోని కృష్ణ హాస్పిటల్‌లో డయేరియాతో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే యరపతినేని పర్యటనలో జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ శ్రీనివాసరావు, డీఎం హెచ్‌వో రవి, ఆర్డీవో మురళీకృష్ణ, దాచేపల్లి మున్సిపల్ కమిషనర్ అప్పారావు, తహసీల్దార్ కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించండి:మంత్రి నారాయణ

### - పల్నాడు జిల్లా దాచేపల్లి అంజనాపురం కాలనీలో డయేరియా పరిస్థితులపై మంత్రి వీడియో కాన్ఫరెన్స్

విజయవాడ అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రజలకు స్వచ్ఛమైన,కలుషితంగాని మంచినీరు అందించాలనీ ఏపీ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు. ప్రజారోగ్యం విషయంలో పూర్తి శ్రద్ధ పెట్టాలన్నారు.,పలు ప్రాంతాల్లో డయేరియా కేసులు అధికమవుతున్న దశలో అధికారులు అప్రమత్తమయి, ముందస్తు నియంత్రణ చర్యలు చెట్టాలన్నారు.ఎక్కడైనా నీటి కాలుష్యాన్ని గుర్తిస్తే వెంటనే తగిన చర్యలు తీసుకోవాలన్నారు.పల్నాడు జిల్లా దాచేపల్లిలోని అంజనాపురం కాలనీలో వాంతులు, విరేచనాలతో ఇద్దరు వ్యక్తుల మృతిపై మంత్రి పొంగూరు నారాయణ సమీక్ష. జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి నారాయణ. జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, జేసీ సూరజ్, ఆర్డీఎంఏ హరికృష్ణ, డీఎంహెచ్ వో రవికుమార్ పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ శ్రీనివాస్ నగర పంచాయతీ కమిషనర్ అప్పారావులతో సమీక్ష, నీరు కలుషితం కావడం వల్ల చనిపోయారా లేక వేరే కారణాలున్నాయా అనే దానిపై ఇంకా రాని స్పష్టత. స్థానికంగా ఉన్న బోర్లలో నీటిని విజయవాడ ల్యాబ్ కు పరీక్షలకు పంపాలని మంత్రి నారాయణ ఆదేశాలు. బోర్లను అన్నింటిని మూసివేసి వాటర్ ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని సూచించిన మంత్రి. ఇద్దరు మృతి చెందడంతో పాటు మరో ఆరుగురు ప్రయివేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని తెలిపిన కలెక్టర్. హెల్త్ క్యాంపులు ఏర్పాటుచేయడంతో పాటు పారిశుద్ధ్య పనులు ముమ్మరం చేసినట్లు వెల్లడి. డ్రెయిన్ లతో పూడిక యుద్ధ ప్రాతిపదికన తొలగించడంతో పాటు మంచిన ఈటి బోర్లను అన్నింటిని తనికీ చేయాలని మంత్రి నారాయణ ఆదేశాలు. అవసరమైతే ఇతర మున్సిపాలిటీల నుంచి సిబ్బందిని



## అంతర్జాతీయ ఓపెన్ చెస్ విజేతను అభినందించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**విజయవాడ అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** థాయిలాండ్ లో ఈ నెల జరిగిన పట్టాయ శ్రీరాచా ఓపెన్ చెస్ చాంపియన్షిప్ షిప్-2024 ను, విజయవాడకు చెందిన గ్రాండ్ మాస్టర్ ముసునూరి రోహిత్ లలిత్ బాబ విన్నర్ ట్రోఫీ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా విజయవా క్యాంపు కార్యాలయంలో క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. లలితను మంత్రి అభినందించి ప్రోత్సహించారు.

## ఎపిపిఎస్సీ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనురాధ



**విజయవాడ అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్ పర్సన్‌గా విశ్రాంత ఐపీఎస్ అధికారిణి ఎ.ఆర్.అనురాధ బాధ్యతలు చేపట్టారు. విజయవాడ బందర్ రోడ్డులోని ఏపీపీఎస్సీ కార్యాలయంలోని ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఏపీపీఎస్సీ కార్యదర్శి జె.ప్రదీప్ కుమార్ ఆమెతో పదవీ ప్రమాణస్వీకరాం చేయించారు. ఎ.ఆర్. అనురాధకు బోర్డు సభ్యులు , కార్యదర్శి సహా అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. అనంతరం ఏపీపీఎస్సీలో ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న నియామకాలపై బోర్డు సభ్యులు, అధికారులతో ఛైర్ పర్సన్ సమీక్షించారు. గ్రూప్ 1 , గ్రూప్ 2 సహా నిర్వహించాల్సిన పలు నియామక పరీక్షలు ,ఇంటర్వ్యూలపై ఆరాతీశారు. పలు ఉద్యోగాలు భర్తీ కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రతిపాదనలు కొత్తగా నోటిఫికేషనులన, ఇవ్వాల్సిన ఉద్యోగాల గురించి ప్రాథమికంగా చర్చించారు. వీటిపై వీలైనంత త్వరగా కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు ఆమె తెలిపారు.

## విఆర్ఒల సమస్యలు పరిష్కరిస్తాం:

### రెవెన్యూ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ ఆర్‌పి సిసోడియా

**విజయవాడ, అక్టోబర్ 24, ప్రభాత'వార్త' :** విఆర్ఓల సమస్యలను పరిష్కరిస్తామని రెవెన్యూ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ ఆర్‌పి సిసోడియా హామీ ఇచ్చారు. గురువారం విఆర్ఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, ఉపాధ్యక్షులు మిరియాల లక్ష్మీనారాయణలు సిసోడియాను కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని వినతించారు. ముఖ్యంగా విఆర్‌వోల సీనియర్ అసిస్టెంట్ ప్రమోషన్లు వన్‌టైం సెటిల్మెంట్, రేషియో పెంపు, 154జిఓ అమెండ్‌మెంట్ చేసి అర్హులైన విఆర్ఓలకు వన్‌టైం సెటిల్మెంట్‌గా సీనియర్ అసిస్టెంట్లుగా నియమించాలని కోరారు. గ్రేడ్2 నుండి గ్రేడ్1 ప్రమోషన్లు కల్పిస్తూన్న జిఓ 166 ఇచ్చి సంవత్సరంన్నర కావస్తున్నా అమలు చేయలేదని, ఖాళీగా వున్న 1200 గ్రేడ్ 1 పోస్టులను భర్తీ చేయాలన్నారు. బయోమెట్రిక్ వల్ల ఇబ్బందులను పరిష్కరించాలని కోరగా సిసోడియా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## సిఎం చంద్రబాబు నివాసం వద్ద కొండచిలువ కలకలం..

**విజయవాడ అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉండవల్లిలోని సీఎం చంద్రబాబు నివాసం వద్ద కొండచిలువ కలకలం రేపింది. ఏదో జంతువును మింగి మీడియా పాయింట్ వద్ద కొండచిలువ చనిపోయినట్లు అక్కడి వారు గుర్తించారు.

# తిరుమల సమాచారం

## అన్నప్రసాదానికి దాతలు విరాళాలిస్తే వారి పేరున భక్తులకు వడ్డింపు

### - ఒకరోజు వ్యయం రూ.38లక్షలు

**తిరుమల,అక్టోబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవాడా గోవిందా... వేంకట రమణా గోవిందా....అంటూ కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు రుచిగా, శుచిగా అన్నప్రసాదాలు వడ్డించేందుకు దాతలు ముందుకు రావాలని తిరుమల తిరుపతి దేవస్థానం పిలుపునిచ్చింది. ఈ పథకం క్రింద దాత ఒకరోజుకు 38లక్షలు రూపాయలు విరాళాలిస్తే దాత స్వయంగా వచ్చి వడ్డించే అవకాశమేగాక దాత పేరు ప్రదర్శన చేస్తామని తెలిపారు.తిరుమలకొం డపై భక్తులు ఆకలి అనేది తెలియకుండా అక్షయపాత్రలా వచ్చిన ప్రతి ఒక్క భక్తుడికి రుచిగా అన్నప్రసాదాలు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలోనేగాక మరికొన్ని ప్రాంతాల్లో అన్నప్రసాదాలు అందిస్తున్నారు. ఇందుకుగాను ఒకరోజు విరాళ పథకం ప్రారంభించి, ఉదయం అల్పాహారం కోసం 8లక్షలు రూపాయలు, మధ్యాహ్నం భోజనం కోసం 15లక్షలు, రాత్రి భోజనం కోసం 15లక్షలు రూపాయలు అందించి దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించవచ్చు.విరాళం అందించే దాత పేరు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ప్రదర్శిస్తారు. దాతలు కోరిక మేరకు ఒకరోజు ఇక్కడ అన్నప్రసాదాలు వడ్డించే అవకాశం ఉంది.

**- తిరుమలలో అన్నప్రసాదాలు ప్రాంతాలు:** దేశవిదేశాల నుండి ఏడుకొండలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు తిరుమలలో రుచిగా, శుచిగా పలు ప్రాంతాల్లో అన్నప్రసాదాల కౌంటర్లు ఏర్పాటుచేసి పంపిణీ చేస్తున్నారు. మాతృశ్రీ వెంగమాంబ అన్నప్రసాద భవనం, వైకుంఠం క్యూకాంప్లెక్స్ 1,2,లోని కంపార్టుమెంట్లు, వృద్ధులు,దివ్యాంగులు వేచి వుండే కాంప్లెక్స్, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన కంపార్టుమెంట్లు, ప్రధాన కల్యాణకట్టలో టీ,కాఫీ, పాలు అందిస్తున్నారు. అన్నప్రసాద భవనంలో ఉదయం 8.30గంటల నుండి 10.30గంటల వరకు చట్నీతో కలిపి ఉప్మా, పొంగళి, సేమ్యా ఉప్మా అందిస్తారు. ఉదయం 10.30గంటల నుండి సాయంత్రంఉంటుందన్నారు.


**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ - విశాఖపట్నం**
గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, 31-31-21, సాయిబాబా వీధి, నారాయణ భవన్, దాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530 020.

**ఓ.ఎ.నెం.142/2024**

డెట్ రికవరీ ట్రిబ్యునల్ (ప్రక్రియ) రూల్స్, 1993 యొక్క రూల్ 5 లోని సబ్-రూల్ (2ఎ)తో చదువబడే, చట్టం యొక్క సెక్షన్ 19 లోని సబ్ సెక్షన్ (4) ప్రకారం సమన్లు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SARB), ప్రాతినిధ్యం వహిస్తున్న చీఫ్ మేనేజర్

మరియు

మెస్సర్స్ గీతాంజలి ఎంటర్ ప్రైజెస్ మరియు 2 ఇతరులు

**డి1:** మెస్సర్స్ గీతాంజలి ఎంటర్‌ప్రైజెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న యజమానురాలు : శ్రీమతి వి. గీతాంజలి, డి.నెం.2-135, రామ్ నగర్ కాలనీ, సాయిబాబా గుడి దగ్గర, వెంకటాపురం పంచాయితీ, ఏలూరు, ఆంధ్రప్రదేశ్ - 534001.

**డి2:** శ్రీమతి వి. గీతాంజలి, భర్త : దుర్గా ప్రసాద్, మెస్సర్స్ గీతాంజలి ఎంటర్ ప్రైజెస్ యొక్క ప్రొప్రయిటర్, డి.నెం.2-135, రామ్ నగర్ కాలనీ, సాయిబాబా గుడి దగ్గర, వెంకటాపురం పంచాయితీ, ఏలూరు, ఆంధ్రప్రదేశ్ - 534001.

**డి3:** శ్రీ కముదల కాశేశ్వరరావు, తండ్రి : వెంకటేశ్వరులు, డి.నెం.5-365, చెంచు కాలనీ, వెంకటాపురం పంచాయితీ, ఏలూరు, ఆంధ్రప్రదేశ్ - 534001. వేరొక చిరునామా: డి.నెం.5-360, వినాయక్ నగర్, టీచర్స్ కాలనీ, వెంకటాపురం, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా - 534001. వేరొక చిరునామా: డి.నెం.3ఎ-8-7, 3ఎ-8-8, వార్డు నెం.31-ఎ, టాటా వారి వీధి, సాయి బాలాజీ థియేటర్ దగ్గర, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా - 534001.

**పేపరు ప్రచురణ ద్వారా సమన్లు**

గౌరవనీయ ప్రిసీడింగ్ ఆఫీసర్ / రిజిష్ట్రార్ వారి సమక్షమున ఓ.ఎ.నెం.142/2024, తేది.30.10.2024న జాబితా (లిస్టెడ్) చేయటమైనది.

రుణం రూ.37,07,664.99/- వసూలు కొరకు మీ పైన వేసిన దావా (ఓ.ఎ) ననుసరించి, చట్టం యొక్క 19(4) సెక్షన్ క్రింద సదరు దరఖాస్తు పైన గౌరవనీయ ట్రిబ్యునల్ సమన్లు / నోటీసు జారీ (దరఖాస్తు డాక్యుమెంట్లు కాపీలు వగైరాతో మా సమక్షమున అందచేయబడతాయి). చట్టం యొక్క 19వ సెక్షన్ (4) వ సబ్-సెక్షన్ తదనుగుణంగా, మీరు, ప్రతివాదులు ఈ క్రింది అంశాలు గమనించవలెను:

1) సమన్లు జారీ చేసిన 30 రోజులలోగా కోరిన ఉపశమనం ఎందుకు మంజూరు చేయకూడదో కారణం చూపాలి.
2) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన ఎస్సెట్స్ లేదా ఆస్తులు కాకుండా ఇతర ఆస్తులు మరియు ఎస్సెట్స్ వివరాలను వెల్లడించాలి.
3) ఆస్తులు ఎటాచ్‌మెంట్ కొరకు దరఖాస్తు విచారణ మరియు డిస్పోజల్ పెండింగ్‌లో ఉన్నందున, సెక్యూర్డ్ ఎస్సెట్స్ లేదా అటువంటి ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన వాటితో లావాదేవీలు చేయుట లేదా విక్రయించుట నుండి మిమ్మల్ని నిరోధించడమైనది.
4) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన లేదా బహిరంగ పరచిన సెక్యూర్డ్‌గా ఇచ్చిన ఎస్సెట్స్ మరియు / లేదా ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు పైన మీరు సాధారణ వ్యాపారం మినహా, వాటిని ట్రిబ్యునల్ ముందస్తు అనుమతి లేకుండా విక్రయించుట, లీజు లేదా ఇతరత్రా లావాదేవీల ద్వారా మీరు బదిలీచేయ వీలులేదు.
5) సెక్యూర్డ్ ఆస్తులు లేదా ఇతర ఆస్తులు అమ్మకం ద్వారా వచ్చిన అదాయానికి మీరు బాధ్యత వహించాలి మరియు అట్టి విక్రయ ఆదాయాన్ని సదరు ఆస్తులు సెక్యూరిటీ ఇంటరెస్ట్ కలిగియున్న బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలు నందు నిర్వహిస్తున్న ఖాతా నందు జమ చేయవలెను.

ఇందుకు సంబంధించి లిఖిత స్టేట్‌మెంట్‌ను దాని కాపీని దరఖాస్తుదారునికి దాఖలు చేస్తూ తేది.30.10.2024న ఉదయం 10.30 గంటలకు ప్రిసైడింగ్ ఆఫీసర్/ రిజిష్ట్రార్ సమక్షంనకు హాజరు కావలసినదిగా కూడా మీకు సూచించడమైనది అట్లు చేయనిచో దరఖాస్తు మీ పరోక్షమున విచారించబడుతుంది మరియు నిర్ణయించబడుతుంది.

(ఇది నా స్వహస్తాలతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 14 అక్టోబర్, 2024న ఇవ్వడమైనది)

సం/- అధీకృత అధికారి వారి సంతకం
అసిస్టెంట్ రిజిష్ట్రార్



**రికవరీ ఆఫీసర్ వారి కార్యాలయం - II**
**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్**
(ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం)
క్రింది & మొదటి అంతస్తు, 31-31-21, సాయిబాబా వీధి, నారాయణ భవన్, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020

ఫామ్ - 17

**అమ్మకం ప్రకటన పరిష్కరించడం కొరకు ప్రకటన**

(ఆదాయపుపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూల్ రూల్ 53 చూడుము)

**ఓ.ఎ.నెం.2016 యొక్క 1079 లోని ఆర్.పి.నెం.2018 యొక్క 926**

బ్యాంక్ ఆఫ్ బరోడా, పాలకొల్లు బ్రాంచ్, పశ్చిమ గోదావరి జిల్లా

*Versus*

మెస్సర్స్ సత్య కృష్ణ ట్రేడింగ్ కంపెనీ & ఇతరులు

వీరికి

(సిడిఆర్ -1) మెస్సర్స్ సత్యకృష్ణ ట్రేడింగ్ కం., ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్: శ్రీ బోనం శ్రీరామకృష్ణ, డి.నెం.327, రంగమన్నార్ పేట, పాలకొల్లు, పశ్చిమగోదావరి జిల్లా -534260.
(సిడిఆర్ -2) శ్రీ బోనం శ్రీరామకృష్ణ, తండ్రి : సూర్య ప్రకాశరావు, డి.నెం.1-85, పంచాయితీ వీధి, బూరుగుపల్లి గ్రామం, యలమంచిలి మండలం.
(సిడిఆర్ -3) శ్రీ బోనం కుసుమ హరనాథ్ బాబు, డి.నెం.2-22, బూరుగుపల్లి గ్రామం, యలమంచిలి మండలం.
(సిడిఆర్ -4) శ్రీ వైదిరెడ్డి నరసింహారావు, డి.నెం.43-4-30/1, గాంధీ బొమ్మల సెంటర్ దగ్గర, పాలకొల్లు, పశ్చిమ గోదావరి జిల్లా.
(సిడిఆర్ -5) శ్రీమతి వైదిరెడ్డి వీర మణి పల్లవి, డి.నెం.43-4-30/1, గాంధీ బొమ్మల సెంటర్ దగ్గర, పాలకొల్లు, పశ్చిమగోదావరి జిల్లా.
(సిడిఆర్ -6) మెస్సర్స్ సత్తేశ్వర ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ ఎ.వి. ఆర్. నాయుడు, డి.నెం.2-50/8/202, బృందావన కాలనీ, నిజాంపేట రోడ్డు, హైదరాబాద్.

ఓఎ నెం.1079/2016 ప్రకారం మీరు బకాయి పడిన రూ.3,82,49,810/- మైనస్ రూ.2,20,00,000/- (బ్యాంక్ పేర్కొన్న సుప్రా ద్వారా గ్రహించబడినది) తోపాటు @14.85% చొప్పున తేది:27-12-2016 నుండి పైన తెలిపిన మొత్తముపై వార్షిక చక్రవడ్డీ మరియు ఖర్చులు తో కలిపి వసూలు నిమిత్తం మహారాజ శ్రీ ప్రిసీడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారిచే తేది.22.03.2018న రికవరీ సర్టిఫికేట్ జారీచేయబడినది మరియు దిగువ సంతకందారు దిగువ తెలిపిన స్థిరాస్తులను అమ్మకం చేయుటకు ఆర్డర్ జారీచేసినారు.

పైన పేర్కొన్న సర్టిఫికేట్ డెబ్టార్ / ప్రతివాదులు, ఈ నోటీసు జారీచేసిన తేది నుండి 15వ రోజున లేదా ఆ తరువాత అమ్మకం ప్రకటనను రూపొందించుటానికి మరియు నిబంధనను తెలియజేయదానికి నిర్ణయించటమైనదని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. దిగువ తెలిపిన ఆస్తులు లేదా వాటి యొక్క ఏదేని భాగానికి అనుబంధంగా ఏవైన ఎన్‌కంబరెన్స్, ఛార్జీలు, క్లెయిమ్స్ లేదా దిగువ తెలిపిన ఆస్తులకు జోడించి ఉన్న బకాయిలు లేదా ఏ విధమైన లావాదేవీలు ఉన్నచో దిగువ సంతకందారుని దృష్టికి తీసుకురావలసినదిగా కోరడమైనది.

**ఆస్తి వివరములు - షెడ్యూల్ -ఎఫ్**

**ఐటమ్ నెం.1 : గిఫ్ట్ డీడ్ తేది.30.05.2013, డాక్యుమెంట్ నెం.3255/2013 ప్రకారం:** పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు ఎస్ఆర్ఓ, యలమంచిలి మండలం, బూరగపల్లి గ్రామం మరియు పంచాయితీ, డి.నెం.1-85 లోని 556.6 చ॥గ॥లు లేదా ఎ.0.11.1/2 సెంట్లు (ఎస్.నెం.107/14 లోని ఎ.0.02.1/2 సెంట్లు, ఎస్.నెం.107/15 లోని ఎ.0.04 సెంట్లు, ఎస్.నెం.107/2016 లోని ఎ.0.03.3/4 సెంట్లు, ఎస్.నెం.107/13 లోని ఎ.0.01.1/4 సెంట్లు) విస్తీర్ణంలో పెంకుటిల్లుతో గల స్థలం. **హద్దులు : తూర్పు :** ఈ ఆస్తి సరిహద్దు గోడ మరియు ఆ తరువాత గల ఇ.రామలక్ష్మి గారి ఆస్తి, **దక్షిణం :** పంచాయితీ రోడ్డు, **పడమర :** బి. ఉదయ్ భాస్కర్ గారి ఆస్తి, **ఉత్తరం :** ఎ. బ్రహ్మానందం మరియు ఇతరుల ఆస్తి.

**ఐటమ్ నెం.2 : సేల్ డీడ్ తేది.30.07.2019, డాక్యుమెంట్ నెం.4428/2019 ప్రకారం:** పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు ఎస్ఆర్ఓ, యలమంచిలి మండలం, బూరగపల్లి గ్రామం మరియు పంచాయితీ, సబ్ డివిజన్ నెం.115/6సి, ఎస్.నెం.115/6 లోని 871.2 చ॥గ॥లు లేదా ఎ.0.18 సెంట్లు విస్తీర్ణం గల భూమి. **హద్దులు : తూర్పు :** హరనాథ్ బాబు గారి భూమి, **దక్షిణం :** హరనాథ్ బాబు గారి భూమి, **పడమర :** బోనం ప్రజల యొక్క ఉమ్మడి కుటుంబ ఆస్తి, **ఉత్తరం :** పుంత.

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద 21 అక్టోబర్, 2024న జారీచేయబడినది).

(బి.ఎస్.ఎస్.వి.ఎస్.కె. బంగార్రాజు)
రికవరీ ఆఫీసర్-II, డెట్స్ రికవరీ ట్రిబునల్, విశాఖపట్నం



**ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం : యూనిట్ నం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E కార్పొరేట్ ఎవెన్యూ
అంధేరి-ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంధేరి (ఈస్ట్), ముంబై-400093

INDOSTAR

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన**

ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ క్రింది రుణగ్రహీతలకు నివాసితగృహాల యొక్క తనఖా పై గృహ రుణం/తనఖా రుణం/నిర్మాణ రుణం మంజూరు చేసింది. నేషనల్ హౌసింగ్ బ్యాంక్/RBI యొక్క మార్గదర్శకాలు మరియు ఆదేశాలను అనుసరించి సదరు రుణాలు తిరిగి చెల్లింపులు సక్రమంగా లేకపోవడంతో వారి ఖాతాలను ఫైనల్‌గా నిరర్థక ఆస్తులుగా పరిగణించడమైనది.
అందువలన ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ సర్ఫాసి చట్టం 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద హక్కులను వినియోగిస్తూ వారికి చట్ట ప్రకారం నోటీస్ జారీ చేస్తూ ఆ రుణగ్రహీతలను రుణబకాయి మొత్తాలను వారికి ఎదురుగా పేర్కొన్న రుణబకాయి మొత్తం డిమాండ్ నోటీస్ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా పిలుపు ఇవ్వడమైనది. ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలకు ఇందుమూలముగా ఈ ప్రచురణ ద్వారా పిలుపు ఇచ్చునది ఏమనగా వారికి ఎదుటగా పేర్కొన్న రుణ బకాయి మొత్తాలను తదుపరి ఛార్జీలు మరియు amp తిరిగి చెల్లింపు వరకు అయిన వడ్డీతో సహా సదరు డిమాండ్ నోటీస్ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ఇందుమూలముగా పిలుపు ఇవ్వడమైనది. విఫలమైతే IHFPL చట్టప్రకారం బకాయి మొత్తం రికవరికి ఆస్తుల స్వాధీనం, డిస్పోజ్/అమ్మకం అన్నీ లేదా ఏదైనా తదుపరి చర్యలకు ఉపక్రమించి చెల్లించవలసిన రుణ బకాయి మొత్తాన్ని రుణ ఒప్పందం యొక్క చట్ట నిబంధనల ప్రకారం తిరిగి వసూలుకు ఉపక్రమిస్తుందని ఇందుమూలముగా హెచ్చరించడమైనది. రుణగ్రహీతలు ఆస్తుల యొక్క ఓనర్‌షిప్‌పై థర్డ్ పార్టీ ఆసక్తి సృష్టించడం లేదా పరాధీనం చేయడం వంటి చర్యలు చేపట్టవద్దని హెచ్చరిస్తూ అదుపు చేయడమైనది.

| క్ర. నం. | స్థానం/ రుణ ఖాతా నంబర్ | రుణగ్రహీత పేరు/ సహ రుణగ్రహీతలు/ హామీదారు | డిమాండ్ నోటీస్ పంపిన తేది | డిమాండ్ నోటీస్ ప్రకారం మొత్తం | ఆస్తి యొక్క వివరణ |
|---|---|---|---|---|---|
| 1. | భీమవరం LNBHILAP-09230035957 | వెంకట్ కౌరు (ఋణగ్రహీత) కౌరు జ్యోతి (సహ-ఋణగ్రహీత) | 16 అక్టోబర్-2024 | రూ.516730/- (రూపాయలు అయిదు లక్షల పదహారు వేల ఏడువందల ముప్పై మాత్రమే) | పశ్చిమ గోదావరి జిల్లా-534237, సీసాలి గ్రామపంచాయతీ కాళ్ళ మండలం సీసాలి గ్రామం, సర్వే నం.146/9 ఇ.నం.5-11/2 వున్న ఆస్తి మొత్తం ఆదంతా. సరిహద్దులు క్రింది విధంగా వున్నవి : తూర్పు : ఆర్ అండ్ బి రోడ్. పడమర : ఐ.బ్రహ్మారాజుకు చెందిన సైట్. ఉత్తరం : కె.నాగరాజుకు చెందిన సైట్. దక్షిణం : జి.వెంకటరాజుకు చెందిన సైట్. |

ప్రదేశం భీమవరం, ఆంధ్రప్రదేశ్
తేదీ : 25.10.2024

సం/- అధీకృత అధికారి
ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

వార్త

స్వార్థం కోసమే జీవించే వ్యక్తి తన మరణం ద్వారా ప్రపంచానికి లాభాన్ని చేకూరుస్తాడు.

-టెర్టుల్లియన్

# విషజ్వరాల ముట్టడిలో గిరిజనం!

గిరిజన సంక్షేమం, అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామని దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నామని ఒకపక్క నేతలు గొప్పలు చెప్పుకుంటున్నా మరోపక్క కనీస వైద్య సదుపాయాలు లేక అర్థాకలితో అల్లాడుతున్న లక్షలాది మంది గిరిపుత్రుల బాధలు వర్ణనాతీతం. వైద్యసదుపాయం మాట అటుంచి కడుపు నిండ తిండిలేక, పౌష్టికాహారం లోపించి వేలాది మంది గిరిపుత్రులు అంధులుగా మారుతున్నారనే వార్తలు ఆవేదన కలిగిస్తున్నాయి. భావి భారత పౌరులుగా ఎదగాల్సిన అటవీ బాలబాలికలు రేచీకటి, గ్లోకోమా, క్యాట్‌రాక్ట్, విటమిన్ ఎ లోపంతో అంధులుగా మారుతున్నారు. సర్వేంద్రియాల్లో కళ్లు అత్యంత ప్రధానమైనవి. అవే మూసుకుపోయి అంధులుగా మారితే ఆ వ్యక్తితోపాటు ఆ కుటుంబం పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. అవిద్య, అజ్ఞానం, మూఢత్వం దారిద్రం, ప్రకృతితోపాటు తోటిమానవుడి దోపిడీలతో గిరిజన ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. గిరిజనులకు ప్రత్యేక ప్యాకేజీలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న కోట్లాది నిధుల్లో నాలుగో వంతు కూడా వారికి చేరడంలేదు. స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావొస్తున్నా వారికోసం ప్రత్యేకంగా సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలు (ఐటిడిఎలు) ఏర్పాటు చేసినా ఆశించినన్నీ ప్రయోజనాలు చేకూరడం లేదు. ఇప్పటికీ దేశంలో ఎన్నో గిరిజన గ్రామాలు రహదారి సౌకర్యాలు లేవు. నడవడానికి కూడా సరైన బాటలు లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. బస్సు ఎక్కనివారే కాదు, కనీసం ఈనాటి వరకు బస్సు చూడని వారెందరో ఉన్నారు. వేదికలెక్కి ఎన్ని ఉపన్యాసాలు ఇచ్చినా ఓట్లకోసం పాకులాడుతున్నారే తప్పనేతల్లో చిత్తశుద్ధి కన్పించడం లేదు. అన్నింటి కంటే ముఖ్యంగా వైద్యం విష యంలో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. వాతావరణంలో ఇటీవల సంభవిస్తున్న మార్పులతో చికెన్‌గున్యా, డెంగ్యూ, డయేరియా, స్వైన్‌ఫ్లూ తదితర వ్యాధులు విజృంభించడం, పెద్దఎత్తున ఈ బారిన పడిన వారికి వైద్యసదుపాయం అందక ప్రాణాలు కోల్పోతున్నారు. గిరిజన ప్రాంతాల్లో అంధత్వం పెరుగుతున్నదనే వార్తలు ఆందోళనే కాదు ఆవేదన కలిగిస్తున్నాయి. ఇతర విషయాలు ఎలా ఉన్నా గిరిజనుల విషయంలో వైద్యసేవలను నిర్లక్ష్యం చేయడం క్షమార్హంకాదు. వైద్యం, విద్య విషయంలో ప్రత్యేకంగా శ్రద్ధవహించి వారికి కేటాయించిన నిధులు అందేలా చూడడంలో ప్రభుత్వాలు నేటికీ విఫలమవుతూనే ఉన్నాయి. వాస్తవంగా 1970 ప్రాంతంలో అప్పటివరకు సాంఘిక సంక్షేమ శాఖలో ఉన్న గిరిజన సంక్షేమాన్ని విడదీసి ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేశారు. ఎంతో కాలంగా మూలనపడి ఉన్న హేమండర్ఫ్ నివేదికలోని సిఫారసులను అమలు చేసేందుకు నడుం బిగించారు. ఆనాడే గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐటిడిఏలు ఏర్పాటుచేశారు. ఉమ్మడిఆంధ్రప్రదేశ్‌లో గిరిజన ప్రాంతాల అభ్యున్నతికి యేటా ఎనిమిది వందల కోట్లతో కార్యక్రమాలు చేపట్టడం ఆరంభించారు. ఆదిలో గిరిజనప్రాంతాల్లోఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు. కొంతవరకు భవనాలను నిర్మించారు. డాక్టర్లను కిందిస్థాయి ఉద్యోగులను ఏర్పాటు చేశారు. కానీ వారిని అక్కడికి పంపడంలో ఘోరంగా విఫలమవుతున్నారు. గిరిజనులకు వైద్యులను అందుబాటులో ఉంచలేకపోతున్నారనే చెప్పొచ్చు. దీనికితోడు ఆయా ప్రాంతాలకు సరఫరా అవుతున్న మందుల్లో నాసిరకం ఉండడంతో రోగాలు తగ్గక నమ్మకం సన్నగిల్లి గిరిజనులు నాటువైద్యం వైపు మొగ్గుచూపుతున్నారు. దీంతో పసర్లు, వేర్లతో వచ్చీరాని వైద్యం చేసుకొని ఆరోగ్యాన్ని చెడగొట్టుకో వడమే కాదు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అలాని ప్రభుత్వం ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. ప్రభుత్వాలు వెళ్లలేని గిరిజన ప్రాంతాల్లో వైద్య, విద్య సౌకర్యాలు కల్పించేందుకు 1977లో 'గ్రాంట్ ఇన్ ఎయిడ్ టు వలంటీర్ ఆర్గనైజేషన్ వర్కింగ్‌షెడ్యూల్డ్ ట్రైబ్స్' అనేపథకాన్ని కేంద్రప్రభుత్వం ఆనాడు అట్టహాసంగా ప్రారంభించింది. దేశవ్యాప్తంగా ఈ పథకంకింద కోట్లాదిరూపాయలు కేటాయించారు. ఇలాంటి పథకాలు ఎన్నో ఆ తర్వాత కూడా ప్రకటించారు. అయితే ఈ నిధులు దిగమింగేందుకు పుట్టగొడుగుల్లా స్వచ్ఛంద సంస్థలు పుట్టుకొచ్చాయి. అందులో సగానికిపైగా బోగస్ సంస్థలనే చెప్పొచ్చు. అధికశాతం కాగితాలకే పరి మితమయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా చూసినా గిరిజన ప్రాంతాలు అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉన్నది. జీవన విధానంలో సారూప్యత కన్పిస్తున్నది. భూమి వనరులపైనే వారి జీవనం ఆధారపడి ఉంది. సంప్రదాయం, సంస్కృతి, తమచుట్టూ ఉన్న అడవి, వనరులతోనే పెన వేసుకొని ఉంటారు. 2001జనాభా లెక్కల ప్రకారం మన దేశజనాభాలో 8.2 శాతం (8.44కోట్లు) జనాభాఉంది. ఈ జనాభాలోనాలుగు వందల అరవై రకాల గిరిజన తెగలుండగా, వీరిలో 92 శాతంపైగా అటవీ ప్రాంతంలో వ్యవసాయం, అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవిస్తున్నారు. ఇక అధికార లెక్కల ప్రకారం రెండు తెలుగు రాష్ట్రాల్లో అన్నితెగలకు సంబంధించిన గిరిజనులు దాదాపు యాభై, అరవై లక్షలకుపైగా ఉన్నారు. ఇప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేలాది కోట్ల ప్రజాధనాన్ని గిరిజనాభివృద్ధికి వెచ్చిస్తున్నట్లు రికార్డులు చెబుతున్నాయి. ఇందులో నాలుగోవంతు వారికి చేరినా ఈ పరిస్థితులు దాపురించే అవకాశం లేదు. రాజకీయాలకు అతీతంగా, వారి అభ్యున్నతికి పాటుపడాలి. ముఖ్యంగా వైద్యం, విద్య కనీస సదుపాయాలు అందించాల్సిన బాధ్యత నేతలపైఉంది. దీనిని విస్మరిస్తేచరిత్ర క్షమించదు.

సక్రమ మార్గంలో చేసిన పని ఏదైనా సత్ఫలితాలను ఇవ్వకుండా ఉండదు.



సర్‌జె రొనాల్డ్స్

వ్యక్తులు ఇతరుల బోధన ద్వారా కంటే తమ కష్టాల ద్వారానే ఎక్కువ నేర్చుకుంటారు.



వివేకానందుడు

## ప్రజావాక్కు



### ఉప ఎన్నికలు అనవసర వ్యయం

మనదేశంలోవివిధ స్థాయిఎన్నికల్లో ముఖ్యంగా లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల్లో ఒక అభ్యర్థి ఒకటికి మించిన స్థానాల్లో పోటీ చేయడం ప్రజలపై అనవసర వ్యయాన్ని రుద్దడమే కాగలదు. అభ్యర్థుల్లో ఎక్కువగా అగ్రస్థాయి నాయకులే వాళ్ల గెలుపుపై నమ్మకం లేక రెండు చోట్లా పోటీ చేస్తున్నారు. రెండు చోట్లా పోటీ చేసి గెలిస్తే ఒక స్థానాన్ని మాత్రమే అట్టేపెట్టుకుని మరోదానికిరాజీనామా చేయాలి. అక్కడ ఆరు నెలల్లో ఉప ఎన్నికలు నిర్వహించాలి. అంటే నాయకులు, అభ్యర్థుల సౌకర్యం, గెలుపుకోసమే దేశ, రాష్ట్ర ప్రజలనెత్తిన అనవసరవయ్యాన్ని రుద్దుతున్నారనేది వాస్తవం. ధనమే కాకుండా అధికారోద్యోగుల ప్రజల విలువైన కాలంకూడా నష్టపోతున్నారనేది నిజం. నాయకుల సౌలభ్యం కోసం పెట్టిన ఈ వెసులుబాటు వల్ల ఈ అనవసర ఖర్చుకు బాధ్యు లెవరు, ప్రజలెందుకు భరించాలి.

-వీరుభొట్ల పేరయ్యశాస్త్రి, విజయవాడ

### బస్సులకు అనుమతి ఇవ్వాలి

హన్మకొండ జిల్లా నయిమ్‌నగర్ పెద్ద మోరీపై ఏడు కోట్లతో నిర్మితమైన బ్రిడ్జి పనులు పూర్తయి ఆటోలు, కార్లు, ప్రైవేట్ వాహనాలు నెల రోజుల నుండి రాకపోకలు సాగిస్తున్నాయి. కానీ అధికారులు ఆర్టీసీ బస్సులను ఈ బ్రిడ్జి మీద నుండి నడపకపోవడం వల్లప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హనుమకొండ నుంచి నిజామాబాద్, ఆదిలాబాద్, సిద్ధిపేట, సిరిసిల్ల, కరీంనగర్ వేములవాడకు వెళ్లే బస్సులు వయా ములుగు రోడ్డు పెద్దమ్మ గడ్డ హనుమాన్ నగర్ నుండి వెళ్లడం వల్ల అదనంగా డబ్బులు చెల్లించడంతోపాటు సమయం అంతా వృథా అవుతుంది. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి నయీమ్ నగర్ బ్రిడ్జి మీద నుండి బస్సులు నడిపించే విధంగా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### సీటు బెల్టు ధరించాలి

వాహన ప్రమాదాల కారణంగా ప్రతి మూడు నిమిషాలకు ఒకరు ప్రాణాలు కోల్పోతున్నారు. డ్రైవర్లు, ప్రయాణికులంతా సీటు బెల్టు ధరిస్తే, దురదృష్టవశాత్తు ప్రమాదం సంభవించినా, మూడోవంతు మందిని కాపాడుకునే అవకాశం ఉంటుందని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. కాబట్టి అందరూ సీటు బెల్టు ధరించాలి. ప్రాణాలు దక్కించుకోవాలి. నిబంధనలను పాటించాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### కోచ్ ఫ్యాక్టరీతో ఉద్యోగ కల్పన

కాజీపేటలో కోచ్‌ఫ్యాక్టరీ ఏర్పాటుతో త్రినగరి మరింత ముందుకు వెళ్లనున్నది. చర్చలుకూడా అయిపోయిన దశలో అది ప్రారంభం కానుంది. అయితే దానికి ప్రధాన కారణం వందేభారత్, నమో రైళ్ల ప్రవేశమే కావొచ్చు. ఎందుకంటే అవి ప్రవేశపెట్టడం మూలంగా వాటికి కావాల్సిన కోచ్‌ల తయారీ అవసరం అవుతుంది. ఆ డిమాండ్‌ని తట్టుకోవడానికి పరిశ్రమల అభివృద్ధి చేయడం పరిపాటిగా మారింది. ఏదిఏమైనా పరిశ్రమల కల్పన వల్ల ఉద్యోగాలకల్పన సాధ్యంఅవుతుంది. తద్వారా కుటుంబాలు స్థిరత్వాన్ని అందుకుంటాయి. ఆర్థికప్రగతిని సాధిస్తాయి. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న భారత్‌లోతయారీ విధానంలో వాటికి కావాల్సిన ఇన్పుట్ కూడా ఇక్కడే తయారుఅవ్వడం వల్ల మరింత మందికి ఉద్యోగాల కల్పన సాధ్యం అవుతుంది.

-భారత అవినాష్, జనగామ

### వ్యాయామ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రస్తుత సమాజంలో ఊబకాయంఎంతో ప్రమాదకరంగా మారుతుంది. పలుఆరోగ్య సమస్యలకు, ముఖ్యంగా అనేక దీర్ఘకాలిక వ్యాధులకు కారణమవుతుంది. మారుతున్న జీవన విధానం, ముఖ్యంగా ఆహారపుఅలవాట్లు మారుతుండడం ఊబకాయానికి ప్రధాన కారణమని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు. బడి ఈడుపిల్లల్లో ఈసమస్య పెరగడం ఆందోళన కలిగించే అంశం. సమతుల ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, పాఠశాల, కళాశాలల స్థాయిలో వ్యాయామ విద్యకు ప్రాధాన్యతనివ్వడం లాంటి చర్యలతో దీని నుంచి బయటపడవచ్చు.

-ఎం.ముత్యంరెడ్డి, అందెగ్రామం, సిద్ధిపేటజిల్లా

### మద్యం పాలసీలో మార్పులు చేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోప్రస్తుతం అమలవుతున్నమద్యం పాలసీ ఈ నెలాఖరుతో ముగుస్తున్న నేపథ్యంలో కొత్త లిక్కర్ పాలసీ రూపకల్పనపై ప్రభుత్వ మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసిన సందర్భంగా రాష్ట్ర ప్రజల ప్రయోజనాల దృష్ట్యా పాలసీ రూపకల్పనలో మార్పులు చేస్తూ పూర్తి పారదర్శకత కలిగిన మద్యం పాలసీ తయారుచేసి నియమ నిబంధనలు వందశాతం అమలుజరిగేలా చూడాలి. ముఖ్యంగా మద్యం దుకాణాలు ఏర్పాటు చేసేటప్పుడు నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలి. జనావాసాలు, రద్దీ ప్రాంతాల్లో దుకాణాలు ఏర్పాటు చేయడం వలన ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు.

-రఘురామరాజు, నల్గొండజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# కాలుష్య నియంత్రణకు చర్యలేవి?

*ఒకవేళ పాఠశాలలకు సెలవులు ప్రకటిస్తే విద్యార్థులు చాలా నష్టపోతారు. ఆరుబయట వెళ్లటం మానుకోవాలి. ఎన్ 95 మాస్కులు వాడాలి. ఎయిర్ ప్యూరిఫైయర్లను ఉపయోగించాలి. కారు కిటికీలను తెరవకూడదు. పరిశుభ్రమైన ఇంధనాలను వాడాలి. వంటకు బొగ్గు, కలపను ఉపయోగించకూడదు. వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గించుకోవాలి. ప్లాస్టిక్, సింథటిక్ వస్తువులను నిషేధించాలి. విరివిగా చెట్లు నాటాలి. కాగితాల నుండి డిజిటల్‌కు మారాలి. పర్టిక్యులేట్ మాటర్ ఎక్కువగా ఉండే ఎయిర్ ఫ్రెష్‌నర్‌లు, డియోడరెంట్‌ల వాడకం తగ్గించాలి. గ్యాసోలిన్ యంత్రం వాడకాన్ని పరిమితం చేయాలి. క్రమం తప్పకుండా ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలను తనిఖీ చేయించుకోవాలి. ఎనర్జీ స్టార్ సర్టిఫికేట్ పొందిన ఎలక్ట్రానిక్ ఉపకరణాలను ఎంచుకోవాలి. కాలుష్య కారకాల ఉత్పత్తులను తగ్గించుకోవాలి.*

**డిజె మోహనరావు**

దేశ రాజధాని ఢిల్లీలో రోజురోజుకు గాలి నాణ్యత క్షీణిస్తుంది. గాలి నాణ్యత వాతావరణ అంచనా పరిశోధన వ్యవస్థ (సిస్టమ్ ఆఫ్ ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్కాస్టింగ్ అండ్ రీసెర్చ్-సఫార్) రియల్ టైమ్ డేటా ప్రకారం గాలి నాణ్యత సూచిక (ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ - ఎక్యూఐ) 21 అక్టోబర్ ఉదయం 8 గంటలకు 317 వద్ద ఉంది. గాలి నాణ్యత చాలా పేలవమైన స్థితిలో ఉందని దీనర్థం. ఊపిరితిత్తులను అడ్డుకుని అనేక వ్యాధులకు కారణమయ్యే సూక్ష్మ ధూళి కణాలు పర్టిక్యులేట్ మీటర్ (పిఎం) 2.5 స్థాయి 306గా ఉంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా రాబోయే రోజుల్లో ఢిల్లీ రోజువారీ సగటు ఎక్యూఐ చాలాపేలవమైన స్థితిలో ఉంటుందని భారత వాతావరణ విభాగం (ఐఎండి)అంచనా వేసింది. ఎక్యూఐ అనేది ఒక ప్రాంతంలో గాలి నాణ్యతను తెలియజేసే సూచిక. ఇది ఆ ప్రాంతంలో ఉండే గాలి ఎంత కలుషితమై ఉందనే విలువను తెలియజేస్తుంది. గాలి కాలుష్యం మన ఆరోగ్యంపై ఎంత మేర ప్రభావం చూపుతాయో ఈ సూచికల విలువల బట్టి తెలుసుకోవచ్చు. గాలిలోఉన్న ఎనిమిది ప్రధాన కాలుష్య కారకాల ఉద్గారాలను కొలవటం ద్వారా గాలి నాణ్యత సూచికను పొందవచ్చు. వీటి రీడింగ్‌లు ప్రతి గంటకు గుర్తించబడతాయి. ప్రతిదేశం వాయు నాణ్యతాప్రమాణాల ఆధారంగా వాయునాణ్యత సూచికలను కలిగి ఉంటుంది. పర్టిక్యులేట్ మీటర్ (పిఎం)అనేది గణనీయమైన కాలుష్యకారకం. గాలిలో పిఎం 2.5, పిఎం 10లను కొలవటం ద్వారా గాలి నాణ్యతను తెలుసుకోవచ్చు. ఇది క్యూబిక్ మీటరుకు ఉండే కణాల సాంద్రతను తెలియజేస్తుంది. 2.5 మైక్రోన్లు లేదా అంతకంటే తక్కువ వ్యాసం కలిగిన కణాల సాంద్రతను పిఎం 2.5అని, 10 లేదా అంతకంటే తక్కువ వ్యాసం కలిగిన కణాలసాంద్రతను పిఎం 10అని అంటారు. ఈ కణాలు ఓజోన్, కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్ దయాక్సైడ్, సల్ఫర్ దయాక్సైడ్, లెడ్, అమ్మోనియా ఉద్గారాల నుండి వెలువడి గాలిలో కలుస్తాయి. ఇవి గాలిలో ఘనకణాలు, ద్రవబిందువుల మిశ్రమం రూపంలో ఉంటాయి. ధూళి, పొగ, మసి వంటి కొన్ని కణాలు మన కళ్ళకు కనిపిస్తాయి. మరికొన్ని ఎలక్ట్రాన్ మైక్రోస్కోప్ ద్వారా మాత్రమే కనిపిస్తాయి. 2021లో చట్టబద్ధమైన సంస్థగా స్థాపించబడిన వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ (సిఎక్యుఎం) నేషనల్ క్యాపిటల్ రీజియన్(ఎన్సిఆర్)పరిసర ప్రాంతాలలో వాయునాణ్యత నిర్వహణను పర్యవేక్షిస్తుంది. ఇది ఎక్యూఐ పరిమితుల ఆధారంగా నాలుగు దశలను కలిగి ఉంది. "పేలవమైన" గాలికి స్టేజ్ 1 (201-300), "చాలా పేలవమైన" (301-400) కోసం స్టేజ్ 2, "తీవ్రమైన" కోసం స్టేజ్ 3 (401-450), స్టేజ్4 "అతి తీవ్రమైనవి" (450కంటే ఎక్కువ)గా వర్గీకరించటం జరిగింది. వాయు నాణ్యత నిర్వహణా కమిషన్ అక్టోబర్ 22 ఉదయం 8గంటల నుండి జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్సిఆర్) అంతటా అక్టోబర్ 14నుండి ఉన్న గ్రేడెడ్ రెస్పా న్స్ యాక్షన్ ప్లాన్ (జిఆర్‌పి) మొదటి దశ కార్యాచరణ ప్రణాళికతో పాటుగా పదకొండు అంశాలతో జిఆర్‌పి రెండవ దశను కఠినంగా అమలుచేయాలని సూచించింది. దీనిలోభాగంగా జాతీయ రాజధాని ప్రాంతంలో బొగ్గు, కట్టెలు, డీజిల్ జనరేటర్ సెట్ల వాడకంపై ఆంక్షలు



విధించారు. నిర్దేశిత రోడ్లపై రోజూ యాంత్రికంగా ఊడ్చటం, నీరు చల్లటం, నిర్మాణ, కూల్చివేత స్థలాల్లో దుమ్ము నియంత్రణ చర్యలు అమలుచేయాలి. ట్రాఫిక్‌రద్దీని తగ్గించటానికి, కీలక పాయింట్ల వద్ద ట్రాఫిక్ సిబ్బందిని నియమించి, ప్రైవేట్ వాహనాల వినియోగాన్ని తగ్గించేందుకు పార్కింగ్ ఫీజులను పెంచను న్నారు. అదనపు బస్సు, మెట్రో సర్వీసులను కూడా ఏర్పాటు చేయనున్నారు. ప్రజలు ప్రజారవాణాను ఉపయోగించాలని, వ్యక్తిగత వాహనాల వాడకాన్ని తగ్గించాలని, వాహన ఎయిర్ ఫిల్టర్లను క్రమం తప్పకుండా మార్చాలని, దుమ్మును ఉత్పత్తి చేసే నిర్మాణ కార్యకలాపాలను అక్టోబర్ నుంచి జనవరి వరకు పరిమితం చేయాలనిఅధికారులు సూచించారు. ట్రాఫిక్ రద్దీ పాయింట్ల వద్ద తగినంత సిబ్బందిని మోహరిస్తారు. పార్కింగ్ ఫీజులను పెంచి ప్రైవేట్ రవాణాను తగ్గించనున్నారు. బస్సు, మెట్రో సేవల ఫ్రీక్వెన్సీని పెంచారు. ఢిల్లీఎన్సిఆర్ అంతటా ఘనవ్యర్థాలు బయోమాస్‌ను బహిరంగంగా కాల్చటం పూర్తిగా నిషేధించబడింది. 97ట్రాఫిక్ రద్దీ ప్రాంతాల్లో అదనంగా 1,800మంది ట్రాఫిక్ సిబ్బందిని నియమించను న్నారు. కాలుష్య హాట్ స్పాట్లలో వాటర్ స్ప్రేయింగ్ పెంచ టానికి ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మరో 6,200 మంది కార్మికులను నియమించింది. హర్యానా, యూపి, రాజస్థాన్ రాష్ట్రాల నుంచి ఢిల్లీలోకి డీజిల్ బస్సుల ప్రవేశాన్ని నిలిపివేయటమో లేదా పరిమితం చేయటమో చేయనున్నారు. వాటి నుండి వచ్చే ఉద్గారాలను నియంత్రించటానికి కఠిన నిబంధనలు అమలు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నారు. ఢిల్లీ పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లలో పంట వ్యర్థాలను కాల్చటం కాలుష్యానికి ప్రధానకారణం. పంట దహనానికి పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవటంలో హర్యానా, పంజాబ్ విఫలమయ్యాయని అక్టోబర్ 16న సుప్రీంకోర్టు విమర్శించింది. ఇంకా గాలివేగం తక్కువగా ఉండటం, పండుగల సమయంలో టపాసులు పేల్చటం వంటి వివిధ కారణాలవల్ల గాలి ముఖ్యంగా విషపూరితంగా మారుతుంది. పవర్ ప్లాంట్లు, పరిశ్రమలు, ఆటోమొబైల్స్ మొదలైన వాటి ద్వారా విడుదలయ్యే కాలుష్య కారకాలు గాలిలో సంక్లిష్ట రసాయన ప్రతిచర్యల ద్వారా ప్రమాదకర రేణువులు ఉత్పత్తి అవుతున్నాయి. ఇంధన చెక్కముక్కలు, ఎండుగడ్డి, ఆకులు, పశువుల పేడ తడి మిశ్రమం నుండి తయారు చేయబడే వంట ఇంధనాలు, గోధుమలను నాటటానికి భూమిని త్వరగా సిద్ధం చేయటానికి పంట కోత, తర్వాత అవశేషాలను కాల్చటం, బయోమాస్ బర్నింగ్, చుల్హాస్ వాడకం, టైర్ పైరోలిసిస్ ప్లాంట్లు, ఇంధన కల్తీ, ట్రాఫిక్ రద్దీ వంటి వాటి వలన వెలువడే కాలుష్య కారకాలు గాలి నాణ్యతను దెబ్బతీస్తున్నాయి. ఐదేళ్ళలోపు పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులు, రోగనిరోధకత తక్కువగా ఉన్నవారు ఎక్కువగా ప్రభావితమవుతారు. ఇంకా ఆటోడ్రైవర్లు, రిక్షాపుల్లర్లు, ట్రాఫిక్ పోలీసులు వంటివారికి ప్రమాదం. అలాగే వీధి వ్యాపారులపై ప్రభావం చూపుతుంది. ఒకవేళ పాఠశాలలకు సెలవులు ప్రకటిస్తే విద్యార్థులు చాలా నష్టపోతారు. ఆరుబయట వెళ్లటం మానుకోవాలి. ఎన్ 95 మాస్కులు వాడాలి. ఎయిర్ ప్యూరిఫైయర్లను ఉపయోగించాలి. కారు కిటికీలను తెరవకూడదు. పరిశుభ్రమైన ఇంధనాలను వాడాలి. వంటకు బొగ్గు, కలపను ఉపయోగించకూడదు. వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గించుకోవాలి. ప్లాస్టిక్, సింథటిక్ వస్తువులను నిషేధించాలి. విరివిగా చెట్లునాటాలి. కాగితాల నుండి డిజిటల్‌కు మారాలి. పర్టిక్యులేట్ మాటర్ ఎక్కువగా ఉండే ఎయిర్ ఫ్రెష్‌నర్‌లు, డియోడరెంట్‌ల వాడకం తగ్గించాలి. గ్యాసోలిన్ యంత్రం వాడకాన్ని పరిమితం చేయాలి. క్రమం తప్పకుండా ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలను తనిఖీ చేయించుకోవాలి. ఎనర్జీ స్టార్ సర్టిఫికేట్ పొందిన ఎలక్ట్రానిక్ ఉపకరణాలను ఎంచుకోవాలి. కాలుష్య కారకాల ఉత్పత్తులను తగ్గించుకోవాలి. ●

# పరీక్షల్లో అంతర్గత మూల్యాంకనానికి చోటేది?

**సి.వి.ప్రసాద్**

విద్యార్థుల మెదడులో ఉన్న నిపుణతను వెలికి తీయడం కోసమే పూర్వంనుంచి పరీక్ష విధానాన్ని గురువు ప్రయోగాత్మకతత్వాన్ని నిరూపింపచేసి, సైద్ధాంతిక వివరణ పొందేవాడు. రానురాను ఇది ప్రశ్నా, జవాబు పద్ధతికి చేరిపోయింది. దీంతో విద్యార్థుల్లో ఏం పరీక్షించాలని అనుకున్నామో అవి పరీక్షించుకోలేకపోతున్నాం. అందుకే పరీక్షా విధానంలో లోపాలు పరిశీలించి సంస్కరణలతో ముందుకు రావాల్సి ఉండగా మూసపద్ధతిలోనే పరీక్షలు జరిగిపోతున్నాయి. దీంతో విద్యార్థుల ప్రతిభాపాటవాలు శాస్త్రీయంగా గుర్తించే పరీక్షావిధానం రావాల్సి ఉంది. దీనికి తార్కాణం అత్యంత ప్రతిష్టాత్మకమైన పదవ తరగతి పరీక్షల విధానమే అని చెప్పవచ్చు. ప్రస్తుతం నిర్వహిస్తున్న జరుగుతున్న 10వ తరగతి పరీక్షల విధానంలో అంతర్గత మూల్యాంకనానికి చోటేలేకుండాపోయింది. దీంతో బట్టివిధానంతో పోలి ఉన్న పరీక్షావిధానం అమలు అవుతూ ఉన్నది. దీంతో విద్యార్థుల్లో ఉన్న నిపుణత, నైపుణ్యాలను, తెలివితేటలను కచ్చితంగా కొలమానం చేయడానికి ప్రస్తుత పరీక్ష విధానాన్ని మార్చాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి పాఠశాలల్లో సిబిఎస్సీ పరీక్ష విధానాన్ని రద్దు చేసి రాష్ట్ర ఎస్ఎస్‌సి బోర్డు పరీక్ష విధానంలోకి ఈ విద్యాసంవత్సరం నుంచి మార్పు చేసిందే కానీ మూలాలను కదిలించలేకపోయింది. గతంలో 11వ తరగతిని ఎస్ఎస్ఎల్సిగా పిలిచేవారు. 1969 నుంచి దీన్ని ఎస్ఎస్‌సిగా మార్పుచేసి 10వ తరగతి నిర్ణయించారు. వార్షిక ఉత్తీర్ణతను వార్షికపరీక్షల్లో మార్కుల శాతాన్ని బట్టి మొదటి, ద్వితీయ, తృతీయ శ్రేణులుగా నిర్ణయించేవారు. తర్వాత ఎ,బి,సి,డి డివిజన్లుగా రూపాంతరం చెందింది. తర్వాత 2009లో గ్రేడింగ్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. మార్కుల సంఖ్యను బట్టి ఏ1, ఏ2, బి1, బి2, సి1, సి2, డి1, డి2, ఇ గ్రేడులుగా నిర్ణయించారు. ఈ విధానమే ఇప్పటి వరకు కొనసాగుతూ ఉన్నది. కొంతకాలం అంతర్గత మూల్యాంకనానికి 20 శాతం, బాహ్య మూల్యాంకనానికి 80 శాతం కలిపి 100 శాతానికి ప్రతిభాపాటవాలు గుర్తించే విధానం ఉండగా 2019లో రద్దుచేశారు. కానీ ప్రస్తుతం 11 పేపర్ల విధానానికి స్వస్తిపలికి ఏడుపేపర్ల విధానాన్ని ప్రవేశ పెట్టి 100 బాహ్యమూల్యాంకనానికి పట్టంకట్టడంతో మరలా ప్రశ్న, జవాబు విధానానికే ప్రభుత్వం మొగ్గు చూపినట్లయింది. ప్రస్తుతం ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు సిసిఈ విధానంలో 80శాతం బాహ్య, 20శాతం అంతర్గత మూల్యాంకన పరీక్షా విధానం కొనసాగుతూ ఉన్నది. కానీ అంతర్గత మూల్యాంకనం ప్రాజెక్టులు, చదవడం, రాయడం అంశాలపై సాధన అంచనాలు తూతూ మంత్రాలుగానే కొనసాగుతున్నాయి. దీనికి ప్రధాన కారణం నిర్దిష్టమైన ప్రణాళికలు లేకపోవడం, పాఠశాలలో ల్యాబులు, లైబ్రరీ సౌకర్యాన్ని బలోపేతం చేయకపోవడమే. విద్యార్థుల్లో అంతర్గత మూల్యాంకాలని అంతర్గత శక్తులను పెంపొందించడానికి గణిత, సైన్సు లైబ్రరీ వ్యవస్థలను బలోపేతం చేయాల్సి ఉంది. కానీ పిఎంశ్రీ కింద ఎంపిక కాబడినటువంటి పాఠశాలల్లో మాత్రమే ల్యాబులు వ్యవస్థను బలోపేతం చేశారు. కొన్ని ప్రశ్నలకు మాత్రమే పరీక్ష నిర్వహించి ప్రతిభను లెక్కించడం వల్ల సంపూర్ణ మూర్తిమత్వాన్ని అంచనా వేయలేం. ప్రశ్నమూసలో పరీక్షించడంతో విద్యార్థి బట్టి విధానానికి అలవాటుపడిపోతున్నాడు. పాఠ్యాంశాలలో ముఖ్యమైన వాటిపైన మాత్రమే శ్రద్ధవహిస్తున్నారు. ముఖ్యంగా ప్రస్తుత 10వ తరగతి చివరి మూల్యాంకన విధానంలో హాజరు, అసైన్మెంట్లు, విద్యార్థుల ప్రవర్తన మొదలగు అంశాలకు ప్రాధాన్యత ఇస్తే విద్యార్థులకు న్యాయం జరుగుతుంది. పాఠశాల తరగతిగదుల్లో విద్యార్థి ప్రవర్తన, నిరంతర మూల్యాంకన విధానంలో చొరవ, అసైన్మెంట్ ఎక్స్ట్రా కరికులం కృత్యాలు, ప్రయోగాత్మక నిపుణత మొదలగు అంశాలన్నింటిని పరిగణనలోకి తీసుకునేవిధంగా పరీక్షవిధానంమారాల్సి ఉంది. అప్పుడే విద్యార్థి ఆలోచన శక్తి పెరిగి ప్రవర్తన తీరు మార్పుతో అభ్యసనా సామర్థ్యాలు మెరుగుపడి సమగ్ర మూర్తిమత్వం పెంపొందుతుంది. పేపర్ల సంఖ్య తగ్గించి గ్రేడింగ్ విధానాలతో మూల్యాంకన ఫలితాన్ని ప్రకటిస్తే విద్యార్థుల్లో నైరాశ్యం పెరిగే అవకాశాలు లేకపోలేదు. పేపర్ల సంఖ్య తగ్గడం వల్ల విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించవచ్చుఅన్నది అంచనా మాత్రమే. తలకు భారమైన సిలబస్ ప్రశ్న, జవాబు పద్ధతులకు స్వస్తిచెప్పి ప్రయోగ విధానంపట్ల ఆసక్తిని పెంపొందించాల్సి ఉంది. ఉపాధ్యాయుల బోధనవిధానం, పిల్లల అభ్యసన తీరులో మార్పులు తీసుకురావాల్సి ఉంది. విద్యార్థులు సమాజాన్ని, ప్రకృతిని పరిశీలించి తమ బతుకులకు తామే నిర్ణయించుకునే విధంగా విద్యాప్రణాళికలు ఉండాలి. కావున సరికొత్త విధానాన్ని రూపొందించడం కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి మూడునెలల్లో నివేదిక అందేలా, తాజా 2025-26 విద్యా సంవత్సరం నుంచి మార్పులతో మూల్యాంకన విధానాన్ని అమలు చేస్తేనే విద్యార్థులకు చదువు, జీవన భద్రత పెరిగే అవకాశం ఉంటుంది. ●

# ప్రభుత్వానికి గుదిబండగా మారిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి

**గుర్రం రాంమోహన్‌రెడ్డి**

ఆర్థిక ఇక్కట్లలో తెలంగాణ ప్రభుత్వం కొట్టుమిట్టాడుతుంది. అంతఅంత మాత్రమే ఆదాయం వస్తుండటంతో ఆర్థిక పరిస్థితి గుదిబండగా మారింది. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ, నిర్వహణ భారాన్ని, ఖర్చులను తగ్గించుకొని రూపాయి రూపాయి వడిసి పట్టుకొని ప్రభుత్వాన్ని నడిపిస్తున్నప్పటికీ ఆర్థిక పరిస్థితి మాత్రం మెరుగుపడే పరిస్థితి కనిపించడం లేదు. నెలనెలకు కనీసంగా 25వేల కోట్ల రూపాయల ఆదాయం వస్తే ప్రభుత్వాన్ని విజయవంతంగా నడిపించే అవకాశం ఉంది. ప్రస్తుతం నెలనెలకు కనీసంగా 25వేల కోట్ల రూపాయల ఆదాయం వస్తే ప్రభుత్వాన్ని విజయవంతంగా నడిపించే అవకాశం ఉంది. ప్రస్తుతం నెలనెల సమకూరుతున్న ఆదాయానికి ఖర్చుకు వ్యత్యాసం కనిపిస్తోంది. ఆదాయం కోసం ప్రభుత్వం ఎన్ని మార్గాలను అన్వేషించినప్పటికి ఫలితాలు కనిపించని పరిస్థితినెలకొంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రస్తుతం నెలనెల 18వేల కోట్ల రూపాయలు ఆదాయం సమకూరుతుంది. ఆదాయం మాట ఎలాఉన్నా ఖర్చులు, జీతభత్యాలు, సంక్షేమ పథకాల కోసం వచ్చిన ఆదాయాలఉ ఖర్చు అవుతున్నాయి. ఆర్థిక క్రమశిక్షణ పాటించినప్పటికీ ఎప్పటికీ ఖజానా కాలికుండలా కనిపిస్తుంది. గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల ప్రస్తుతం ఆర్థికంగా చితికిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. ప్రస్తుతం ప్రభుత్వానికి నెలకు వివిధ రకాల రూపేణ 18వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూరుతుంది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం 3.50 లక్షల మంది ఉద్యోగులకు 2.50 లక్షల మంది పైగా పెన్షనర్లకు నెలకు ఆరువేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. గత ప్రభుత్వం చేసిన అప్పులకు నెలకు ఆరువేల కోట్లు వడ్డీ చెల్లిస్తుండగా, మరో మూడువేల కోట్లు సంక్షేమ పథకాల అమలుకోసం ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. మరో మూడువేల కోట్లు ప్రభుత్వ నిర్వహణ, పలు నిర్మాణ పనులకు బిల్లు చెల్లించడం, కొత్తగా రోడ్లు, సాగు, తాగు నీరు పథకాలకు ఖర్చు చేయడంతో ఖజాన పెట్టే ఖాళీఅవుతుంది. ఆదాయం మిగులు మాటఏమోకాని వచ్చిన ఆదాయం కంటే ప్రభుత్వంపై అదనంగా ఆర్థికభారంపడుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దాదాపు పది నెలల కాలంలో వివిధ బ్యాంకులోవివిధ ఆర్థికసంస్థలనుంచి దాదాపు 49వేల కోట్లరూపాయలు రుణాలు తీసుకొని ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల వడ్డీ కింద పదినెలల కాలంలో 60వేల కోట్లరూపాయలు తెలంగాణ ప్రభుత్వం వడ్డీకింద చెల్లించింది. గతప్రభుత్వం రమారమి రూపాయలు ఏడు లక్షలకోట్లు అప్పు చేయగా రోజుకు రూపాయలు 200కోట్లు వడ్డీరూపేణ చెల్లిస్తే నెలకు అక్షరాల ఆరువేల కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వానికి



నాలుగు శాఖలనుంచి మాత్రమే ఆదాయంసమకూరుతుంది. మిగతా శాఖల నుంచి పెద్దగా ఆదాయం సమకూరే పరిస్థితి లేదని చెప్పాలి. అబ్కారిశాఖ, రవాణాశాఖ, స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ, వాణిజ్య పన్నులశాఖ నుంచి మాత్రమే ఆదాయం వస్తుంది. అబ్కారీశాఖకు నెలకు మూడువేల నుంచి 3,500 కోట్లవరకు ఆదాయం సమకూరింది. వాణిజ్య పన్నులశాఖ నుంచి అధికంగా ఆదాయంవచ్చే అవకాశం ఉన్నప్పటికీ రాజకీయ జోక్యంతో పూర్తిస్థాయి పన్నులు వసూలు కావడం లేదు. ప్రభుత్వం నాలుగు శాఖలపై ఆధారపడి వచ్చే ఆదాయంతో ఖర్చు చేస్తున్నప్పటికి రుణాలు తీసుకోవడం అని వార్యమైంది. అన్ని రకాలుగా అన్వేషణ చేస్తున్న ఆదాయ మార్గాలు కన్పించడం లేదు. కేంద్రప్రభుత్వం నుంచి ఆర్థిక సహకారం అంతంతమాత్రమే అని చెప్పాలి. బిజెపి, పాలిత రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ఆర్థిక సహకారం అందిస్తూ, బిజెపి యేతర ప్రభుత్వాలకు ఆర్థిక సహకారం పూర్తిస్థాయిలో అందించడం లేదనిచెప్పాలి. కేంద్రానికి మద్దతు ఇస్తున్న ప్రాంతీయ, జాతీయ పార్టీల ప్రభుత్వాలకు కేంద్రం ఆర్థిక సహకారం అందిస్తుంది. ఇటీవల కేంద్రప్రభుత్వం ఆంధ్రప్రభుత్వానికి 7500కోట్ల రూపాయలు ఆర్థిక సహకారం అందించగా తెలంగాణ ప్రభుత్వానికి 3,800కోట్ల రూపాయలు ఆర్థికసహాయంఅందించింది. 16 సీట్ల టిడిపి కేంద్ర ప్రభుత్వానికి ప్రధాన మద్దతుగా నిలవడంతో ఎపికి అదనంగా కేంద్ర ఆర్థికంగా సహకారం అందిస్తుంది. గూడ్స్ సర్వీస్‌ట్యాక్, జిఎస్టీ పన్ను కింద రావల్సిన వాటాను కేంద్రప్రభుత్వం పూర్తిస్థాయిలో తెలంగాణకు చెల్లించకపోవడం వల్ల సంకటంగా మారింది. గతప్రభుత్వం ప్రభుత్వ భూములు విక్రయించి ఆదాయం సమకూర్చుకుంది. తెలంగాణ ప్రభుత్వం ఆదిశగా అడుగులు వేసేందుకు సుముఖంగా లేనట్టే కన్పిస్తుంది. వచ్చే 18వేల కోట్ల ఆదాయంలో ఆరు వేలకోట్లు జీతాలు, పెన్షన్లు, ఆరువేల కోట్లు వడ్డీలకు చెల్లిస్తుండటంతో ప్రభుత్వానికి ఆర్థికపరిస్థితులు తల నొప్పిగా మారాయి. రైతులకు రైతు భరోసా కింద రెండు విడతలు చెల్లించాలంటే రమారమి రూ.15వేల కోట్లు అవసరం అవుతాయి. విద్యార్థులకు ఫీజురీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలకింద మరో ఏడువేల 700 కోట్ల రూపాయలు చెల్లించాల్సిఉంది. రైతు భరోసాకు 15వేలకోట్లు, ఫీజు రీయిం బర్స్‌మెంట్‌కు 7,700కోట్లు అంటే దాదాపు 23వేల కోట్లు ఇప్పటికే రుణాలుతెచ్చి రైతురుణమాఫీ పథకం కింద రెండు లక్షలరుణాలున్న రైతులకు 20వేలకోట్లు రుణమాఫీ చేసింది. కొత్తగా ప్రభుత్వ ఉద్యోగులుగా చేరుతున్న వారికి అదనంగా వేతనాలు ఇవ్వాల్సిఉంటుంది. వచ్చే ఆదాయం జీతాలకు, పెన్షన్లకు వడ్డీ చెల్లింపులకు, సంక్షేమ పథకాలకు ఖర్చు అవుతుండడంతో పెండింగ్‌ప్రాజెక్టులు పూర్తిచేయడం కొత్త ప్రాజెక్టుల నిర్మాణం, ఇతరసంక్షేమ పథకాలు రైతు భరోసా, ఫీజు రీయింబర్స్‌మెంట్ మహిళలకు 2500 వంటి పథకం, సంక్షేమ పథకాలు అమలుచేయాలంటే ప్రభుత్వానికి రుణాలు తీసుకోవడం అనివార్యమని చెప్పాలి. ●

# కెనడా ప్రధాని ట్రూడోపై ఎగసిపడిన అసమ్మతి



## పార్టీ అధినేతగా దిగిపోవాలని 24 మంది ఎంపిల డిమాండ్

**ఒట్టావా, అక్టోబరు 24:** కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో రాజీనామాకు ఒత్తిడి పెరుగుతోంది. లిబరల్‌పార్టీ నేతగా ఆయన తక్షణమే రాజీనామాచేయాలని కొందరు లిబరల్ ఎంపిలు పార్లమెంట్ హిల్‌లో సమావేశం నిర్వహించారు. రహస్యంగా జరిగిన ఈ భేటీలో ఎంపిలు తమ ఫిర్యాదులను ట్రూడోకు తెలిపారు. పార్టీలో ట్రూడో అభ్యర్థిత్వంపై తీవ్ర అసంతృప్తి నెలకొంటున్నదని గుర్తుచేసారు. హౌస్‌ఆఫ్ కామన్స్ సెషన్ జరుగుతున్న తరుణంలో ఈ అసమ్మతి ఎంపిల సమావేశం కొనసాగడం ఇపుడు చర్చనీయాంశం అయింది. ఈ రహస్య భేటీతోనే జస్టిన్‌ట్రూడోకు నేరుగా తమ అసహనం, అసమ్మతిని తెలియజేసే అవకాశం ఉంటుంది. ట్రూడో ఇటీవలికాలంలో తన సొంతపార్టీనుంచే అసమ్మతిని ఎదుర్కొంటున్నారు. అసమ్మతి లిబరల్ ఎంపిలు ఈనెల 28వ తేదీలోపు ట్రూడో తన నిర్ణయం ప్రకటించాలని కూడా అల్టిమేటమ్ ఇచ్చారు.పార్టీ విధాన నిర్ణయాలు తీసుకునే ఎంపిల బృందం సమావేశం జరగడం ఆపై తమ అభిప్రాయాలను కూడా జస్టిన్‌ట్రూడోకు తెలియజేయడం వంటివి చకచకా జరిగిపోతున్నాయి. మొత్తం 24 మంది ఎంపిలు ఈ ఒప్పందంపై సంతకాలుచేసి జస్టిన్‌ట్రూడో వెంటనే పార్టీ అధినేత స్థానంనుంచి దిగిపోవాలని డిమాండ్ చేసారు. లిబరల్‌పార్టీ నేతగా ఆయన కొనసాగితే పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని అన్నారు. బ్రిటిష్ కొలంబియా ఎంపి ప్యాట్రిక్ వీలర్ ఒక డాక్యుమెంట్‌ప్రదర్శిస్తూ ట్రూడో రాజీనామా డిమాండ్‌నుచూపించారు.

అమెరికాలో డెమొక్రాట్లు రెండోసారి జోబైడెన్ పోటీచేయ వద్దని ఎలా సూచించారో ఇపుడు కెనడా ఎన్ని కల్లో కూడా అదేపరిస్థితి ట్రూడోకు ఎదురయింది. మూడునాలుగు గంటలపాటు జరిగిన రహస్య సమావేశంలో పాల్గొన్న ఎంపి లందరికీ మూడు నాలుగు నిమిషాలు సమయం మాట్లాడేందుకు ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లోపు ట్రూడో పార్టీ అధినేతగా దిగిపోవాలని చెపుతున్నారు. మరికొందరు ఎంపిలయితే ప్రధాని ట్రూడోకే మద్దతుఇచ్చారు. వలసవ్యవ హారాల మంత్రి మార్క్ మిల్లర్‌మాట్లాడుతూ కొందరు లిబరల్ ఎంపిలు ప్రధానికి మద్దతు ప్రకటించారని, అలాగే తమసమస్యలను నేరుగా ట్రూడోకు వివరించారన్నారు. ఈ తాజా అసమ్మతి రేగడానికి కారణం భారత్ కెనడాల మధ్య సంబంధాలు క్షీణిస్తుండటమేనని పరిశీలకులు చెపుతున్నారు. గత ఏడాది కెనడా పార్లమెంటులో ప్రధాని ట్రూడో మాట్లాడుతూ ఖలిస్తానీ నేత హర్‌దీప్ సింగ్ నిజ్జర్‌హత్యలో భారత్ హస్తం ఉందని చేసిన ఆరోపణలతో రెండుదేశాల మధ్య సంబంధాలుదెబ్బతిన్నాయి. భారత్ ఆఆరోపణన్నీ అవాస్తవమని కల్పిత ఆరోపణలని కొట్టివేసింది. వాస్తవానికి కెనడా తీవ్రవాద, భారత్ వ్యతిరేక శక్తులకు ఆశ్రయం ఇస్తోందని ఆరోపించింది. ఎన్ఐఎ నిషేధిత ఉగ్రవాదిగా నిజ్జర్ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. గత ఏడాది కెనడాలోని సర్రే వద్ద ఉన్న గురుద్వారాబయట ఆతడినికాల్చి చంపారు. నిజ్జర్ హత్యలో భారత్ హైకమిషనర్, ఇతర దౌత్యవే త్తలు కూడా విచారణకు రావాలని వీరిపై ఉన్న అనుమానాలను నివృత్తిచేయాలన్న ఆరోపణలు కూడాచేయడంతో రెండుదేశాలమధ్య సంబంధాలు మరింత క్షీణించాయి.



# ప్రియాంక ఆస్తులు 12 కోట్లు!

## చరాస్తులు రూ.4.24 కోట్లు, స్థిరాస్తులు రూ.7.74 కోట్లు

### ఎన్నికల అఫిడవిట్‌లో పొందుపరిచిన ప్రియాంక గాంధీ

**వాయనాడు, అక్టోబరు 24:** వాయనాడు పార్లమెంటరీ నియోజకవర్గంనుంచి తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో ప్రవేశిస్తున్న ప్రియాంక గాంధీ ఎన్నికల నామినేషన్‌పత్రాలతో పాటు తన ఆస్తి అప్పుల వివరాలను కూడా దాఖలుచేసారు. 12 కోట్ల రూపాయల విలువైన ఆస్తులున్నట్లు ఎన్నికల అఫిడవిట్‌లో తెలిపారు. వాటిలో రూ.4.24 కోట్ల విలువైన చరాస్తులు కాగా, స్థిరాస్తులు రూ.7.74 కోట్లుగా ఉన్నాయి. మూడు బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్లు మూచువల్‌ఫండ్స్‌లో పెట్టుబడులు ఉన్నాయన్నారు. తనభర్త వాద్రా బహుమతిగా ఇచ్చిన హోండా సిఆర్‌వి కారుతోపాటు రూ.1.15 కోట్ల విలువైన 4400 గ్రాముల బంగారునగలు కూడా ఉన్నాయన్నారు. కొత్తఢిల్లీలోని మెహ్రౌలీ ప్రాంతంలో వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూమి, ఫామ్‌హౌస్ భవనంలో సగం వాటా ఉందని వెల్లడించారు. అలాగే హిమాచల్‌ప్రదేశ్‌లోని సిమ్లాలో తనపేరిట ఒక నివాసభవనం ఉందని, ఆ భవనం విలువ రూ.5.63 కోట్లని తెలిపారు.

2023-24 ఆర్థిక సంవత్సరంలో తన మొత్తం ఆదాయం రూ.46.39 లక్షలని తెలిపారు. అద్దెలతోపాటు బ్యాంకులు ఇతర పెట్టుబడులపై వడ్డీరూపంలో ఈ ఆదాయాన్ని పొందినట్లు ఆమె వివరించారు. తనపై రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని వివరించారు. తన భర్త రాబర్ట్ వాద్రా ఆస్తుల నికరవిలువ సుమారు రూ.65.64 కోట్లు అనిప్రియాంక తెలిపారు. వాటిలో రూ.37.39 కోట్లకుపైగా చరాస్తులు కాగా రూ.27.64 కోట్లకుపైగా స్థిరాస్తులున్నాయన్నారు. ఈస్థానంనుంచి గత లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసిన ప్రియాంక సోదరుడు రాహుల్‌గాంధీ తన రెండో నియోజకవర్గం రాయ్‌బరేలినే కొనసాగించాలని నిర్ణయించుకోవడంతో వయనాడ్‌కు ఉప ఎన్నిక అనివార్యం అయింది. సంక్లిష్ట కాలంలో తమకు అండగా నిలిచిన వయనాడ్‌ను విస్మరించకూడదన్న లక్ష్యంతో వయనాడ్‌నుంచి ఇపుడు తన సోదరి ప్రియాంక గాంధీని రాహుల్ పోటీకి దించుతున్నారు. ఎఐసిసి కూడా ప్రియాంక అభ్యర్థిత్వాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. ఎఐసిసి మల్లిఖార్జున్‌ఖర్గే ఆమె అభ్యర్థిత్వాన్ని ఆమోదించి నామినేషన్‌కు సైతం ఆమె వెంటవచ్చారు. గతలోక్‌సభ ఎన్నికలవరకూ కేవలం ప్రచారానికే పరిమితమయిన ఈ ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా తొలిసారిగా ప్రత్యక్షరాజకీయాల్లోకి వస్తున్నారు



# ట్రంప్ నన్ను అసభ్యకరంగా తాకారు

## మాజీ మోడల్ ఆరోపణ

**వాషింగ్టన్, అక్టోబర్ 24:** అమెరికా అధ్యక్ష రేసులో ఉన్న మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై మాజీ మోడల్ ఒకరు తీవ్ర ఆరోపణలు చేశారు. ఓ సందర్భంలో ట్రంప్ తనను అసభ్యకరంగా తాకినట్లు వెల్లడించారు. వారి మధ్య పరిచయం గురించి ఆమె తెలిపారు. స్టాసీ విలియమ్స్ అమెరికా మాజీ మోడల్. 1992లో ట్రంప్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. ప్రముఖ ఫైనాన్షియర్ జెఫ్రీ ఎప్‌స్టిన్‌తో డేటింగ్‌లో ఉన్న ఆమెను ఓ పార్టీలో ట్రంప్‌కు పరిచయం చేశారు. కొన్ని రోజుల తర్వాత ఓ రోజు జెఫ్రీ నన్ను న్యూయార్క్‌లోని ట్రంప్ కార్యాలయానికి తీసుకెళ్లాడు. నన్ను చూసి జెఫ్రీ, ట్రంప్ నవ్వుకున్నారు. అప్పుడే ట్రంప్ నన్ను తన వైపుకు లాక్కొని ఎంతో అసభ్యంగా తాకారు అని కమలాహారిస్ ప్రచార బృందానికి ఈ విషయాన్ని ఆమె ఫోన్ కాల్ ద్వారా తెలియజేసినట్లు పేర్కొంది. జెఫ్రీ, ట్రంప్ మంచి స్నేహితులని, వారిద్దరూ ఎంతో సమయం గడిపేవారని స్టాసీ విలియమ్స్ తెలిపారు. అతడు 20 మందికిపైగా మహిళలను లైంగికంగా వేధించాడని ఆరోపించారు. ఆమె ఈ విషయాలను హారిస్ బృందానికి తెలియజేస్తే వారు మీడియాకు తెలిపారు. దీనిపై ట్రంప్ ప్రచారబృందం స్పందిస్తూ ఇదంతా కట్టుకథ అంటూ కొట్టిపారేసింది. కాగా, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో మరోసారి పోటీకి సిద్ధమైన ట్రంప్ లైంగిక వేధింపుల కేసుల్లో దోషిగా తేలిన సంగతి తెలిసిందే. అమెరికన్ మాజీ కాలమిస్ట్ జీన్ కారోల్‌పై ట్రంప్ లైంగిక వేధింపులకు పాల్పడిన విషయం వాస్తవమేనని న్యూయార్క్ కోర్టు తేల్చింది. ఆయనను దోషిగా పరిగణిస్తూ 5 మిలియన్ డాలర్ల జరిమానా విధించింది. అంతేకాకుండా శృంగార తార స్టార్మీ డేనియల్‌తో ఏకాంతంగా గడిపారని దీనిపై ఆమె నోరు విప్పకుండా ఉండేందుకు ఆమెతో నైతిక ఆర్థిక ఒప్పందం కుదుర్చుకున్నారన్న కేసులోనూ దోషిగా తేలిన సంగతి తెలిసిందే. తాజాగా మాజీ మోడల్ ట్రంప్‌పై ఆరోపణలు చేయడం చర్చనీయాంశంగా మారింది.

# మరో 95 విమానాలకు బాంబు హెచ్చరికలు



## కలవరపడుతున్న విమాన సంస్థలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** దేశంలోని వివిధ విమానాశ్రయాలనుంచి బయలుదేరే విమానాలు సుమారు వందకుపైగా ఇప్పటికే హెచ్చరికలు అందుకోగా మరో 95 విమానాలకు తాజాగా బాంబు హెచ్చరికలు అందాయి. ఇప్పటికే కఠిన చర్యలు తీసుకుంటామని, ఇందుకు సంబంధించిన దోషులపై జీవితఖైదుసైతం ఉంటుందని, చట్టాలను కఠినతరంచేస్తామని పౌరవిమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు స్పష్టంచేసిన సంగతి తెలిసిందే. అలాగే ఈ హెచ్చరికలుచేసిన వారిని ఇకపై నోఫ్లై లిస్ట్‌లో చేరుస్తామని కూడా ప్రకటించారు. అయినప్పటికీ మరికొన్ని విమానసర్వీసులకు బాంబు బెదిరింపు కాల్స్‌రావడం ఆందోళన కలిగిస్తోంది. ఎయిర్ ఇండియా, విస్తారా, ఇండిగో సర్వీసులకు సంబంధించి ఒక్కోసంస్థలోని 20 విమానసర్వీసులకు ఇప్పటివరకూ బాంబు బెదిరింపులు అందాయి. ఆకాశ ఎయిర్‌కూడా 25విమానాలకు హెచ్చరికలు అందుకుంది. 11 రోజుల్లో సుమారు 250 విమానాలకు ఈతరహా హెచ్చరికలు అందడంతో ప్రయాణీకులుసైతం ఆందోళన చెందుతున్నారు. గురువారం నడుపుతున్న విమానాలకుసైతం ఈ హెచ్చరికలు అందుతునానయన్నారు. ఆకాశా ఎయిర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్స్ ఇప్పటికే పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. భద్రతా దళాలు, ఇతర డిజిసిఎ అధికారులతో టచ్‌లో ఉన్నారన్నారు. అన్ని సెక్యూరిటీ ప్రోటోకాల్స్ పాటిస్తున్నామని, స్థానిక అధికారులతో కలిసి భద్రతా చర్యలు సమీక్షిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకూ వచ్చిన ఈ బెదిరింపు కాల్స్‌లో 90శాతం వరకూ భూటకపు కాల్స్ అని తేలిందని, అల్లరి ఆకతాయిలు చేసిన పనులుగా నిర్ధారించినట్లు మంత్రి సైతం ప్రకటించారు. విమానయాన సంస్థల్లో ముందుప్రయాణీకుల భద్రతకే తాము అత్యంత ప్రాధాన్యతనిస్తామని ఆయన చెప్పారు. హెచ్చరికలు చేస్తున్న సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌ల విపిఎన్ చిరునామాలు కూడా గుర్తించామని, ఈ అడ్రసులతో మరింతగా కార్యకలాపాలుచేస్తున్న దాఖలాలు లేవన్నారు. ఈహెచ్చరికలు అందుతున్న వాటిపై కేసులు కూడా నమోదవుతున్నాయి.

ఈనెల 16వ తేదీ మొట్టమొదటికేసు నమోదయిన సంగతి తెలిసిందే. గతవారంలోనే సుమారు 170 విమానసర్వీసులకు బాంబు హెచ్చరికలు అందాయి. వాటిలో అత్యధికంగా సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లపైనే వచ్చినట్లు తేలింది. దీనితో ఈనెల 19వ తేదీ బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీవిమానయాన సంస్థల సిఇఒలందరితోనూ సమావేశం ఏర్పాటుచేసి పరిస్థితిని సమీక్షించింది. అలాగే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌కు కూడా నోటీసులు జారీచేసి ఈపరిస్థితిపై మీరు తీసుకున్న చర్యలేమిటని నిగ్గదీసింది.

# ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీచేయదు



## ఇండియా కూటమి సభ్యులకే మద్దతు

**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** కాంగ్రెస్ పార్టీ ఉత్తర ప్రదేశ్‌లో జరిగే తొమ్మిది అసెంబ్లీ స్థానాల్లోజరిగే ఉప ఎన్నికలకు పోటీచేయడంలేదని, అయితే ఇండియా కూటమి సభ్య పార్టీల అభ్యర్థులకు తాము మద్దతిస్తామని ప్రకటించింది. ఉత్తరప్రదేశ్ చీఫ్ అజయ్‌రాయ్ ఎఐసిసి ప్రధాన కార్యదర్శి అవినాష్ పాండేలు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఇందుకు సమ్మతించారని, బేషరుతగా సమాజ్‌వాదిపార్టీ అభ్యర్థులకు మద్దతివ్వాలని లేదా ఇండియా కూటమి పార్టీల అభ్యర్థులకు మద్దతివ్వాలని నిర్ణయం కూడా ప్రకటించారని రాయ్ తెలిపారు. ఇపుడున్న పరిస్థితులు పార్టీని సంస్థాగతంగా పటిష్టంచేయాలని నిర్ణయించామని, అంతేకాకుండా ఈ నిర్ణయం పార్టీకోసం కాదని రాజ్యాంగ పరిరక్షణకోసమే ఈ నిర్ణయం ప్రకటించినట్లు అజయ్‌రాయ్ వివరించారు. ఇక్కడ సీట్లు ముఖ్యంగాకాదని, విజయం ప్రధానమని ఆయన అన్నారు. అలాగే పాండే మాట్లాడుతూ అజయ్‌రాయ్, కాంగ్రెస్ శాసన సభాపార్టీ నేత ఆరాధనా మిశ్రా, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసివేణుగోపాల్, ఇండియా కూటమి లోక్‌సభా పక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేలతో చర్చించిన తర్వాతనే ఈనిర్ణయం ప్రకటించినట్లు తెలిపారు. అలాగే సమాజ్‌వాదిపార్టీ నాయకులను కూడా సంప్రదించామని ఆయన అన్నారు. సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ ఇండియా కూటమి అభ్యర్థులు ఉప ఎన్నికల్లో తన సైకిల్ గుర్తుపై పోటీచేయవచ్చని ప్రకటించారు. ఇందుకు సంబంధించి పాండే మాట్లాడుతూ అభ్యర్థి, గుర్తు రెండూ కూడా సమాజ్‌వాదిపార్టీ లేదా మరే ఇతర ఇండియా కూటమి మిత్రపక్షం అయినా కూడా పర్వాలేదని, కాంగ్రెస్ అభ్యర్థి పోటీచేయరని వారికి మా సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఉప ఎన్నికలకు సీట్లషేరింగ్ ఫార్ములా లేదని కేవలం విజయమే ప్రధానంగా ఉన్నట్లు అఖిలేష్ తెలిపారు.

కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీలు సమైక్యంగా ఉన్నాయని, భుజంభుజం కలిపి పనిచేసి విజయాన్ని సాధిస్తాయని, ఈ ఉప ఎన్నికలతో ఇండియా కూటమి ఒక కొత్త రికార్డు నమోదు చేస్తుందని అఖిలేష్ అన్నారు.యుపిలో తొమ్మిది స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. కాటేహారి, కర్హాల్, మిరాపూర్, ఘజియాబాద్, మఝవాన్, సిసామౌ, ఖైయిర్, ఫుల్పూర్, కుందార్కి స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతాయి. వచ్చే నెల 13వ తేదీ ఈ ఎన్నికలపోలింగ్ జరుగు తుందని, ఫలితాలు అదే నెల 23వ తేదీ వెల్లడి అవుతాయని

# ఐక్యరాజ్యసమితిలో సంస్కరణలు అవశ్యం

## బ్రిక్స్ వేదికగా భారత్ విదేశాంగ మంత్రి జైశంకర్

**మాస్కో, అక్టోబరు 24:** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యుఎన్ఎస్‌సి)లో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించాల్సి న అవసరం ఉందని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. మరింత సమానమైన ప్రపంచ క్రమాన్ని సృష్టించేందుకు అంతర్జాతీయ అత్యున్నత సంస్థల్లో సంస్కరణలు తక్షణ అవసరమని ఉద్ఘాటించారు. రష్యాలోని కజన్‌లో జరుగుతోన్న 16వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ముగింపు రోజున ప్రసంగించిన ఆయన ప్రపంచ క్రమం రూపాంతరం చెందుతున్న తీరుకు బ్రిక్స్ ఓ ఉదాహరణ అన్నారు.

ప్రపంచ క్రమం ఎంత తీవ్రంగా రూపాంతరం చెందుతుందో బ్రిక్స్ తెలియజేస్తుంది. ఇదే సమయంలో గతంలోని అనేక అసమానతలు కూడా కొనసాగుతున్నాయి. అభివృద్ధి వనరులు, ఆధునిక సాంకేతికతలను అందిపుచ్చుకోవడాన్ని మనం చూడవచ్చు. ప్రపంచీకరణ ప్రయోజనాలు అసమానంగా ఉన్న విషయాన్ని గుర్తించాలి' అని ఎస్.జైశంకర్ పేర్కొన్నారు.

సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను గుర్తించడంలో ప్రపంచం గణనీయంగా వెనకబడిపోయే ప్రమాదం ఉందని ఎస్. జైశంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. సమానమైన ప్రపంచ క్రమాన్ని సృష్టించడం కోసం తీసుకోవాల్సి న చర్యలను సూచించిన ఆయన.. అత్యున్నత సంస్థల యంత్రాంగాలను సంస్కరించాలన్నారు.

# మహా ఎన్నికల్లో ఫోకస్ అంతా 'మాహిమ్' పైనే!

## ఎంఎన్ఎస్, షిండేసేన, థాకరే సేనలమధ్యనే తీవ్రపోటీ



**ముంబయి, అక్టోబరు 24:** మహారాష్ట్ర అసెంబ్లీకి జరిగే ఎన్నికలు ఇపుడు దేశవ్యాప్తంగా ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. అటు మహాయుతి సభ్యపార్టీలు, ఇటు మహావికాస్ అగాడి పార్టీల మధ్య ఈసారి జరిగే పోటీపైనే అందరి ఫోకస్ ఉంది. ఎందుకంటే అటు శివసేన, ఇటు ఎన్సీపీ రెండింటిలోను చీలికవర్గాలు పోటాపోటీగా కొనసాగుతూ బాహాబాహీకి దిగుతున్నాయి. పార్లమెంటు ఎన్నికల్లో మాత్రం ఈ చీలిక తెచ్చిన పార్టీలు చతికిలపడి పాత వర్గానికే ఓటర్లు మద్దతు పలకడంతో బిజెపి ఈసారి వ్యూహాలు మార్చి వాటికిసైతం జవసత్వాలందించే బాధ్యతలు చేపట్టింది. అన్ని స్థానాలకంటే ఇపుడు ముంబయిలోని మాహిమ్ అసెంబ్లీ స్థానంపై అందరి ఫోకస్ నిలిచింది. త్రికోణపు పోటీ జరుగుతున్న ఈస్థానంలో వచ్చేనెల 20వ తేదీ పోలింగ్ జరుగుతుంది. అధికారంలో ఉన్న షిండే శివసేన థాకరే శివసేనతోపాటు రాజ్‌థాకరే ఆధ్వర్యంలోని మహారాష్ట్ర నవనిర్మాణ్‌సేనలు ఇక్కడ పోటీలో ఉన్నాయి.

మాహిమ్ నియోజకవర్గంనుంచే అవిభక్తశివసేన ఆవిర్భవించింది. 1966లో అప్పటి ఎంఎన్ఎస్ 2006లో ప్రాచుర్యంలోకి వచ్చింది.రాజ్‌థాకరే తర్వాత తన సొంత కూటమి ఏర్పాటుచేసుకున్నారు. ఎంఎన్ఎస్ ఈసారి రాజ్‌థాకరే కుమారుడు అమిత్‌థాకరేను పోటీకి దించారు. ముంబయిలోని 36 శివసేన పట్టున్న అసెంబ్లీ స్థానాల్లో మాహిమ్‌కు ఎనలేనిప్రాధాన్యత ఉంది. ఇపుడు షిండే శివసేననుంచి ఎమ్మెల్యే సదా సర్వాంకర్‌ను పోటీకి దించింది. అలాగే థాకరే శివసేన కూడా ఇక్కడినుంచి మహేశ్ సావంత్‌ను పోటీకిదించింది. ఇలా పోటీచేయడంపై థాకరే శివసేన నాయకుడు సంజయ్‌రౌత్ స్పందిస్తూ ఇప్పటికే తాము మాహిమ్ దాదర్ బెల్ట్‌లో పోటీచేస్తామని ప్రకటించామని, ఇపుడు పోటీ అనేది ప్రాధాన్యతాంశం కాదని అన్నారు. రాజ్‌థాకరే థాకరే శివసేన చీఫ్ ఉద్ధవ్‌థాకరేలు వరుసకు సోదరులు అవుతారు.

ఉద్ధవ్ కుమారుడు ఆదిత్య థాకరే వోర్లినుంచి పోటీలో ఉన్నారు. అదేస్థానంనుంచి మళ్లీ పోటీకి దిగుతున్నారు. 2022 జూన్‌లో శివసేన చీలిక రావడంతో షిండే వర్గం ఎమ్మెల్యేలు థాకరేపై తిరుగుబాటుచేసి బిజెపితో చేతులు కలిపి పార్టీ మారారు. మాహిమ్ అసెంబ్లీ స్థానంలో ఎగువతరగతి మహారాష్ట్రీయులే అధికంగా ఉంటారు. కాస్మోపాలిటన్ జనాభా మైనార్టీ ఓటర్లు కూడా ఇక్కడ కీలకమే. ఇపుడు థాకరే శివసేన కేంద్ర కార్యాలయం ఈ ప్రాంతంలోనే ఉంది. మహారాష్ట్ర నవనిర్మాణ్‌సేన కేంద్ర కార్యాలయం కూడా ఇక్కడే ఉంది. చరిత్రాత్మకమైన శివాజీ పార్క్‌గ్రౌండ్ కూడా ఇక్కడకు సమీపంలోని దాదర్‌లో ఉంది. ఎంఎన్ఎస్; సేనథాకరేలు ఇక్కడే తమ వార్షిక పద్వా, దసరా ర్యాలీలు నిర్వహిస్తారు. ఈ నియోజకవర్గం అవిభక్త శివసేన లేదా ఎంఎన్ఎస్‌కే 1990 నుంచి వస్తోంది. 2009లో ఎంఎన్ఎస్ నేత నితిన్ సర్దేశాయి గెలిచారు.



# గండీస్థానానికి కల్పనాసోరెన్ నామినేషన్

**రాంచి, అక్టోబరు 24:** జార్ఖండ్‌ముఖ్యమంత్రి సతీమణి కల్పనాసోరెన్ తాను గతంలో పోటీచేసి గెలిచిన గండీ అసెంబ్లీ స్థానానికి జెఎంఎం అభ్యర్థిగా నామినేషన్ దాఖలుచేసారు. రాజ్యసభ ఎంపి సర్ఫరాజ్ అహ్మద్ ఆమెతోపాటు నామినేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు. జెఎంఎం ఎమ్మెల్యే సర్ఫరాజ్ అహ్మద్ ఈస్థానంనుంచి రాజీనామా చేయడంతో ఈ సీటుకు ఖాళీ ఏర్పడింది. ఆయన రాజీనామా తర్వాత అహ్మద్ రాజ్యసభ ఎంపిగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం కల్పనాసోరెన్ ఇదే నియోజకవర్గంనుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక్కడినుంచే మళ్లీ ఎన్నికయ్యేందుకు నామినేషన్ దాఖలు చేసారు. బిజెపి అభ్యర్థి దిలీప్‌కుమార్‌వర్మను ఇటీవలి ఉప ఎన్నికల్లో 27,149 ఓట్ల తేడాతో ఓడించారు. ఇపుడు బిజెపికి చెందిన మునియాదేవీనుంచి కల్పనాసోరెన్ ముఖాముఖి పోటీ ఎదుర్కొంటున్నారు. గిరిడ్ జిల్లా మండలి ఛైర్మన్‌గా ప్రస్తుతం మునియాదేవి వ్యవహరిస్తున్నారు. నామినేషన్ దాఖలు అనంతరం కల్పనా సోరెన్ సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌పై పోస్టుపెట్టారు. జెఎంఎం చీఫ్ శిబుసోరెన్ ఆశీర్వాదాలు లభించాయని, ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ మద్దతు కూడా తనకు ఉందని ప్రకటించారు. గండీ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలకు సేవలందించేందుకుగాను తాను నామినేషన్ పత్రాలు దాఖలుచేసానని, ఈనియోజకవర్గ ప్రజల మద్దతు, ఆశీస్సులు తనకు నిరంతరం ఉన్నాయని అన్నారు. బాబా దిషోమ్‌గురుజీ, తల్లి ఆశీస్సులతో తనభర్త హేమంత్‌జీ తనకు ధైర్యం, బలం, తన నమ్మకమని అన్నారు. గండీలో తాను తప్పకుండా గెలుస్తానని ఆమె ధీమా వ్యక్తంచేసారు. జార్ఖండ్ గెలుస్తుందని, ఏక్‌హీ నారా, హేమంత్ దోబారా అంటూ ఆమె ఎక్స్‌లోపోస్టుపెట్టారు. జార్ఖండ్‌లోజరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె భర్త హేమంత్‌సోరెన్‌తోపాటు కల్పనాసోరెన్ కూడా పోటీచేస్తున్నారు. రాష్ట్రానికి ఎన్నికలు రెండుదశల్లో జరుగుతాయి. నవంబరు 13,20 తేదీల్లో పోలింగ్ జరుగుతాయి. 81 స్థానాల్లో 44 జనరల్ సీట్లు, 29 రిజర్వుసీట్లు ఉన్నాయి. 28 ఎస్టీ, తొమ్మిది ఎస్సీస్థానాల్లో పోటీచేస్తారని ఎన్నికల సంఘంప్రకటించింది.

# అజిత్‌పవార్ వర్గానికి సుప్రీం హెచ్చరిక

**ముంబయి, అక్టోబరు 24:** మహారాష్ట్రలోని నేషనల్ కాంగ్రెస్ పార్టీలో ఏర్పడిన చీలికలు శదర్‌పవార్‌కు మరో షాక్ తెచ్చిపెట్టాయి. సుప్రీంకోర్టు గురువారం పార్టీ గుర్తు అజిత్‌పవార్‌వైపే ఉంటుందని తేల్చిచెప్పింది. అజిత్‌పవార్ వర్గం కూడా తమ పాత ఉత్తర్వులకే కట్టుబడి ఉండాలని, ఎన్నికల ప్రకటనలు ప్రచార ప్రకటనలు వంటివి ఆగుర్తుపైనే చేసుకోవాలని ఆదేశించింది. అయితే కోర్టు ఈ వ్యవహారంపై తుదినిర్ణయం తీసుకోవాల్సి ఉంది. తమ ఉత్తర్వులను ఉల్లంఘించేందుకు చర్యలు చేపడితే సుమోటోగానే కోర్టుధిక్కరణ చర్యలు తీసుకుంటామని సుప్రీం బెంచ్ న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్ దీపాంకర్ దత్తా, ఉజ్జల్‌భూయాన్‌లు పేర్కొన్నారు. అంతకుముందు శరద్‌పవార్ వర్గం సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో తాత్కాలిక ఉత్తర్వులు జారీచేసింది. ఎన్నికల కమిషన్ ప్రకటించిన నిర్ణయాలనే అనుసరించాలని పార్టీ పేరు, ఎన్నికల గుర్తుకూడా అజిత్‌పవార్ వర్గానికే చెందుతాయని స్పష్టంచేసింది. ఈసారి అజిత్ పవార్ వర్గం కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించిందని, ఓటర్లలో గందరగోళం సృష్టించే కుట్రలు చేస్తోందని ఆరోపిస్తూ పిటిషన్ దాఖలుచేసారు. దీనితో గురువారం బెంచ్ అజిత్‌పవార్ వర్గానికి

## పార్టీగుర్తుపై శరద్ ఎన్సీపీకి షాక్

స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. ఎట్టిపరిస్థితుల్లోను అలజడి, గందరగోళం సృష్టించే పరిస్థితి తీసుకురావద్దని ఆదేశించింది.

ఇందుకోసం ప్రత్యే కించి మరో అండర్‌టేకింగ్ దాఖలు చేయాలని, కోర్టు మార్గదర్శకాలను ఎట్టి పరిస్థితుల్లోను ఉల్లం ఘించబోమని లిఖితపూర్వకంగా స్పష్టంచేయాలని, మా ఆదేశాలను పాటిస్తామని స్పష్టంగా పొందుపరచాలని సుప్రీంబెంచ్ ఆదేశించింది. అలాకాని పక్షంలో సుమోటోగానే కోర్టుధిక్కార చర్యలుచేపట్టాల్సి ఉంటుందని హెచ్చరించింది. అలాగే శరద్‌పవార్ వర్గానికి కూడా ఈ ఉత్తర్వులు షాకిచ్చాయి. పార్టీ గుర్తు, పేరు కూడా అజిత్‌పవార్ వర్గానికే కొనసాగుతాయని ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని ఆదేశించింది. మార్చి 19, ఏప్రిల్ 24తేదీల్లో ఇచ్చిన సూచనల మేరకు అఫిడవిట్ దాఖలుచేయాలని అజిత్ పవార్ వర్గాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. తమ ఆదేశాలకు కట్టుబడి ఉండకపోతే సుమోటోగా ధికార చర్యలు ప్రారంభం అవుతాయని, శరద్‌పవార్ వర్గానికి నష్టం కలిగించకుండా వ్యవహరించాలని స్పష్టంచేసింది.

# బిజెపి మాజీ ఎమ్మెల్యే సత్కర్‌కౌర్‌పై బహిష్కరణ వేటు

## డ్రగ్స్ కేసులో అరెస్టు

**చండీగఢ్, అక్టోబరు 24:** బిజెపి నాయకురాలి వద్ద డ్రగ్స్ లభించడంతో పోలీసులు అరెస్టు ఆమెను అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీ అధిష్ఠానం ఆమెపై చర్యలు చేపట్టింది. మాజీ ఎమ్మెల్యే అయిన ఆమెను ఆరేళ్లపాటు బిజెపి నుంచి బహిష్కరించింది.

బిజెపి నాయకురాలు సత్కర్‌కౌర్, ఆమె బంధువు జస్కీరత్‌సింగ్ బుధవారం హెరాయిన్ తరలిస్తుండగా మోహాలీ లోని ఖరార్‌లో పోలీసులు అరెస్టు చేశారు. వారిద్దరి నుంచి 128 గ్రాముల హెరాయిన్ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు అధికారి తెలిపారు.

కాగా, డ్రగ్స్ కేసులో సత్కర్‌కౌర్‌ను పోలీసులు అరెస్టు చేయడంపై బిజెపి స్పందించింది. మాజీ ఎమ్మెల్యే అయిన ఆమెను ఆరేళ్లపాటు పార్టీ నుంచి తొలగించింది. పంజాబ్ బిజెపి అధ్యక్షుడు సునీల్ జాఖర్ ఆదేశాల మేరు సత్కర్‌కౌర్‌ను పార్టీ నుంచి బహిష్కరించినట్లు ఆ రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి అనిల్ సరిన్ తెలిపారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు.

# రూ: 2 వేల కోట్లతో పోలవరంలో నౌకాదళ ఆయుధగారం ప్రాజెక్ట్ ఏర్పాటు

## ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి.

బుట్టాయిగూడెం, ప్రభాతవార్త :పోలవరంలో రూ. 2 వేల కోట్లతో నౌకాదళ ఆయుధగారం ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు కేంద్రం సుముఖంగా ఉందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. పోలవరం నియోజకవర్గం పరిధిలోని బుట్టాయిగూడెం ఏకలవ్య మోడ్రన్ రెసిడెన్షియల్ స్కూలును ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులుతో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బుధవారం సందర్శించారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి విద్యా బోధన, వసతి సౌకర్యాల గురించి ఆరా తీశారు. ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి పాఠశాలలోని సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీ మహేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ నేవీ ప్రాజెక్టుకు సంబంధించి ప్రస్తుతం స్థల పరిశీలన జరుగుతుందని త్వరలోనే కార్యరూపం దాల్చుతుందని తెలిపారు. ప్రాజెక్ట్ ఏర్పాటుకు ఈ ప్రాంత ప్రజలు సహకరించాలని ఎంపీ మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటు చేయడం ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని, తద్వారా ఈ ప్రాంతం తో పాటు యువత అభివృద్ధి చెందడానికి దోహదం చేస్తుందని ఎంపీ మహేష్ కుమార్ పేర్కొన్నారు. తాను ఎంపీగా గెలిచిన తర్వాత రైతులు, యువత, మహిళలు, ఈ మూడు అంశాలపై దృష్టి సారించినట్లు తెలిపారు. పామాయిల్ రైతులకు ఇప్పటికే రూ. 17 వేలు గిట్టుబాటు ధర కల్పించామని, కోకో, ఆక్వా రైతులకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని ఇటీవల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడిని కలిసి వినతి పత్రాలు అందజేసినట్లు ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. అలాగే ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో జాతీయ రహదాలకు సంబంధించిన నాలుగు సమస్యలు పరిష్కరించాలని నేషనల్ హైవే ఆఫ్ అథారిటీ చైర్మన్ కు ఇటీవల కలిసి విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించారని ఎంపీ వెల్లడించారు. తాను ఎంపీగా బాధ్యతలు



చేపట్టిన నాలుగు నెలల కాలంలో ప్రజలు హర్షించేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఏలూరు పార్లమెంట్ పరిధిలోని సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించడానికి తన వంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# పంట భీమా పధకానికి

## రైతుల పేర్లు నమోదు వేగవంతం చేయాలి : కలెక్టర్ నాగరాణి

భీమవరం అక్టోబర్ 24 ప్రభాతవార్త :పంటల బీమా పథకానికి రైతుల పేర్ల నమోదు ప్రక్రియ వేగంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. గురువారం పంటల బీమా పథకం అమలు తీరుపై వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ బుడితి రాజశేఖర్ అన్ని జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ శాఖ జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో రాష్ట్ర సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి కలెక్టర్ చదలవాడ నాగరాణి, వ్యవసాయ శాఖ అధికారులు హాజరయ్యారు. సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులతో మాట్లాడుతూ పంటల బీమా పథకానికి రైతులే ప్రీమియం చెల్లించాలని తెలిపారు. ఈ విషయంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. డిసెంబర్ 15వ తేదీ నాటికి పంటల బీమా నమోదు ప్రక్రియ ముగించాలన్నారు. సి.ఎస్.సి సెంటరు లేదా సచివాలయాలకు వచ్చి రైతులు తమ ప్రీమియాన్ని చెల్లించవచ్చున్నారు. సిసిఆర్సి కార్డుదారులకు లబ్ది చేకూర్చడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రైతులకు అవగాహన



కల్పించడంలో నిర్లిప్తత ఉండరాదన్నారు. ప్రచార కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలలో టాటా సంస్థ సహకారం ఉంటుందన్నారు. పంటల బీమా పథకానికి రైతులు స్వచ్ఛందంగా వచ్చి ప్రీమియం నగదు చెల్లించవచ్చన్నారు. మండలం, గ్రామస్థాయిలో వారానికి ఒకసారి సమావేశాలు నిర్వహించాలని పలు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, ఏడిఏలు, ఉద్యానవనశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక విధానంకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

## - ముసునూరు మండలం వలసపల్లిలో ఇసుక రీచ్ ను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి..

ప్రభాతవార్త ఏలూరు ప్రజలకు పారదర్శకంగా ఎటువంటి అబ్బందులు లేకుండా ఉచిత ఇసుక సరఫరాకు నిర్దేశించిన ఉచిత ఇసుక పాలసీకి ప్రభుత్వం కట్టుబడివుందని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి స్పష్టం చేశారు. గురువారం ముసునూరు మండలం వలసపల్లి, యల్లాపురం లలో ఉచిత ఇసుక రీచ్ లను ఆయన ప్రారంభించారు. తొలుత రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధికి నూజివీడు ఆర్డిఓ యం. వాణి పూలమొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు ఐదేళ్లపాటు ఇసుకను ఇష్టారాజ్యంగా త్రవ్వేశారని, అంతటితో ఆగకుండా ఇసుక ధరలు పెంచి ప్రజలు, నిర్మాణదారులపై భారంమోపారన్నారు. అయితే ప్రజలకు ఇసుక కొనుగోలు బారం కాకూడదని, నిర్మాణ రంగానికి ఊతం ఇవ్వాలన్న ఆలోచనతో ఎన్నికల ముందు ఇచ్చిన హామీమేరకు కూటమి ప్రభుత్వం రాగానే ఉచిత ఇసుక విధానాన్ని తీసుకువచ్చామన్నారు. అయితే జూలై మాసం నుంచి అధిక వర్షాలు , వరదలు మూలంగా రాష్ట్రంలో నదులన్నీ జలకళతో నిండిపోయాయన్నారు. దాంతో ఇసుక తీయడానికి ఆటంకాలు ఏర్పడి, కొంత అందుబాటులోకి రాకపోవడం జరిగిందన్నారు. ఇలా రకరకాల ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ఇప్పుడున్న రీచ్ లతోపాటు రాష్ట్రంలో మరో 108 కొత్త రీచ్ లకు ప్రభుత్వం అనుమతిచ్చిందన్నారు. తద్వారా ఇసుక సరఫరా పెంచడానికి అవకాశం ఉంటుందన్నారు. అంతేకాకుండా ఇసుక లభ్యతను మెరుగుపరచడానికి అక్రమ రవాణా నిరోధించి నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించేందుకు ఉచిత ఇసుక విధానంలో ప్రభుత్వం మరిన్ని సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. సీనరేజ్, డి.ఎం.ఎఫ్. మెరిట్ ఫీజులకు మినహాయింపు ఇస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. దీనివలన టన్నుకు రూ. 88/-లు చెల్లించవలసివుండేదని దీనిని రద్దుచేయడం మూలంగా రూ. 265 కోట్లు ప్రభుత్వంపై భారమైనప్పటికీ రద్దుచేయడం జరిగిందన్నారు. ప్రజలు ఎవరైనా తమ గృహనిర్మాణాలకు అవసరమైన ఇసుకను సొంతంగా లోడింగ్ కోసం లేబరు,ట్రాక్టర్లు వినియోగించుకొని ఇసుకను తీసుకువెళ్లేందుకు ప్రభుత్వానికి అభ్యంతరం లేదన్నారు. అయితే స్థానికంగా ఎప్పటినుంచో ఇసుక లోడింగ్ పై జీవనోపాధి చేసుకుంటున్న కార్మికులు లోడింగ్ చార్జీల



కోసం రూ. 400/-లు కోరడం జరిగిందని ఈ పనులపై ఆధారపడి ఉన్నారుకాబట్టి, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ స్థాయిలో కార్మికులకు లోడింగ్ చార్జి ఎంతమేర తగ్గించకలిగే పరిస్థితివుందో పరిశీలించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ట్రాక్టర్లు రవాణాచార్జి ఎక్కువ వసూలు చేస్తున్నారని తమ దృష్టికి రావడం జరిగిందన్నారు. దీనిపై గ్రామ దూరాన్నిబట్టి సబబు అయిన ధర వసూలు చేయాలని ఇష్టారాజ్యంగా వసూలు చేసేందుకు వీలులేదని ఆయన స్పష్టం చేశారు. దీనిపై ట్రాక్టర్ల యజమానులు సమావేశమై ధర నిర్ణయించి వివరాలను సబ్ కలెక్టర్ కు అందజేస్తే వారు ఉప రవాణా కమీషనరు వారి పరిశీలనకు పంపడం జరుగుతుందన్నారు.

# పోలియోని జయించాం

## - ప్రజల సహకారంతో పూర్తిగా పోలియోని దూరం చేస్తాం
## - పోలియో ర్యాలీ ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ

తణుకు (ప్రభాతవార్త) : పోలియోని దాదాపు జయించామని తణుకు ఎమ్మెల్యే ఎంఎల్ఏ రాధాకృష్ణ అన్నారు. తల్లుల సహకారం ఉంటే పోలియోను పూర్తిగా దూరం చేయవచ్చునని ఆరిమిల్లి పేర్కొన్నారు. ప్రపంచ పోలియో దినోత్సవం సందర్భంగా బుధవారం తణుకు పట్టణంలో స్థానిక రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ చిట్టూరి ఇంద్రయ్య మెమోరియల్ (ఆర్ట్స్) ప్రభుత్వ కళాశాల నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు ఏర్పాటు చేసిన పోలియో అవగాహన ర్యాలీ కార్యక్రమం లో తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొని ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ పోలియో నివారణ అవగాహన ర్యాలీ నిర్వహించడం చాలా సంతోషకరమని అన్నారు, అధ్యక్షులు మస్తాన్ రావు, గమిని రాంబాబు తదితరులను అభినందించారు. ముఖ్యంగా పోలియో రహిత సమాజాన్ని ఏర్పరచడానికి గత అనేక సంవత్సరాలుగా పోలియో నివారణకు అన్ని ప్రభుత్వాలతో పాటు కొన్ని స్వచ్ఛంద సంస్థలు కృషి చేస్తున్నాయని అన్నారు. పోలియో వ్యాక్సినేషన్ కనుగొనడానికి బృందంగా ఏర్పడి ఆ బృందానికి నాయకత్వం వహించినటువంటి డాక్టర్ జాన్సన్ సాల్క్ జయంతి సందర్భంగా అక్టోబర్ 24న పోలియో డే జరుపుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. రోటరీ క్లబ్ పోలియో నివారణ



అవగాహన నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ పోలియో వ్యాక్సినేషన్ గాని నివారణ గాని 122 దేశాలుగా ప్రతి సంవత్సరం 40 వేల కోట్లు రూపాయలు ఈ రోటరీ క్లబ్ ద్వారా వెచ్చించిందని అన్నారు. ఈ విధంగా పోలియో నివారణ కొరకు రెండు పోలియో చుక్కలు వేసి పసిపిల్లల భవిష్యత్తును కాపాడాలని, రోటరీ క్లబ్ అవగాహన పోలియో నివారణ రహిత సమాజంగా భారతదేశం తీర్చి దిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నాయకులు రోటరీ క్లబ్ సభ్యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ కు అనూహ్యస్పందన - రికార్డు స్థాయిలో అర్జీదారులు

## - కొన్ని సమస్యలు అక్కడికక్కడే పరిష్కారించిన ఎమ్మెల్యే ఆరిమిల్లి



తణుకు ( ప్రభాత వార్త): ప్రజా దర్బార్ ప్రజల సమస్యలను తీర్చే ప్రత్యక్ష వేదికని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. గురువారం తణుకు మున్సిపల్ ఆఫీసు ప్రాంగణంలో ఎమ్మెల్యే ఆరిమిల్లి ఆద్వర్యంలో నిర్వహించిన ప్రజల సమస్యాల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంచనాన్ని మించి అర్జీదారులు తమ సమస్యలను శాసన సభ్యులకు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఆరిమిల్లి రాధాకృష్ణ గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, భారత ప్రధాని మోడీ సహకారంతో ఈ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ముందుకు వెళుతున్నదని అన్నారు. గత ఐదు సంవత్సరంలో జగన్ ప్రభుత్వం లో అందరూ కూడా ఎన్నో సమస్యలను అనుభవించారన్నారు. జగన్ ప్రభుత్వం అసమర్ధత పాలన వలన ప్రజలు అనేక మోసాలకు గురై, భూ ఆక్రమణలకు గురై ప్రభుత్వ సంక్షేమంతో పాటు అనేక విధాలుగా ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అటువంటి బాధితులుగా ఉన్న ప్రజల సమస్యలు తెలుసుకుని వారికి తక్షణమే పరిష్కారం మార్గంగా ఈ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నడూ లేని విధంగా ఈ ప్రజా దర్బార్ కార్యక్రమం తణుకు నియోజకవర్గ ప్రజల సమస్యలు తెలుసుకునే విధంగా ఈ కూటమి ప్రభుత్వం చేపట్టినది అని అన్నారు. ఈ ప్రజా దర్బారులో వచ్చిన ప్రజల సమస్యలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి వారికి న్యాయం చేయాలని



సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చినారు. మరలా వచ్చే సంవత్సరంలో ఈ ప్రజా దర్బార్ నిర్వహించి గత ప్రజా దర్బార్ లో వారి సమస్యలకు ఎటువంటి పరిష్కారం చూపించారని ప్రతి అర్జీ దారికి జవాబుదారితనంగా ఉండే విధంగా ఉండాలని అన్నారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమానికి 300 అర్జీలు వచ్చినవి. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నాయకులు ప్రభుత్వ అధికారులు మున్సిపల్ కమీషనర్ టీ రామ్ కుమార్, సిబ్బంది ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజా రక్షణలో పోలీసులకు పౌరులు సహకరించాలి .. సిఐ కాళీ చరణ్

భీమవరం అక్టోబర్ 24 ప్రభాతవార్త :ప్రజా రక్షణలో పోలీసులకు ప్రతి పౌరుడు సహకరించాలని రెండో పట్టణ సిఐ కాళీ చరణ్ అన్నారు. ఆర్ఆర్ డిఎస్ డిగ్రీ కళాశాలలో శ్రీవిజ్ఞానవేదిక, జిల్లా పోలీసు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఐ కాళీ చరణ్ మాట్లాడుతూ నేరాలు జరిగినప్పుడు చూసినవారు నిర్భయంగా పోలీసులకు చెప్పినప్పుడు నేరస్తులను అదుపులోనికి తీసుకోవచ్చునని, ఎవరికి వారు మనకెందుకులే అనుకుంటే నేరాలు అదుపులోకి రావని, ప్రజా క్షేమం కోసం పోలీసులు నిబంధనలు ప్రవేశపెడతారని అన్నారు. నిబంధనలను పాటించకపోతే చర్యలు తప్పవని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా వికెజె ప్రసూన మాట్లాడుతూ ప్రజా రక్షణలో పోలీసులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ




పోలీసు వ్యవస్థ - విది విధానాలపై 36 మంది విద్యార్థులకు పోటీలను నిర్వహించామని, గెలుపొందిన వారికి ముగింపు రోజున బహుమతులను అందజేస్తామని తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డా కే శ్రీనివాస్, పీ అమూల్య రావు, కొండ్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చర్చలు సఫలం, నిరసనలు విరమణ

జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త : ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్( ఏఐటీయూసీ,) ఆధ్వర్యంలో ఐదు రోజులుగా చేపడుతున్న నిరసన కార్యక్రమాలను గురువారం విరమించారు. గురువారం హాస్పిటల్ పారిశుద్ధ్య కార్మిక సంఘం ఏఐటియుసి నాయకులకు ఫస్ట్ ఆబ్జెక్ట్ ఏజెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన కాంట్రాక్టర్ మధ్య జరిగిన చర్చలు సఫలం కావడంతో కార్మికులు నిరసన విరమిచ్చారు. పెండింగ్ జీతాలు చెల్లించాలని, పిఎఫ్ ఈఎస్ఐ ల కొరకు కార్మికుల వేతనాలు నుండి కట్ చేసుకున్న డబ్బులు పీఎఫ్ ఖాతాలో జమ చేయాలని , నెలక 26,000 రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గత ఐదు రోజులుగా పారిశుధ్య కార్మికుల నిరసనలు చేపడుతున్న విషయం విధితమే. గురువారం ఏఐటియుసి నాయకులకు , కాంట్రాక్టు మధ్య జరిగిన చర్చల్లో ఈనెల 30వ తేదీలోపు రెండు నెలల పెండింగ్ వేతనాలు కార్మికులకు చెల్లిస్తామని, మిగతా పెండింగ్ వేతనాలు నవంబర్ 18వ తేదీ లోపు పూర్తిస్థాయిలో చెల్లిస్తామని , కార్మికుల నుండి పిఎఫ్ కొరకు వేతనాలు నుండి కట్ చేసిన డబ్బులను పిఎఫ్ ఖాతాకు జమ చేస్తామని లిఖిత పూర్వక హామీ ఇవ్వడంతో నిరసనల కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా వేసినట్లు కార్మిక సంఘ నాయకులు జంపన వెంకటరమణ రాజు, కుంచే వసంతరావు , తెలిపారు. ఈ కార్యక్రమంలో ద్వారకా తిరుమల మండల సిపిఐ కార్యదర్శి గొలిమే బాలయేసు , హాస్పిటల్ పారిశుద్ధ్య కార్మికుల సూపర్ వైజర్స్ వేముల రాజు,



బూరుగు సంజీవ్, ఏరియా హాస్పిటల్ పారిశుద్ధ్య కార్మికుల సంఘం (ఏఐటియుసి) నాయకులు తోట దయామని, అల్లాది జ్యోష్న, గంగుల మేరీ,చంద్రకళ,ప్రభావతి ,శ్రీను వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## ఏలూరు రోడ్డులో చెత్తకు ఎట్టకేలకు మోక్షం

### - ఎమ్మెల్యే చొరవతో వేరే ప్రాంతానికి చెత్త తరలింపు

కైకలూరు అక్టోబర్ 24(ప్రభాతవార్త ): నియోజకవర్గ కేంద్రమైన కైకలూరు పట్టణంలోని కైకలూరు-ఏలూరు రోడ్డులో గల చెత్తకు ఎట్టకేలకు మోక్షం లభించింది. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా చెత్తను రోడ్డు ప్రక్కన వేయటంతో వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. . కైకలూరు లోని జగనన్న గ్రీన్ విలేజి కాలనీ వద్ద రోడ్డు వెంబడి దట్టమైన పొగ అరకిలో మీటర్ వరకు వ్యాపించి ఉండేది. ఈ ప్రాంతం దాటాలంటే ఊపిరి అందదు. ఎదుటి వాహనం కనిపించదు దీనితో ప్రమాదాలు బారిన పడే పరిస్థితి నెలకొంది. ఈ విషయంపై శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ స్పందించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చెత్తను మరొక ప్రదేశంలో డంపింగ్ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అధికారులు స్పందిస్తూ చెత్తను వేరే ప్రాంతానికి తరలిస్తున్న కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి పాలకుల నిర్లక్ష్యం కారణంగా కైకలూరు



ప్రధాన మార్గంలోనే చెత్త దర్శనమిచ్చి అనేక విమర్శలకు తావిస్తుందని ప్రస్తుతం కైకలూరు స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దేందుకే అందరి సహకారం కావాలని శాసనసభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ యాదవ యువజన రాష్ట్ర అధ్యక్షులు బురు బోయిన శ్రీనివాస్, మరియు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అయోడిన్ ఉప్పు వాడకం పై అవగాహనా కార్యక్రమం .

అత్తిలి - అక్టోబర్ 24 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలం తిరుపతిపురం శివారు శివపురం లో అయోడిన్ ఉప్పు వాడకంపై గర్భిణీలు , బాలింతలకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. అయోడిన్ ఉప్పు వల్ల బుద్ధి మాంద్యం హైపోథయోరాయిడ్ వంటి సమస్యలను నివారించవచ్చని ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు ఎం . శ్రీదేవి అన్నారు. గర్భిణీలు , పాలు ఇచ్చే తల్లులు తప్పనిసరిగా ఐయోడిన్ తీసుకోవాలని కోరారు. ఆహార పదార్థాలను వండినతరువాత దించే సమయంలో ఉప్పు వాడాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త పి . మాధవి తదితరులు పాల్గొన్నారు.





నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ నరసాపురం పట్టణం లోని 1వ వార్డులో ఉన్న అయ్యప్ప స్వామిని దర్శించుకుని అనంతరం స్వాములకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి వెంకటేశ్వరరావు వలవల నాని నిప్పులేటి తారకరామారావు వాతాడి కనకరాజు బెల్లంకొండ ఎర్రి నాయుడు వట్టిప్రోలు సతీష్ బల్ల హనుమంత్ మరియు నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.
ప్రభాతవార్త నరసాపురం

## నిత్య అన్నదాన ట్రస్ట్ కు ఒక లక్ష విరాళం



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయ నిత్య అన్నదాన ట్రస్ట్ కు విరాళం సమర్పించిన భక్తులు హైదరాబాద్ నగరానికి చెందిన కంచర్ల జానకిమంగారావు గురువారం ఉదయం స్వామి అమ్మవార్లను దర్శించుకుని తమ పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం శ్రీ వకుళమాత నిత్య అన్నదాన సదనము నంద జి జానకి రామయ్య పేరున నిత్య అన్నదాన పథకానికి రూ1 లక్ష 116లు విరాళాన్ని అందించారు. ఏ ఈ ఓ నటరాజ్ దాత కు అన్నదానం బాగుండును శ్రీవారి ప్రసాదాలను అందించి దాతను అభినందించారు.

# విద్యుత్ నిలుపుదల

ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం 33/11 కెవి పుష్కర ఘాట్ విద్యుత్ ఉప కేంద్రము పై ఉన్న 11 కేవీ ఫీడర్స్ పీచుపాలెం ,మున్సిపల్ కాంప్లెక్స్ & వలందరరేవు ఫీడర్ కి మెయింటెనెన్స్ కొరకు ది. 25 -10-2024 శుక్రవారం ఉదయం 8 గంటల నుండి 13:00 గంటల వరకు నరసాపురం మెయిన్ రోడ్డు వైన్ కాలేజీ ,పాత బజార్ ,పార్క్ రోడ్డు శరదా థియేటర్ ,చర్చి రోడ్డు, పంజా సెంటర్ ,మిషన్ హై స్కూల్ రోడ్డు , ఎన్టీఆర్ కాలనీ ,కొత్త కాలనీ ,పీచపాలెం చల్లాలమ్మ గుడి వరకు ఉన్న ఏరియాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఈ.ఈ) కె.మధు కుమార్ తెలిపారు వినియోగదారులు సహకరించాలనిహొతెలియజేసియున్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

కైకలూరు అక్టోబర్ 24 (ప్రభాతవార్త): కైకలూరు వైవిఎన్ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో ఓటర్ నమోదు అవగాహన కార్యక్రమంలో జరిగిందని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కేంద్ర డి ఉదయ ప్రకాష్ తెలియపరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కైకలూరు ఎమ్మార్వో మాట్లాడుతూ భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అని ఆ ప్రజాస్వామ్య దేశం విజయవంతం అవ్వాలంటే 18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరు కూడా ఓటర్గా నమోదు కావాలని నమోదు చేసుకోవటమే కాకుండా ఎలక్షన్స్ వచ్చినప్పుడు ప్రతి ఒక్కరు కూడా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ విజయకుమార్ ఓటు హక్కు యొక్క ఆవశ్యకత, ఓటర్గా నమోదు చేసుకోవాల్సిన బాధ్యత యువత పైన ఉందన్నారు.

## 100 ఎకరాల వివాదానికి పెద్దల ఒప్పందంతో తెరదించాలి

### మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విట్టల్ రావు

కైకలూరు అక్టోబర్ 24 ప్రభాతవార్త :గత వారం రోజులుగా జరుగుతున్న 100 ఎకరాల చేపల చెరువు వివాదం పెద్దల ఒప్పందంతో ఒక అంగీకారానికి వచ్చి తెరదించాలని మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం కైకలూరు ట్రావెలర్స్ బంగ్లా నందు చేపల చెరువు రైతులతో కలిసి కమ్మిలి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 ఎకరాల వివాదంలో ఎన్డీఏ కూటమి నాయకుల ప్రస్తావన వచ్చింది కాబట్టి తాను స్పందించాల్సి వచ్చిందన్నారు. గతంలో ఒకరికి అయిన అగ్రిమెంట్ ని అడ్డుకొని పది సంవత్సరాల లీజు రాయించుకోలేదా అని ప్రశ్నించారు. ప్రస్తుతం లీజు కాలం 2 లేదా 3 సంవత్సరాలు జరుగుతుందని, పది



సంవత్సరాలు ఎక్కడా లేదన్నారు. పార్టీలకు సంబంధం లేకుండా రైతులు, లీజు దారులు ఒక వేదిక మీదకు వచ్చి పెద్దల ఒప్పందంతో సమస్య పరిష్కరించుకోవాలన్నారు. సమావేశంలో రైతులు పంజా ఏసు, మైగాపుల రామాంజనేయులు, వెంకటరత్నంలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెనుమంట్ర, అక్టోబర్-24, ప్రభాతవార్త: పెనుమంట్ర మండల పరిధిలో అన్ని గ్రామములకు ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 13:00 గంటల వరకు చెట్టు కొమ్మలు తొలగించడం కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని విద్యుత్ శాఖ నరసాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె మధు కుమార్ గురువారం తెలిపారు. కావున వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

## ఉపాధి పనులు పై గ్రామ సభ



పెనుమంట్ర-ప్రభాతవార్త :మండలంలో నెలమూరు గ్రామంలో రానున్న సంవత్సరానికి గాను ఉపాధి పనులు గుర్తింపు పై గ్రామసభ గురువారం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కుచ్చర్లపాటి మంగతాయారు మాట్లాడుతూ రానున్న సంవత్సరానికి గాను ఉపాధి పనులు గుర్తించేందుకు గ్రామ సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ గ్రామసభ ద్వారా గ్రామంలో చేపట్టి వలసిన పనులు గుర్తింపు పై కూలీల నుండి పనులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కూలీలందరూ ఉపాధి హామీ పనులు చేసి జీవనోపాధి మెరుగుపరుచుకోవాలని కోరారు. అంతేకాకుండా రాబోయే సంవత్సరానికి గాను పనులను గ్రామ సభలో తీర్మానం చేసి ఆమోదించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ మండల టెక్నికల్ అసిస్టెంట్ బాపూజీ, పంచాయతీ సెక్రెటరీ సుబ్రమణ్యం, జనసేన పార్టీ పెనుమంట్ర మండల అధ్యక్షులు కోయ వెంకట కార్తీక్, టిడిపి గ్రామ అధ్యక్షులు నాగరాజు రామ్మోహన్రాజ్, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు నాగరాజు అప్పల నరసింహరాజు, టిడిపి గ్రామ కార్యదర్శి కొండేటి నాగరాజు, రాబిన్, పంచాయతీ వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ డ్వాక్రా మహిళలు,అంగన్వాడి కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## లోపాలను సరి చేయించుకోండి
## - తహసిల్దార్ ప్రశాంతి



చిత్తపూరు( చాట్రాయి), అక్టోబరు 24, ప్రభాతవార్త : రీ సర్వేలో అనేక లోపాలు జరిగాయని వాటన్నిటిని సరిచేసుకునేందుకే ప్రభుత్వం గ్రామ సభలకు శ్రీకారం చుట్టిందని తహసిల్దార్ డి ప్రశాంతి చెప్పారు. మండలంలోని చిత్తపూరు గ్రామంలో రీ సర్వే గ్రామసభను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రీ సర్వే పటిష్టంగా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని మండలంలో మొదటి విడత జరిగిన గ్రామాలలో రీ సర్వే మల్ల నష్టపోయిన రైతులు వివరాలు తెలుసుకునేందుకే గ్రామాలకు వచ్చి సభలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్లు లక్ష్మీనారాయణ,ప్రేమ్ కుమార్, చిత్తూరు మాజీ సర్పంచులు దామెర చిట్టిబాబు, రామదాసు తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే గ్రామసభలు



పోదూరు, అక్టోబర్ 24,ప్రభాత వార్త : పోదూరు మండలం వేడంగి, వేడంగి పాలెం గ్రామాల్లో రీ సర్వే పై వరకు రైతులందరితో గ్రామసభ ఏర్పాటు చేసినట్లు స్థానిక తాసిల్దార్ మౌలానా అబ్దుల్ పాజిల్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన సర్వే జరిగినప్పుడు సర్వే నెంబర్లు, పరిమితము, తప్పుగా పేర్లు నమోదులో మొదలగు సర్వే సమస్యలను పరిశీలించి సరి చేయుటకు గాను దరఖాస్తులను స్వీకరించినట్టు తెలిపారు. ఈ రెండు గ్రామాలలో 102 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం టీడీపీ అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, ఆర్ ఐ కందుల రాంబాబు,కూటమి నాయకులు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## గోతులో పడిన వ్యక్తి మృతి

పోదూరు(పెనుగొండ ), అక్టోబర్ 24,ప్రభాత వార్త : ఓ మోటార్ సైకిలిస్ట్ గోతులో పడి మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. పెనుగొండ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం వీరవాసరం మండలం, వడ్డిగూడెం గ్రామానికి చెందిన సైదు ప్రదీప్ కుమార్ (30) ఈ 23వ తేదీన కిర్లంపూడి మండలం ఎస్.తిమ్మాపురంలో ఉంటున్న తన అన్నయ్య కు అనారోగ్యంగా ఉన్నదని వెళ్లి, మోటార్ సైకిల్ పై తిరిగి వస్తుండగా మండలంలో దొంగరావిపాలెం కూరగాయల మార్కెట్ దగ్గర లో కి వచ్చేసరికి ప్రదీప్ కుమార్ గోతిలో పడి కింద పడిపోయాడు. దీంతో తలకు బలమైన గాయం తగలడం వలన, బాగా రక్తస్రావం జరిగి అక్కడికి అక్కడే మృతి చెందినాడు. మృతుడకు కుమారుడు ఒక కూతురు సంతానం ఉన్నారు. పెనుగొండ ఎస్సై కె.గంగాధర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆధార్ కేంద్రాలను తనిఖీ చేసిన ఎంపిడిఒ .



అత్తిలి - అక్టోబర్ 24 ( ప్రభాత వార్త ):అత్తిలి మండలం వరిగేడు,కొమ్మర, అత్తిలి, పాలూరు, ఈడూరు గ్రామాలలో ఆధార్ స్పెషల్ క్యాంపు లు నిర్వహించారు. ఈ క్యాంపులను, పలు సచివాలయాలను, కొమ్మర జడ్పీ హై స్కూల్ నందు మధ్యాహ్న భోజన పథకాన్ని పర్యవేక్షంచిన ఎంపీడీఓ పి.శామ్యూల్ పర్యవేక్షించారు. మండల విస్తరణ అధికారి ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ చాట్రాయి మండల అధ్యక్షుడిగా కృష్ణారావు



చాట్రాయి, అక్టోబర్ 24, ప్రభాతవార్త చాట్రాయి మండల యూటీఎఫ్ అధ్యక్షుడిగా కే కృష్ణారావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి అనురాధ చెప్పారు. యుటిఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నికలు సి గుడిపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులుగా వచ్చిన జిల్లా కార్యదర్శి. బి అనురాధ మాట్లాడుతూ ఎన్నికైన నూతన కార్యవర్గం సంఘ నియమ నిబంధనలకు లోబడి పనిచేయాలని, మండలంలో యుటిఎఫ్ అభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు. రాబోయే సంవత్సరంలో జనవరి మాసంలో కాకినాడ లో జరిగే యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆమె కోరారు. అనంతరం జిల్లా ఆడిట్ సభ్యుడు కె గాంగేయుదు సంవత్సరిక ఆర్థిక తనిఖీ నిర్వహించారు. ఏలూరు జిల్లా కార్యదర్శి పంతగాని వీరకోటి మాట్లాడుతూ జిల్లా శాఖ సహకారంతో చాట్రాయి మండలంలో అనేక ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించటం జరిగిందని చెప్పారు. సకాలంలో డిఏలు ఇవ్వాలని, పిఆర్సి ఇవ్వాలని లేని పక్షంలో అయ్యారు ఇవ్వాలని కోరారు. మండల ప్రధాన కార్యదర్శిగా రఘు ఎన్నిక కాగా గౌరవాధ్యక్షులుగారు జరపలా చంటి సహాధ్యక్షులు వాణి మాధవి, జి వెంకట్రావు, కోశాధికారిగా జి సత్యనారాయణ రెడ్డి కార్యదర్శులుగా వి .హారీష్,స్వర్ణ కుమారి,బి.వెంకటేశ్వరరావు,జిల్లా కౌన్సిలర్లుగా పెద రమేష్ ఎన్నికైనట్లు తెలియజేశారు.

## ఉపాధి పనులు గుర్తింపు పై గ్రామసభ




పోదూరు(పెనుగొండ ), అక్టోబర్ 24,ప్రభాత వార్త : మండల కేంద్రం పెనుగొండ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ నక్కా శ్యామలా సోనీ శాస్త్రి అధ్యక్షతన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామ సభ గురువారం జరిగింది. ఈ గ్రామ సభ నందు 2025-26 సంవత్సరమునకు సంబందించి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ ద్వారా గ్రామములో చేయవలసిన సుమారు 75 నూతనముగా గుర్తించిన పనులను తీర్మానించడం జరిగినది. ఈ కార్యక్రమములో పంచాయతీ కార్యదర్శి టి.రత్నాకరరావు, పంచాయతీ జూనియర్ అసిస్టెంట్లు, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణం వ్యతిరేకిస్తూ మహిళలు ఆందోళన



పోదూరు(పెనుగొండ ),అక్టోబర్ 24,ప్రభాతవార్త: జనావాసాల మధ్య మద్యం దుకాణాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం పెనుగొండ గ్రామపంచాయతీ పరిధిలోని మినార్వ థియేటర్ ప్రాంతంలో మహిళలు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు గురువారం ఆందోళనకు దిగారు. పెనుగొండ పంచాయతీలో నివాసాల మధ్య మద్యం దుకాణం ఉండకూడదని తీర్మానం చేసినప్పటికీ లెక్క చేయకుండా కొందరు వ్యక్తులు మద్యం షాపు ఏర్పాటు చేయడం పట్ల మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రమావతి, సత్తమ్మ, భవాని, లక్ష్మీ, జ్యోతి, సింహాచలం, రమణ పాల్గొన్నారు.

## వైభవంగా మద్దిరమ్మ అమ్మవారి జాతర



కాళ్ళ అక్టోబర్ 24 (ప్రభాతవార్త): మండల కేంద్రమైన కాళ్లలో మద్దిరమ్మ అమ్మవారి జాతర వైభవంగా నిర్వహించారు. మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఏడాది రంగ రంగ వైభవంగా నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వివిధ రకాల వాయిద్యాలు, శివుని వేషధారణ అఘోరాల పూజలు నృత్య ప్రదర్శనలు, కేరళ వాయిద్యాలు, అందర్నీ అలరించుకున్నాయ్. డప్పు వాయిద్యాలు గరగ నృత్యాలు, బండి పై మద్దిరమ్మ అమ్మవారి అలంకరణ కన్నులు విందు చేసింది. గ్రామస్థులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు జాతరను తిలకించారు.

## జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు బదిలీ.



భీమవరం అక్టోబర్ 24 ప్రభాతవార్త : పశ్చిమగోదావరి జిల్లా రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న జె.ఉదయభాస్కరరావు ను బదిలీపై నెల్లూరు జిల్లా డిఆర్ఓగా నియమిస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. జె.ఉదయ భాస్కరరావు స్థానంలో ఎం.వెంకటేశ్వర్లు ను పశ్చిమగోదావరి జిల్లా డిఆర్ఓగా నియమిస్తూ ఆ ఉత్తర్వుల్లో పేర్కొనడం జరిగింది.

## వెస్ట్ బెర్రీ విద్యార్థులు వరద బాధితులకు లక్ష విరాళం



భీమవరం అక్టోబర్ 24 ప్రభాత వార్త : గురువారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కలిసి వెస్ట్ బెర్రీ యాజమాన్యం, విద్యార్థులు విజయవాడ వరద బాధితులకు ఒక అక్షరాలు చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు మేము సైతం అంటూ వరద బాధితులకు సహాయం చేయడానికి ముందుగా రావడం ఎంత గొప్ప విషయం అన్నారు. చిన్నతనం నుండే పరోపకారం చేయాలని ఆశయంతో ముందుకు నడుస్తున్న విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందించారు. చెక్కును అందజేసిన సందర్భంలో వెస్ట్ బెర్రీ స్కూల్ డైరెక్టర్ ఎన్.మహేష్ కుమార్, ప్రిన్సిపల్ ఎస్. స్మిత, మిడ్ డే మీల్స్ కోఆర్డినేటర్ కె.కృష్ణారావు, విద్యార్థులు ఉన్నారు.

## డిసెంబర్ 14 న జాతీయ మెగా లోక్ అదాలత్ రాజీ మార్గమే రాజమార్గం
## - 4వ అదనపు జిల్లాజడ్జి డి సత్యవతి



తణుకు రూరల్ ( ప్రభాత వార్త) :డిసెంబర్ 14 వ తేదీ ఉమ్మడి జిల్లాలోని కోర్టులో ఉన్న ప్రతి చోట జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు చైర్మన్ అండ్ 4వ అదనపు జిల్లా జడ్జి డి సత్యవతి తెలిపారు. రాజీమార్గమే రాజమార్గమనే అంశం ప్రధాన ఎజెండాగా పెండింగ్ లో ఉన్న అన్ని రకాల సివిల్ కేసులను, క్రిమినల్ కేసులను సత్వర రాజీ చేసుకొని ఇరువర్గాలు ప్రయోజనం పొందాలని ఆమె సూచించారు. ఈ అదాలత్ రోజు రాజీపడు క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంక్ బకాయి కేసులు, ఎమ్వీఓపీ ఆక్సిడెంట్ కేసులు, కుటుంబ సభ్యులతో తగాదా కేసులు అనగా ఎంసీ మైంటెనెన్స్, డివిసి గృహహింస కేసులు, సివిల్ కేసులు, ప్రామిసరి నోటు బకాయి కేసులు, ప్రి లిటిగేషన్ కేసులు గా టెలిఫోన్ బకాయి కేసులు, బ్యాంక్ బకాయి కేసులు రాజీ చేసుకోవచ్చని, రాజీ యే రాజా మార్గమని, కేసులు జాతీయ లోక్ అదాలత్ లో రాజీ చేసుకొనుట వల్ల విలువైన సమయము, డబ్బు ఆదా అవుతుంది అని చెప్పారు. ప్రతి రోజూ కోర్టులలో ప్రి లోక్ అదాలత్ సిట్టింగ్స్ నిర్వహిస్తున్నారని ఆరోజు కూడా కేసులు రాజీ చేసుకుని అదేరోజు అవార్డు పొందవచ్చని, భార్య భర్తల కేసులలో ప్రతిరోజూ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భార్య భర్తల కు కౌన్సెలింగ్ పర్మనెంట్ లోక్ అదాలత్ జడ్జి, ఏలూరు నుంచి నిర్వహిస్తున్నారని అందులో కూడా కేసులు రాజీ చేసుకోవచ్చని, చిన్న చిన్న తగాదాలను రాజీ చేసుకుని గ్రామాలలో ప్రశాంతంగా జీవించాలని, జాతీయ లోక్ అదాలత్ లో సివిల్ కేసులు రాజీ చేసుకోవడంవల్ల కోర్టుకు కట్టిన కోర్టు ఫీజు తిరిగి తీసుకునే అవకాశం ఉందని ఈ అవకాశం కోర్టులలో కేసులు వున్నవారు సద్వినియోగం చేసుకోవాలని అలాగే జాతీయ లోక్ అదాలత్ ల గురించి తెలియని వారికి తెలియ చెప్పాలని కోరారు.

## హెల్మెట్ మన ప్రాణాలకు రక్షణ హెల్మెట్ పై అవగాహన

ద్వారకా తిరుమల ప్రభాతవార్త: హెల్మెట్ లేకుండా వాహనం నడుపుతున్న ద్విచక్ర వాహన దారులకు జరిమానా విధించి,హెల్మెట్ వల్ల ఉపయోగాలు,వాడక పోతే నష్టాలు గురించి అవగాహన కల్పించిన ఎస్సై సుధీర్, మండలంలోని ఎం నాగులపల్లి అడ్డరోడ్ వద్ద గురువారం సాయంత్రం స్థానిక ఎస్ ఐ తమ సిబ్బందితో కలిసి ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వాహనదారులను ఆపి హెల్మెట్ లేని వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన కల్పించి జరిమానా వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్, సీట్ బెల్ట్, లేకపోతే ఫైన్ లు తీవ్రంగా ఉంటాయని వాహనదారులను హెచ్చరించారు.అలాగే హెల్మెట్ పెట్టుకోకపోతే వెయ్యి ఫైన్, సెల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే రెండు వేల పైన ఉంటుందని ఎస్సై తెలిపారు.

## పుట్టిన ప్రతీ బిడ్డకు పోలియో చుక్కలు



ఏలూరు, ప్రభాతవార్త : పుట్టిన ప్రతీ బిడ్డకు పోలియో చుక్కలు వేసి, ఏ బిడ్డా పోలియో బారిన పడకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో గురువారం పిల్లలకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పోలియో చుక్కలను వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు. ప్రతీ తల్లితండ్రులు వైద్య సిబ్బంది వాక్సిన్ చార్ట్ లో సూచించిన విధంగా తమ పిల్లలకు టీకాలు తప్పనిసరిగా వేయించాలన్నారు. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ పుట్టిన ప్రతీ బిడ్డకు పోలియో చుక్కలు వేయించి పోలియో బారిన పడకుండా చూడాల్సిన ప్రతీ తల్లితండ్రులపై ఉందన్నారు. అంతేకాక వైద్యాధికారులు తెలియజేసిన విధంగా పిల్లలకు నిర్దేశించిన సమయంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించాలన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పోలియో చుక్కలు, వ్యాధి నిరోధక టీకాలు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలోనూ ఉచితంగా వేస్తారని, వ్యాధి నిరోధక టీకాల చార్టు చూపిన విధంగా పిల్లలకు తల్లితండ్రులు తప్పనిసరిగా టీకాలు వేయించాలన్నారు. ఇంచార్జి డీఎంహెచ్ ఓ డా. నాగేశ్వరరావు, జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయాధికారి డా.బి.పాల్ సతీష్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. సిహెచ్. సుధాకర్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఎం. శశిధర్, వైద్య సిబ్బంది ప్రభృతులు పాల్గొన్నారు.

## అయోడిన్ ఉప్పు వాడకం పై అవగాహనా కార్యక్రమం .



అత్తిలి - అక్టోబర్ 24 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలం తిరుపతిపురం శివారు శివపురం లో అయోడిన్ ఉప్పు వాడకంపై గర్భిణీలు , బాలింతలకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. అయోడిన్ ఉప్పు వల్ల బుద్ధి మాంద్యం హైపోథయోరాయిడ్ వంటి సమస్యలను నివారించవచ్చని ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు ఎం . శ్రీదేవి అన్నారు. గర్భిణీలు , పాలు ఇచ్చే తల్లులు తప్పనిసరిగా ఐయోడిన్ తీసుకోవాలని కోరారు. ఆహార పదార్థాలను వండినతరువాత దించే సమయంలో ఉప్పు వాడాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త పి . మాధవి తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటు పట్ల స్వర్ణకారులు హర్షం .



అత్తిలి - అక్టోబర్ 24 ( ప్రభాత వార్త ):రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించినందుకు తణుకు స్వర్ణకార సంఘం వారు కృతజ్ఞతలు తెలిపారు . ఈ సందర్భంగా తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ని మర్యాదపూర్వకంగా కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ,నారా లోకేష్ కి, ఆరిమిల్లి రాధకృష్ణ కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లోతణుకు స్వర్ణకార సంఘ అధ్యక్షులు నాగుమల్లి సాంబ శివ రావు , ప్రధాన కార్యదర్శి కోరుమిల్లి సుబ్బారావు, కోశాధికారి వెండి శ్రీను,కీర్తి శివ ప్రసాద్, ఎస్ లక్ష్మణరావు ,తమిరి శ్రీ ను , అప్పలబత్తుల రాము, కొచ్చెర్ల సాంబ, పొన్నాడ పూర్ణ చెంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు
### - గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



నూజివీడు:అక్టోబరు,24 ( ప్రభాత వార్త ): భక్తుల సౌకర్యార్థం నూజివీడు ఆర్టీసి బస్ స్టాండు నుండి ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం వరకు కొత్త సూపర్ లగ్జరీ బస్ సర్వీస్ ను గురువారం రాత్రి రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన త్రిపురంతకంలో గల త్రిపురంతక దేవీ అమ్మవారు మరియు ఏక శిలా విగ్రహమైన శివలింగం ప్రసిద్ధి చెందిన దేవాలయాలని వాటి దర్శనార్థం నూజివీడు నియోజకవర్గం నుండి అనేక మంది భక్తులు వెళుతుంటారని వారి సౌకర్యార్థం నూజివీడు నుండి నేరుగా 223 కిలో మీటర్ల గల ఎర్రగొండపాలెం ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు ప్రారంభించడం ఆనందదాయకమన్నారు. ఈ సర్వీస్ ను ప్రయాణికులు ,భక్తులు సద్వినియోగ పర్చుకోవాలన్నారు. ప్రతీ రోజు ఉదయం 5:30,గంటలకు నూజివీడు నుండి బయలు దేరి రాత్రి 7 గంటలకు ఎర్రగొండపాలెం చేరుతుందన్నారు. ఈ బస్ నూజివీడు నుండి గుంటూరు, వినుకొండ, మీదుగా ఎర్రగొండపాలెం చేరుతుందని తెలిపారు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నూజివీడు నుండి 8 కొత్త బస్ సర్వీసులు ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు . హైదరాబాద్ కు ఆరు, బెంగుళూరు రెండు బస్సులు మరియు నూజివీడు నుండి విజయవాడ నాన్ స్టాఫ్ ఒకబస్, ఆగిరిపల్లి నుండి హైదరాబాద్ కి ఒక బస్, నూజివీడు నుండి రామనక్క పేట కు ఒక బస్ ను ప్రజల సౌకర్యార్థం ప్రారంభించమన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం ప్రజల అవసరాలకు ప్రజల యొక్క అర్జీ మేరకు మరిన్ని కొత్త బస్ లు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో ఆర్టీసి డిపో మేనేజర్ పవన్ కుమార్ ,పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ,ఆర్టీసి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటు పట్ల స్వర్ణకారులు హర్షం .



అత్తిలి - అక్టోబర్ 24 ( ప్రభాత వార్త ):రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించినందుకు తణుకు స్వర్ణకార సంఘం వారు కృతజ్ఞతలు తెలిపారు . ఈ సందర్భంగా తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ని మర్యాదపూర్వకంగా కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ,నారా లోకేష్ కి, ఆరిమిల్లి రాధకృష్ణ కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లోతణుకు స్వర్ణకార సంఘ అధ్యక్షులు నాగుమల్లి సాంబ శివ రావు , ప్రధాన కార్యదర్శి కోరుమిల్లి సుబ్బారావు, కోశాధికారి వెండి శ్రీను,కీర్తి శివ ప్రసాద్, ఎస్ లక్ష్మణరావు ,తమిరి శ్రీ ను , అప్పలబత్తుల రాము, కొచ్చెర్ల సాంబ, పొన్నాడ పూర్ణ చెంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఆపన్న హస్తం అందిస్తున్న దాతలు.



ఆగిరిపల్లి అక్టోబర్ 24 ప్రభాతవార్త : పుట్టుక తో గానీ, ప్రమాదం లో గానీ శరీర అవయవాలు కోల్పోయిన దివ్యాంగులకు దాతలు ఆర్థిక సహాయం ద్వారా క్రొత్త జీవితం ప్రసాదించడం అభినందనీయమని హీల్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా. కోనేరు సత్య ప్రసాద్ అన్నారు. మండలం లోని తోటపల్లి లో గల హీల్ కృత్రిమ అవయవ కేంద్రం లో కాకర్ల శంకర రావు, వల్లూరి తాతారావు, రాజ్యలక్ష్మి మరియు దోనేపూడి రాధిక ల ఆర్థిక సహాయం తో అత్తిలి కి చెందిన పి. శ్రీనివాసరావు , ఏలూరు కు చెందిన సి.హెచ్. బాబురావు, మచిలీపట్నం కు చెందిన ఎ. ఏసుబాబు, వెన్నుతల కు చెందిన ఎన్. సత్యనారాయణ, కొండపావులూరు కు చెందిన పి. సుశీలమ్మ లకు కృత్రిమ కాళ్ళను గురువారంఅందచేసిన సందర్భముగా అయన మాట్లాడుతూ ఆపదలో వున్నవారిని ఆదరించడం మానవుల కనీస కర్తవ్యం అన్నారు. కృత్రిమ కాళ్ళకు ఆర్థిక సహాయమందించిన దాతలను అయన అభినందించారు. ఈ సందర్భముగా జరిగిన కార్యక్రమములో హీల్ సిఈఓ కూరపాటి అజయ్ కుమార్, హీల్ యూకె ప్రతినిధి జూలీ పిన్నమనేని సిద్దార్ధ మెడికల్ అండ్ సైన్సెస్ కాలేజీ పూర్వపు ప్రిన్సిపాల్ డా.సి. మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పశు గణన పాడి, పంటల అభివృద్దే దేశాభివృద్ధి



నూజివీడు ప్రభాతవార్త:భారత దేశమంతా 21వ పశు గణన అక్టోబర్ 25 నుంచి 2025 ఫిబ్రవరి 28 తేదీ వరకు జరుగుతుందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఈ పశు గణనకు సంబంధించిన గోడపత్రాలు, బ్రోచర్లు, స్టిక్కర్లు, సూచన పుస్తకాలను రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి గురువారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు గణనలో భాగంగా గణన ప్రక్రియ పూర్తయినట్లు చిహ్నంగా ప్రతి ఇంటి ముందు తలుపు కుడి ఎగువ మూలలో స్టిక్కర్లు ఉంచుతారని తెలిపారు. ఈ పశు గణన ద్వారా పశువులు, గేదెలు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలతోపాటు వివిధ రకాల కోళ్ళు పక్షులతో సహా 16 రకాల పెంపుడు జంతువులపై జాతుల వారీగా సమాచారాన్ని సేకరిస్తారన్నారు. ఈ గణన ప్రక్రియ పశు సంవర్ధక రంగంపై ఆధారపడిన కుటుంబాల జీవనోపాధికి తోడ్పడేలా కార్యక్రమాల రూపకల్పనకు ఉపకరిసస్తుందన్నారు.

# 'డియర్ కృష్ణ' ఫస్ట్ సింగిల్స్

పీఎన్‌బీ సినిమాస్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్ డియర్ కృష్ణ. పీఎన్ బలరామ్ రచయితగా, నిర్మాతగా ఈ సినిమా ద్వారా పరిచయం అవుతున్నారు. ఈ కథను దినేష్‌బాబు డైలాగ్స్, స్క్రీన్‌ప్లే దర్శకత్వం వహించారు. అక్షయ్ హీరోగా పరిచయం అవుతున్న డియర్‌కృష్ణ చిత్రంలో ప్రేమలు చిత్రం ఫేమ్ మమిత బైజు హీరోయిన్ నటిస్తున్నారు. వీరితో పాటు ఐశ్వర్య కూడా హీరోయిన్‌గా నటిస్తున్నారు. రియల్ ఇన్సిడెంట్స్‌ను ప్రేక్షణగా తీసుకొని పీఎన్ బలరామ్ యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రాసుకున్నారు. హృదయాన్ని బరువెక్కించే ఓ విషాదసంఘటన,



శ్రీకృష్ణున్నే భక్తులు ఆ భారం అంతా ఆయనపై వేశారు. డాక్టర్లే ఏం చేయలేమన్న పరిస్థితుల్లో ఓ మిరాకిల్ జరిగింది. ఇలాంటి అద్భుతమైన కథ ఇతి వృత్తమే డియర్ కృష్ణ సినిమా సబ్జెక్ట్. నమ్మలేని నిజాలు కాదు ఎవరూ ఊహించలేని సీన్స్ ప్లే రాసిన ఆ భగవంతుడు శ్రీకృష్ణుని దయతోనే ఈ సినిమా నిర్మించినట్టు నిర్మాత పీఎన్ బలరామ్ పేర్కొన్నారు. కాగా ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ సింగిల్ చిరుప్రాయం పాట లాలెట్టన్ మోహన్‌లాల్ చేతుల మీదుగా విడుదల చేశారు. లెజెండ్రీ సింగర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం పాడిన చివరిపాట ఇది. ఈ సందర్భంగా లాలెట్టన్ మోహన్ లాల్ మాట్లాడుతూ, శ్రీ కృష్ణుడు చేసిన మిరాకిల్ పాయింట్ ఆధారంగా తీస్తున్న ఈ సినిమాలోని పాటలన్నీ అద్భుతంగా ఉంటాయి. ముఖ్యంగా ఇప్పుడు నేను రిలీజ్ చేసిన ఫస్ట్ సాంగ్ చిరుప్రాయం నా మనసును హత్తుకుంది. లెజెండ్రీ సింగర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం పాడి ఈ పాట మీ హృదయాలను హత్తుకుంటుంది. ఈ పాటలాగే సినిమా కూడా పెద్ద సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను అన్నారు. చిత్రం: డియర్ కృష్ణ, నటీనటులు: అక్షయ్, మమిత బైజు, ఐశ్వర్య, రచయిత అండ్ ప్రొడ్యూసర్: పీఎన్ బలరామ్, డైలాగ్, స్క్రీన్ ప్లే, డైరెక్షన్: దినేష్ బాబు, సినిమాటోగ్రఫీ: దినేష్‌బాబు, ఎడిటర్: రాజీవ్‌రామచంద్రన్, సంగీతం: హరిప్రసాద్ లిరిక్స్: గిరిపట్ల.

# నేడే విడుదల 'గ్యాంగ్ స్టర్'

చంద్రశేఖర్ రాథోడ్, కాశ్వీ కాంచన్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా గ్యాంగ్ స్టర్. ఈ చిత్రంలో అభినవ్ జనక్, అడ్ల సతీష్ కుమార్, సూర్యనారాయణ తదితరులు ఇతర పాత్రల్లో కనిపించనున్నారు. వైల్డ్ వారియర్ ప్రొడక్షన్స్‌లో రవి, నరసింహ సమర్పణలో చంద్రశేఖర్ రాథోడ్ దర్శకత్వం వహిస్తున్న గ్యాంగ్‌స్టర్ సినిమా గ్రాండ్‌గా ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్ తుంది. ఈ చిత్ర రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్ ప్రసాద్ లాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యంగ్ హీరో ఆకాష్‌పూరి అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో ఆకాష్‌పూరి మాట్లాడుతూ, గ్యాంగ్‌స్టర్ సినిమా ట్రైలర్, ఇతర కంటెంట్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. ప్రేక్షకులు తప్పకుండా ఈ మూవీకి కనెక్ట్ అవుతారు. టెక్నికల్‌గా క్వాలిటీగా మూవీ చేశారు. చంద్రశేఖర్ కథ రెడీ చేసుకుంటే నేను ఆయనతో సినిమా చేసేందుకు సిద్ధంగా ఉన్నాను. ఫైట్స్, కొరియోగ్రఫీ, ఎడిటింగ్, రచన, నిర్మాత, దర్శకత్వం.. ఇవన్నీ ఒక్కరే చేయడం ఈజీకాదు. చంద్రశేఖర్ రాథోడ్ అమేజింగ్ వర్క్ చేశారు. గ్యాంగ్‌స్టర్ సినిమా థియేట్రికల్ రిలీజైంది. మూవీ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. సినిమా మంచి హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. నటుడు అభినవ్ జనక్ మాట్లాడుతూ, రెండు గ్యాంగ్స్ మధ్య వార్‌ను మా డైరెక్టర్ చంద్రశేఖర్ ఆకట్టుకునేలా డిజైన్ చేశారు. ప్రతి సీన్ రిచ్‌గా వుంటుంది. ఈ చిత్రంలో నేనొక ఇంపార్టెంట్ రోల్ ప్లే చేశాను. గ్యాంగ్‌స్టర్ మా అందరికీ మంచి పేరు తెచ్చే సినిమా అవుతుంది. తప్పకుండా థియేటర్స్‌లో మా సినిమా చూడండి. మీరు ఇచ్చే ఫీడ్ బ్యాక్‌కోసం ఎదురు చూస్తున్నామని అన్నారు. దైవజ్ఞశర్మ మాట్లాడుతూ, గ్యాంగ్‌స్టర్ సినిమా కొత్త కాన్సెప్ట్‌తో రూపొందించినట్లు కనిపిస్తోంది. డైరెక్టర్ హీరో ప్రొడ్యూసర్ చంద్రశేఖర్ ఈ చిత్రాన్ని అన్ని కమర్షియల్ అంశాలతో రూపొందించారు. అందరినీ ఆకట్టుకునే సినిమా కావాలని కోరుకుంటున్నా. థియేటర్‌లోకి వస్తున్న గ్యాంగ్‌స్టర్ సినిమాకు మీరంతా సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నానని అన్నారు. హీరో,దర్శకనిర్మాత చంద్రశేఖర్ మాట్లాడుతూ, మా గ్యాంగ్‌స్టర్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు అతిథిగా వచ్చిన హీరో ఆకాష్‌పూరికి థాంక్స్ చెబుతున్నా. ఆయన తన బెస్ట్ విషెస్‌ను మా టీమ్‌కు అందించడం సంతోషంగా వుంది. ఈ సినిమా మీద ప్యాషన్‌తో గ్యాంగ్‌స్టర్ సినిమాను రూపొందించాను. సినిమా తెర



కెక్కించడం నా కల. ఈ చిత్రంతో ఆ డ్రీమ్ నిజమైంది. అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా మంచి కమర్షియల్ ఎలిమెంట్స్‌తో గ్యాంగ్‌స్టర్ చిత్రాన్ని రూపొందించాను. మా మూవీ థియేటర్స్‌లోకి వచ్చింది. మీరంతా సినిమా చూసి ఎలా ఉందో మీ రెస్పాన్స్ తెలియజేస్తారని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర చిత్ర బృందం పాల్గొన్నారు. నటీనటులు: చంద్రశేఖర్‌రాథోడ్, కాశీకాంచన్, అభినవ్ జనక్, అడ్ల సతీష్‌కుమార్, సూర్యనారాయణ తదితరులు.టెక్నికల్ టీమ్: సమర్పణ: రవి అండ్ నరసింహ, బ్యానర్: వైల్డ్ వారియర్ ప్రొడక్షన్స్.



# 'ఎన్‌కెఆర్21' షెడ్యూల్ ప్రారంభం

నందమూరి కళ్యాణ్ రామ్ యాక్షన్ థ్రిల్లర్ ఎన్‌కెఆర్21. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో, ముప్పా వెంకయ్య చౌదరి సమర్పణలో, అశోక్ క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకాలపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మిస్తున్న ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. తాజాగా టీం, లీడ్ కాస్ట్ పాల్గొంటున్న కొత్త షూటింగ్ షెడ్యూల్‌ను వైజాగ్‌లో ప్రారంభించింది. హై-ఆక్టేన్ యాక్షన్ సీక్వెన్స్‌తో పాటు, విజయశాంతి, శ్రీకాంత్, సాయి మంజేరకర్, యానిమల్ పృథ్వీవీరాజ్‌లతో కూడిన టాకీ పార్ట్‌ను కూడా చిత్రీకరిస్తున్నారు. సెట్ నుంచి మేకర్స్ విడుదల చేసిన వర్కింగ్ స్టిల్‌లో కళ్యాణ్ రామ్ ఆలోచిస్తున్నట్లు కనిపించగా, ప్రొడక్షన్ టీమ్ వారి టాస్కులు చేస్తూ కనిపించారు. 15 రోజుల పాటు సాగే ఈ షెడ్యూల్‌తో సినిమా మేజర్ పార్ట్ పూర్తవుతుంది. సోహైల్ ఖాన్ కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. రామ్ ప్రసాద్ డివోపిగా పని చేశారు.

# డిసెంబరు 5న 'పుష్ప-2 ది రూల్'

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్ సన్సేషన్ కలయికలో రాబోతున్న చిత్రం పుష్ప-2. ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేమికులు ఎదురుచూస్తు ఈ చిత్రం ఒక రోజు ముందుగానే అంటే డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. మైత్రీ మూవీ మేకర్స్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్‌తో నిర్మాణం జరుపుకుంటున్న ఈ చిత్రానికి నవీన్ ఎర్నేని.వై.రవిశంకర్ నిర్మాతలు. నిర్మాత నవీన్ యెర్నేని మాట్లాడుతూ, పుష్ప-2 రిలీజ్ డేట్ అనౌన్స్ చేయడానికి ఈ ప్రెస్ మీట్ పెట్టాము. మేము ఇంతకుముందు చెప్పిన దాని కన్నా ఒక రోజు ముందుగా, అంటే డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వస్తున్నాం. పుష్ప-2 కచ్చితంగా ఒక పెద్ద సినిమాగా మారింది అన్నారు. నిర్మాత రవిశంకర్ మాట్లాడుతూ, ముందుగా హీరోకి, డైరెక్టర్‌కి, కాస్ట్ అండ్ క్రూకి ధన్యవాదాలు. గత రెండు సంవత్సరాల నుంచి ఈ సినిమాని ఈ రేంజ్‌కి తీసుకొచ్చారు హీరో. ఈ సినిమా కోసం హండ్రెడ్ పర్సెంట్ ఇస్తున్నారు. హీరో, దర్శకుడు పగలు రాత్రి కష్టపడి ఈ సినిమా కోసం పని చేస్తున్నారు అన్నారు.మైత్రి డిస్ట్రిబ్యూటర్ శశి మాట్లాడుతూ, నైజంలో మేము ఈ సినిమా విడుదల చేస్తున్నాం. ఈ ఏరియాలో సినిమా పెద్ద నంబర్‌ని అచీవ్ చేస్తుంది అన్నారు. హిందీకి సంబంధించి ఏఏ సినిమాస్, అనిల్ తడాని మాట్లాడుతూ, పుష్ప-2ని విడుదల చేస్తున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. బాహుబలి, కెజిఎఫ్ కూడా చేశాము. పుష్ప పార్ట్ 1 కూడా రిలీజ్ చేశాం. ఇప్పుడు పార్ట్ 2తో అన్ని రికార్డ్స్ బద్దలు కొట్టి హిస్టరీ క్రియేట్ చేస్తుంది అని ఆశిస్తున్నాం. వెస్ట్ గోదావరి డిస్ట్రిబ్యూటల్ ఎల్వీఆర్ మాట్లాడుతూ పుష్ప-2 కోసం రెండు తెలుగు రాష్ట్రాలే కాకుండా, ప్రపంచం అంతా ఎదురు చూస్తుంది. మా జిల్లాలో డే షేర్ ఏ కాకుండా టోటల్ బిజినెస్



కూడా ఆల్ టైం రికార్డ్ అవుతుందని కోరుకుంటున్నాను అన్నారు. తమిళ్‌కి సంబంధించి ఏజీఎస్ డిస్ట్రిబ్యూటర్ మాలి మాట్లాడుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు నిర్మాతలకి ధన్యావాదాలు తెలుపుతున్నాం. పుష్ప ఒక బ్రాండ్‌గా మారింది అన్నారు. మలయాళంకి సంబంధించిన ఇ4 ఎంటర్‌టైన్‌మెంట్స్ డిస్ట్రిబ్యూటర్ ముఖేష్ మెహతా మాట్లాడుతూ, పుష్ప2తో మేము 12 కోట్ల మార్క్‌ని టచ్‌చేయాలని అనుకుంటున్నాం. లియో కలెక్ట్ చేసిన నంబర్ అది అన్నారు. కర్ణాటక డిస్ట్రిబ్యూటర్ లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, కర్ణాటకలో క్రేజీ బిజినెస్ చేస్తాం. కర్ణాటకలో ఒక సినిమా చేసినఅత్యధిక బిజినెస్ 90-95 కోట్ల రూపాయలు అన్నారు.



హన్సిక మోత్వాని నయా లుక్

# రెండేళ్ల తర్వాత తెరపైకి అనుష్క

'బాహుబలి' తర్వాత పాన్ ఇండియా స్టార్ హీరోయిన్‌గా మరిన్ని సినిమాలు చేస్తుంది అనుకున్న అనుష్క చాలా స్లో అయింది. బాహుబలి 2 తర్వాత ఆమె నుంచి ఇప్పటి వరకు భాగమతి, నిశబ్దం,మిస్ శెట్టి మిస్టర్‌పొలిశెట్టి సినిమాలు మాత్రమే వచ్చాయి. ఏడు సంవత్సరాల కాలంలో ఆమె కేవలం మూడు సినిమాలే రావడం ఆమె ఫ్యాన్స్‌కి నిరాశను కలిగిస్తుంది. అనారోగ్య సమస్యల కారణంగా అనుష్క సినిమాలను ఎక్కువగా చేయడం లేదని కొందరు మాట్లాడుతుంటే ఆమెకు మంచి కథలు దొరక్కపోవడం వల్ల సినిమాలకు కమిట్ అవ్వడం లేదని అంటున్నారు. కారణం ఏదైనా ఆమె సినిమా వచ్చి రెండేళ్లు అవుతుంది.



రెండేళ్ల తర్వాత అనుష్కనుంచి ఒకేసారి రెండు సినిమాలు రాబోతున్నాయి. ఏడాదికి ఒక్క సినిమా చేయలేదని ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఈ సమయంలో అనుష్క ఏకంగా రెండు సినిమాలతో 2025లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. మొదటగా క్రిష్ దర్శకత్వంలో రూపొందుతున్న 'ఘాటీ' సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. గతంలో అనుష్కను బోల్డ్ పాత్రలో చూస్తారంటూ యూనిట్ సభ్యులుచెబుతున్నారు. వచ్చే ఏడాది సమ్మర్ లో ఘాటీసినిమా విడుదలఅయ్యే అవకాశముంది.

# ఎమోషనల్ మూవీ 'నరుడి బ్రతుకు నటన'

శివ కుమార్ రామచంద్ర వరపు, నితిన్ ప్రసన్న ప్రధాన పాత్రల్లో తెరకెక్కించిన చిత్రం నరుడి బ్రతుకు నటన. శృతి జయన్, ఐశ్వర్య అనిల్ కుమార్, వైవా రాఘవ్ ఇతర ప్రముఖ తారాగణంతో రాబోతోన్న ఈచిత్రానికి రిషికేశ్వర్ యోగి దర్శకత్వం వహించారు. టిజి విశ్వ ప్రసాద్, సుకుమార్‌బోరెడ్డి, డాక్టర్ సింధు రెడ్డి ఈ సినిమాను నిర్మించగా, వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరించారు. సుధీర్ కుమార్ ప్రాజెక్ట్‌హెడ్‌గా ఉన్నారు. నరుడి బ్రతుకు నటన సినిమా ఈ నెల 25న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్ ఇంటర్వ్యూలో తెలిపారు హీరోలు శివకుమార్ రామచంద్రవరపు, నితిన్ ప్రసన్న. హీరో శివకుమార్ రామచంద్రవరపు మాట్లాడుతూ, దర్శకుడు రిషికేశ్వర్ ఈ సినిమా కోసం నన్ను అప్రోచ్ అయ్యారు. తను చేసిన ఒక డెమో వీడియో చూపించారు. అది నన్ను బాగా ఇంప్రెస్ చేసింది. దాంతో కథ కూడా వినను డైరెక్ట్‌గా షూటింగ్‌కు వెళ్లిపోదాం అని చెప్పాను. అంతగా తను చేసిన వీడియో ఆకట్టుకుంది. నరుడిబ్రతుకు నటన కథ విన్న తర్వాత నా నమ్మకం మరింత రెట్టింపు అయ్యింది. సత్యమే శివం, శివపుత్రుడు తరహాలో ఒక మంచి అనుభూతిని, ఎమోషన్‌కు ప్రేక్షకులను గురి చేసే చిత్రమిది. ఈ చిత్రంలో సత్య అనే క్యారెక్టర్‌లో నటించాను. సత్య డబ్బున్న కుటుంబంలో పుట్టిన యువకుడు. తండ్రి పోషణలో సకల సౌకర్యాలతో హాయిగా బతుకుతుంటాడు. తనకు నటుడు కావాలనే కోరిక. అలాంటి సంపన్న కుటుంబంలోని యువకుడు అనుకోకుండా కేరళలోని ఓ తెలియని ప్రాంతానికి వెళ్తే అక్కడ ఎలా జీవనం సాగించాడు. అతనికి తోడుగా ఎవరు నిలిచారు అనేది నరుడి బ్రతుకు నటన సినిమా కథ. నరుడిబ్రతుకునటన సినిమాకు ఫస్ట్ అనుకున్న టైటిల్ నటసామ్రాట్. అయితే ఆ టైటిల్ మాకు దొరకలేదు. అదే టైటిల్‌తో ఫిలిం ఫెస్టివల్‌నసలో ప్రివ్యూస్ వేశాం. నరుడి బ్రతుకు నటన టైటిల్ ఫస్ట్ డిజె టిల్లుకు అనుకున్నారు. ప్రతిష్టాత్మక ఫిలిం ఫెస్టివల్స్‌లో మా సినిమాకు దాదాపు 60 అవార్డ్స్ వచ్చాయి. వాటిలో దాదా సాహెబ్ ఫాల్కే జ్యూరీ అవార్డ్ రావడం చాలా హ్యాపీగా అనిపించింది. ఈ సందర్భంగా నేను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, నిర్మాత టిజి విశ్వప్రసాద్‌కి థాంక్స్ చెబుతున్నా అన్నారు. హీరో నితిన్ ప్రసన్న మాట్లాడుతూ, నేను అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమా తర్వాత చేస్తున్న చిత్రమిది. నరుడి బ్రతుకు నటన స్క్రిప్ట్ దర్శకుడు రిషికేశ్వర్‌చెప్పగానే హార్ట్ టచింగ్‌గా అనిపించింది. అంబాజీపేట మ్యారేజి బ్రాండు సినిమాలో నేను నెగిటివ్ రోల్ చేశాను కానీ, ఈ సినిమాలో కంప్లీట్ ఆపోజిట్ క్యారెక్టర్‌లోనటిస్తున్నాను. నరుడి బ్రతుకు నటన మూవీలో నటించడం మంచి ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చింది.నరుడి బ్రతుకు నటన సినిమా చూస్తున్న ప్రేక్షకులకు మనుషులు ఇలా ఉంటే మన సమాజం ఎంత బాగుంటుంది అనిపిస్తుంది. అలాగే మన లైఫ్‌లో ఇలాంటి స్నేహితుడు ఉండాలని కోరుకుంటారు. లైట్‌గా చూస్తే నాని పిల్ల జమీందార్ సినిమాకు మా నరుడి బ్రతుకు నటనతో కొంత పోలిక ఉండొచ్చు కానీ మూవీ కంప్లీట్‌గా డిఫరెంట్‌గా ఉంటుంది. కేరళలో చాలా అందంగా సినిమాను చిత్రీకరించారు. శివ కుమార్‌తో కలిసి నటించడం హ్యాపీగా అనిపించింది.



హీరోలు శివకుమార్ రామచంద్రవరపు, నితిన్ ప్రసన్న

# 'అమరన్' గ్రిప్పింగ్ ట్రైలర్

ప్రిన్స్ శివకార్తికేయన్ మల్టీ లింగ్వల్ బయోగ్రాఫికల్ యాక్షన్ మూవీ అమరన్. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఉలగ నాయగన్ కమల్‌హాసన్, ఆర్.మహేంద్రన్, సోనీ పిక్చర్‌నస ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం దీపావళికి అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. నేచురల్ స్టార్ నాని ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ట్రైలర్ ఇండియన్ ఆర్మీ ఆఫీసర్ అమర వీరుడు మేజర్ ముకుంద్ వరదరాజన్ స్ఫూర్తిదాయకమైన జీవితాన్ని పరిచయం చేస్తుంది. మేజర్ ముకుంద్, అతని కుమార్తె హార్ట్ టచ్చింగ్ ఫుటేజ్‌లో ట్రైలర్ ప్రారంభమైంది. మేజర్ ముకుంద్ వరదరాజన్ పాత్రలో శివకార్తికేయన్, అతని భార్యగా సాయి పల్లవి, ఆన్ స్క్రీన్ డాటర్ క్యారెక్టర్స్‌లోకి ట్రైలర్ నేచురల్‌గా ట్రాన్స్‌ఫర్మేషన్ అవ్వడం కట్టిపడేసింది. తన దేశానికి సేవ చేయడంలో మేజర్ ముకుంద్ నిబద్ధత గూస్ బంప్‌నస తెప్పించింది. ట్రెయిలర్‌లో ధైర్యం, త్యాగం థీమ్స్‌తో పాటు మేజర్ ముకుంద్ సైనిక జీవితం, ఫ్యామిలీ బాండింగ్‌ని అద్భుతంగా ప్రజెంట్ చేశారు. అమరన్ మేజర్ ముకుంద్ చేసిన త్యాగాలకు గొప్ప ట్రిబ్యూట్‌గా ఉంటుందని ట్రైలర్ ప్రామిస్ చేస్తోంది. శివకార్తికేయన్ బ్రిలియంట్ పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. క్యారెక్టర్‌కి పర్ఫెక్ట్‌గా ఫిట్ అయ్యారు. సాయి పల్లవి తన పాత్రలో అద్భుతంగా నటించింది. సిహెచ్‌సాయి అందించిన విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. జి.వి.ప్రకాష్ కుమార్ బిజిఎం ఎక్స్‌ట్రార్డినరీగా ఉంది. రాజ్ కుమార్ పెరియసామి దేశభక్తి, కుటుంబ భావోద్వేగాలను పెర్ఫెక్ట్‌గా బ్యాలెన్స్ చేశారు. ప్రొడక్షన్ వాల్యూస్ టాప్ క్లాస్‌గా ఉన్నాయి. పవర్‌ఫుల్ నెరేటివ్, ఎమోషనల్ డెప్త్‌తో ట్రైలర్ హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేసింది. నితిన్ ఫాదర్ సుధాకర్ రెడ్డి, సిస్టర్ నిఖిత రెడ్డి ఈ చిత్రాన్ని తెలుగులో శ్రేష్ఠ్ మూవీస్ బ్యానర్ ద్వారా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు.



# 'లగ్గం' ప్రీ రిలీజ్ ఈవెంట్

సుబిషి ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌లో అచ్చ తెలుగు టైటిల్‌తో, ఫన్ అండ్ ఎమోషనల్ ఎంటర్టైనర్‌గా ఈ చిత్రాన్ని దర్శకుడు రమేష్ చెప్పాల రూపొందించారు. సాఫ్ట్‌వేర్ సంబంధాలు, వ్యవసాయం, నేపథ్యంలో ఈ చిత్రం తెరకెక్కింది. ఇటీవల విడుదలైన ట్రైలర్ బాగా అందరినీ ఆకట్టుకుంది. ఈ చిత్రంలో సాయి రోనక్, ప్రగ్యా నాగ్ర రాజేంద్రప్రసాద్, సప్తగిరి, రోహిణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అక్టోబర్ 25న ప్రపంచవ్యాప్తంగా లగ్గం గ్రాండ్ రిలీజ్‌కి రెడీ అవుతోంది. తాజాగా ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. సప్తగిరి ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మాట్లాడుతూ, 'నిర్మాత వేణుగోపాల్‌రెడ్డి ఇలాంటి సాంప్రదాయ బద్ధమైన సినిమాతో మన ముందుకు వచ్చారు. లగ్గం చిత్రం ద్వారా ఆయనకి మూడింతలు లాభాలు కట్న కానుకలుగా రాబోతున్నాయి. రమేష్ చెప్పాల లాంటి రచయిత, దర్శకుడు టాలీవుడ్‌కి చాలా అవసరం. లగ్గం చిత్రం తర్వాత ఆయన 25 ఏళ్ళు టాలీవుడ్‌లో వెలుగు వెలుగుతారు' అని సప్తగిరి ప్రశంసించారు. నిర్మాత వేణు గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ, 'ఎంతోమంది కలిసి పనిచేస్తే ఒక సినిమా పూర్తవుతుంది. లగ్గం చిత్రంతో ఒక మంచి మెసేజ్‌ని అందంగా చెప్పాలని అనుకున్నాం. ఆ విషయంలో దర్శకుడు రమేష్ చెప్పాల సక్సెస్ అయ్యారు. ఇంత మంచి చిత్రాన్ని తెరకెక్కించిన మా దర్శకుడు రమేష్‌కి కృతజ్ఞతలు. తెలంగాణ వుమెన్ కమిషన్ ఛైర్మన్ నేరెళ్ల శారదా మాట్లాడుతూ, 'స్కిన్ షో చేస్తేనే సినిమా ఆడుతుంది అని భావించే రోజుల్లో.. ఎలాంటి స్కిన్ షో లేకుండా ఇంత మంచి సినిమా తీశారు. లగ్గం లాంటి చిత్రాలని ఆడియన్స్ ప్రోత్సహించాలి. అప్పుడే మార్పు మొదలవుతుంది' అని ఆమె తెలిపారు.

నటకిరీటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 'లగ్గం చిత్రం ఒక తండ్రీ కూతుళ్ల కథ. ఇటీవల నా కూతురు నన్ను వదిలి వెళ్లిపోయింది. అంగటూ భావోద్వేగానికి గురయ్యారు. నాది 47 ఏళ్ల సుదీర్ఘమైన కెరీర్. లాంగ్ ఇన్నింగ్స్. దర్శకుడు రమేష్ చెప్పాలతో మీ శ్రేయోభిలాషి చిత్రం నుంచి అనుబంధం ఉంది. ఆ చిత్రానికి ఆయన రచయితగా పని చేశారు. నిర్మాత వేణు గోపాల్‌కి రిలీజ్‌కి ముందే కంగ్రాట్స్‌చెబుతున్నా.. ఎందుకంటే లగ్గం చిత్రంలో ఉన్న కంటెంట్ అలాంటిది. లగ్గం చిత్రంలో తెలంగాణ బిడ్డగా నటించడం నా అదృష్టం' అని రాజేంద్రప్రసాద్ తెలిపారు.



దర్శకుడు రమేశ్ చెప్పాల మాట్లాడుతూ 'తెలంగాణ నేపథ్యంలో బలమైన కథ చెప్పాలని, అది మీ అందరి కథ అవ్వాలని ఈ చిత్రాన్ని తెరకెక్కించా. ఈ చిత్రం ఇంత సక్సెస్ ఫుల్ కంప్లీట్ అయింది అంటే అందుకు కారణం నిర్మాత వేణుగోపాల్, లగ్గం చిత్రం అరిటాకులో వడ్డించిన విందు భో జనంలా ఉంటుందని' దర్శకుడు అన్నారు. నటి రోహిణి మాట్లాడుతూ, 'రెండు విషయాల వల్ల లగ్గం చిత్రాన్ని తాను తప్పకుండా చేయాలని అనుకున్నట్లు తెలిపారు. డైరెక్టర్ నాకు చెప్పే సమయంలో చాలా సందర్భాల్లో నా కళ్ళు చెమ్మగిల్లాయి. కథ ఎంతో ఎమోషనల్‌గా ఆకట్టుకుంది. ఇక రెండవ విషయం రాజేంద్ర ప్రసాద్‌తో కలిసి నటించడం. ఆయనఫ్రేమ్‌లో కథ ఎంతో ఎమోషనల్‌గా కట్టుకుంది. ఇక రెండవ విషయం రాజేంద్రప్రసాద్‌తో కలిసి నటించడం. ఆయన ఫ్రేమ్‌లో ఉన్నప్పుడు ఆయనతో పోటీగా టించడం పెద్ద ఛాలెంజ్. ఆ అవకాశం దక్కిందని' రోహిణి తెలిపారు. ఈ చిత్రాన్ని సుబిషి ఎంటర్టైన్మెంట్స్‌వేణుగోపాల్ రెడ్డి నిర్మించారు. సాయిరోనక్, ప్రజ్ఞనగ్ర, రాజేంద్రప్రసాద్, రోహిణి, సప్తగిరి, ఎల్బి. శ్రీరామ్,కృష్ణుడు,రఘుబాబు, రచ్చరవి, కనకవ్వ, వడ్లమని శ్రీనివాస్, కావేరి,చంద్ర, చిత్రం శ్రీను, సంధ్య గంధం, టి.సుగుణ,లక్ష్మణ్ మీసాల, ప్రభావతి,కంచరపాలెం రాజు, ప్రభాస్ శ్రీను, వివారెడ్డి, సత్యఏలేశ్వరం, అంజిబాబు, రాదండి సదానందం, కిరీటి,రవివర్మ, తదితరులు ప్రముఖపాత్రలు పోషించారు. ఈచిత్రానికి కథ-మాటలు - స్క్రీన్‌ప్లే- దర్శకత్వం రమేశ్ చెప్పాల.

# వారసత్వం అందుకుని ..



**దుర్గమ్మ ఉత్సవాల్లో భాగంగా నాట్యం చేసేటప్పుడు కానీ, పూజ చేసేటప్పుడు కానీ ఢాక్(డోలు) వాయించడం ప్రధానంగా చూస్తుంటాం.** ఇక బెంగాలీలైతే, నవరానరతుల్లో రోజూ దయాన్నే డోలు, డప్పుల చప్పుల్లతోనే నిద్రలేస్తుంటారు. అంతలా ఇవి వేడుకల్లో భాగమయ్యాయి. ఈ వృత్తిలో సాధారణంగా మగవారే ఎక్కువగా కనిపిస్తుంటారు. అయితే, ఇప్పుడిప్పుడే మహిళలూ రాణిసునతన్నారు. తాజాగా ఉత్తర బెంగాల్‌లోని పుర్బా బర్ధమాన్ జిల్లా కత్వాకి చెందిన 10 మంది మహిళా ఢాకీల బృందం కోల్‌కతాలో దుర్గామాత ఉత్సవాల్లో పాల్గొన్నారు. తెలుపు, నీలిరంగు కలయికలోని చీర, తెల్లటి షూ, భుజాలకు ఢాక్ తగిలించుకుని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ గ్రూపులో ఒకరైన అపర్ణా దాస్‌మాట్లాడుతూ 'మా నాన్న దసన్ దాస్ 55 ఏళ్లుగా ఢాక్ వాయిస్తున్నారు. నేను ఎనిమిదేళ్ల క్రితం ఈ కళను నాన్న దగ్గరే నేర్చుకున్నా. ఆ సమయంలో మా ఊళ్లోన వాళ్లంతా 'ఇది మగవాళ్ల పని. ఇంట్లో కూర్చోక నీకెందుకు ఇవన్నీ అన్న సలహాలూ ఇచ్చారు. అయితే, నేను ఇవేమీ పట్టించుకోలేదు. నాన్న కూడా ఈ కళ మా జీవితం. తరతరాల నుంచీ ఈ వృత్తిలో ఉన్నా. దీన్ని ఎవరు అడిగినా నేర్పిస్తాను. అది నా కూతురైనా, అల్లుడైనా, కొడుకైనా సరే. అందరూ నాకు సమాజమే. శ్రద్ధగా చేస్తున్నారా లేదా అన్నదే ముఖ్యం అని సమాధానమిచ్చేవారని చెబుతారామె. ఇప్పుడు వీరి కుటుంబంలో చాలామంది మహిళలు ఈ వృత్తిలోనే కొనసాగుతున్నారు. మొదట్లో సమాజం అంగీకరించడానికి కొంత సమయం పట్టినా, పట్టుదలతో రాణించారు వీళ్లు. ఇప్పుడు ఊళ్లో మిగతా మహిళలూ వీరిని స్ఫూర్తిగా తీసుకుని ఇటువైపు అడుగులు వేస్తున్నారు.

# బాల్య వివాహాలకు వ్యతిరేకంగా..



**పదిహేనేళ్లకే పెళ్లి.. తనకంటే 30 ఏళ్లు పెద్ద వాడైన భర్త.. భర్తతో, అత్తింటి వారితో ఎలా మెలగాలో కూడా తెలియని పసితనం. ఇలాంటి పరిస్థితుల్లో అత్తారింట్లో అడుగుపెట్టిన అమ్మాయి జీవితం ఎంతటి నరకప్రాయంగా ఉంటుందో మనం ఊహించగలం. రోష్నీ పర్వీన్‌ది ఇలాంటి పరిస్థితే! బాల్యవివాహాల ముసుగులో చిక్కుకొని పట్టుమని పదిహేనేళ్లు కూడా నిండక ముందే వైవాహిక బంధంలోకి అడుగుపెట్టిన ఆమెకు. అత్తింటి ఆరళ్లు, భర్త సాదింపు దినదిన గండంగా మారాయి. ఇలాంటి స్థితిలో చాలామంది ఆత్మహత్యే శరణ్యమనుకుంటారు. కానీ రోష్నీ అంత పిరికిది కాదు. అత్తింటి వారు గెంటేసినా, పుట్టింటి వారు భారమనుకున్నా. ధైర్యంగా నిలబడింది. చంటి బిడ్డతోనే బయటికొచ్చేసి తన కాళ్ల మీద తాను నిలబడింది. ఒంటరి తల్లిగానే తన బిడ్డను పోషిస్తోంది. తనలాంటి పరిస్థితి మరే అమ్మాయికీ రాకూడదని బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడుతోంది. ఏ సమాజమైతే తనపై బరితెగించిందన్న ముద్ర వేసిందో ఆ సమాజ శ్రేయస్సు కోసమే పాటుపడు తోన్న ఈ సోషల్ వారియర్ స్ఫూర్తి గాథ తెలుసుకుందాం.**

**తొమ్మిదిలోనే పెళ్లైంది...** బిహార్ కిషన్‌గంజ్‌లోని సిమల్‌బరి అనే చిన్న గ్రామం రోష్నీది. పల్లెటూరు కావడంతో అక్కడి అమ్మాయిలపై ఆంక్షలు ఎక్కువగా ఉండేవి. ఆడపిల్లలు పెరుగుతున్న కొద్దీ గుండెలపై కుంపటిలా భావించే వారు అక్కడి తల్లిదండ్రులు. రోష్నీ ఇంట్లోనూ ఇలాంటి పరిస్థితే ఉండేవి. స్కూలింగ్ కూడా పూర్తి కాకముందే ఆమెకు సంబంధాలు చూడడం మొదలు పెట్టారు ఆమె పేరెంట్స్. అప్పుడు నేను తొమ్మిదో తరగతిలో ఉన్నా.. ఉన్నట్లుండి ఓ రోజు.. ఇక నీకు పెళ్లి చేసేద్దామనుకుంటున్నాం. అందుకు సిద్ధంగా ఉండు! అని చెప్పారు అమ్మానాన్నలు. కనీసం పదైనా పూర్తి కాలేదు అప్పుడే నాకు పెళ్లేంటి అనుకున్నా... వాళ్ల నిర్ణయం నాకు నచ్చలేదు. అందుకే వ్యతిరేకించా. కానీ వాళ్లు నా మాట వినిపించుకోలేదు. బలవంతంగా పెళ్లి చూపులు ఏర్పాటు చేసేవాళ్లు. మా పేరెంట్స్‌కి ఎంతగానో సర్దిచెప్పాలని చూశా. అయినా నా ఇష్టాయిష్టాలతో పని లేకుండా బలవంతంగా నా పెళ్లి చేసేశారు. అత్తారింటికి వెళ్లాకే తెలిసింది .ఆ భర్తకు 45 ఏళ్లని. అంటే వయసులో నా కంటే 30 ఏళ్లు పెద్ద వాడు. పైగా పెళ్లి తర్వాత జీవితం ఎలా ఉంటుంది? అత్తారింట్లో ఎలా మెలగాలి? భర్తతో ఎలా ఉండాలి? ఇవేవీ నాకు తెలియవు. అయినా సర్దుకుపోయా. ఇదే అలుసుగా తీసుకొని మా అత్తింటి వారు నన్ను తరచూ వేధించేవారు. మరోవైపు అర్థం చేసుకోవాల్సిన నా భర్తే నా ఇష్టంతో పనిలేకుండా నాపై బలాత్కారం చేసేవాడు. మూడు నెలలు ఈ హింస భరించా. ఇక నా వల్ల కాదని పుట్టిల్లు చేరా.. అంటూ తన బాల్య వివాహపు చేదు అనుభవాల్ని గుర్తు చేసుకుంది రోష్నీ. మరోవైపు అమ్మగా తన కొడుకు బాధ్యతల్నీ నిర్వర్తిస్తోంది.

**కౌన్సెలింగ్‌తో మార్పు...** బాల్య వివాహాల నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తోంది ఎన్జీవో. ఈ వేదికగా బాలికా విద్యను ప్రోత్సహించడం, బిహార్‌లో ఉన్న బాలికలు, అమ్మాయిలకు జీవనోపాధి నైపుణ్యాలు నేర్పించే దిశగానూ కృషి చేస్తోంది రోష్నీ. ఎన్జీవో ప్రారంభించక ముందు 'సేవ్ ది చిల్డ్రన్' 'యేనిసెఫ్'.. వంటి సంస్థలతో కలిసి పనిచేశా. ఈ క్రమంలో పదుల సంఖ్యలో బాల్య వివాహాల్ని ఆపగలగా.. ప్రస్తుతం నా ఎన్జీవో వేదికగానూ బిహార్ వ్యాప్తంగా బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్నా. సమస్య ఎక్కువగా ఉన్న గ్రామాలకు వెళ్లి.. అక్కడ టీనేజ్‌లోకి వచ్చిన అమ్మాయిల్ని బృందాలుగా తయారుచేసి.. బాల్య వివాహాలు, బాలికా విద్యపై ముందుగా వారిలో అవగాహన పెంచుతున్నా. ఆపై వారితోనే ఆయా గ్రామాల్లో అవగాహన శిబిరాలు ఏర్పాటుచేసి స్థానికుల్లో ఈ



అంశాలపై చైతన్యం కలిగిస్తున్నా. అంతేకాదు.. ఈ అమ్మాయిల చొరవతో అక్కడ గుట్టుచప్పుడు కాకుండా జరిగే బాల్య వివాహాల గురించి తెలుసుకొని. ఆ అమ్మాయిల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇప్పించడం, చిన్న వయసు పెళ్లిళ్ల వల్ల కలిగే నష్టాల గురించి వివరించడం.. వంటివి చేసునతన్నాం. ఇలా కౌన్సెలింగ్ ద్వారానే అనేక బాల్య వివాహాల్ని ఆపగలిగాం.. అంటోంది రోష్నీ.

**అప్పటిదాకా ఈ పోరాటం ! ....** గత 20 నెలలుగా తన ఎన్జీవో ద్వారా బిహార్ వ్యాప్తంగా బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేస్తోన్న రోష్నీ.. ఈ క్రమంలో అక్కడి కలెక్టర్లు, ఇతర ప్రభుత్వ అధికారుల సహాయ సహకారాలు కూడా తీసుకుంటోంది. తన బృందంతో కలిసి స్థానిక పాఠశాలలు, ఇళ్లకు వెళ్లి బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తోంది. అయినా వినకుండా మొండిగా ప్రవర్తించే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడానికీ వెనకాడట్లేదామె. గ్రామాల్లో నివసించే చాలామంది తల్లిదండ్రులు తమ కూతుళ్లను భారంగానే భావిస్తున్నారు తప్ప తమ వల్ల చేకూరే ప్రయోజనాల్ని విస్మరిస్తున్నారు. అందుకే ప్రభుత్వం వాళ్ల అభ్యున్నతికి ప్రవేశ పెట్టిన పథకాల పైనా అవగాహన కల్పిస్తున్నాం. మరోవైపు ఆయా పథకాల్లో అమ్మాయిల పేర్లు నమోదు చేయించి.. జీవనోపాధి నైపుణ్యాలు నేర్పించేందుకూ చొరవ చూపుతున్నా. దీంతో ఆడపిల్లలు తమ కాళ్లపై తాము నిలబడగలుగుతారు. వాళ్ల తల్లిదండ్రులకూ కూతుళ్లు భారమన్న ఆలోచన రాదు. నేను ఇల్లొదిలి వచ్చేటప్పుడు చాలా మంది 'బరితెగించింది' చెడిపోయింది.. అంటూ నన్ను నానా మాటలూ అన్నారు. ఇలాంటి నిందలు మరే అమ్మాయీ పడకుండా చేయడానికే పోరాటం చేస్తున్నా. బిహార్ వ్యాప్తంగానే కాదు. దేశవ్యాప్తంగా బాల్య వివాహాల్ని నిర్మూలించడమే నా లక్ష్యం! అంటోన్న ఈ సోషల్ వారియర్.. అంతర్జాతీయ వేదికల పైనా బాల్య వివాహాలు, బాలికా విద్యపై తన గళాన్ని వినిపిస్తోంది. తద్వారా ప్రపంచవ్యాప్తంగా అమ్మాయిల శ్రేయస్సుకు తన వంతుగా కృషి చేస్తోంది.

# ఒక్కరే సంతానమా?




**తల్లిదండ్రులకు ఒక్కరే సంతానమైతే గారాబం ఎక్కువై అది అనేక ఇతర సమస్యలకు దారితీస్తుందనే అభిప్రాయం సమాజంలో ఉంది. కానీ తాజా అధ్యయనాలు అందుకు భిన్నమైన అభిప్రాయాన్ని చెబుతున్నాయి. సంతానం ఒక్కరైన పిల్లలే ఆరోగ్యంగా, సంతోషంగా ఉంటారంటున్నాయి.** ఒక్కరే ఉన్న పిల్లలు, తోబుట్టువులున్న పిల్లల మానసిక ఆరోగ్యాలను పోల్చుతూ చైనాలో ఒక అధ్యయనం చేశారు. కుటుంబంలో ఎక్కువ మంది పిల్లలుంటే వారికి మానసిక ఆరోగ్య సమస్యలు వచ్చే ముప్పు అధికమని ఈ అధ్యనంలో తేలింది. 2.4 లక్షల మందితో చేసిన 113 అధ్యయనాల డేటాను తీసుకుని చైనాలోని మకావూ విశ్వవిద్యాలయంలో ఈ పరిశోధన చేశారు. మానసిక సమస్యలైన ఒత్తిడి, ఆందోళన, ఒసిడి వంటివి తోబుట్టువులు ఉన్నవారికంటే ఒక్కరే ఉన్న పిల్లల్లోనే తక్కువని ఈ అధ్యయనంలో తేలింది. తోబుట్టువులు లేని పిల్లలు ఐక్యూ టెస్టుల్లో, స్కూల్ సబ్జెక్టుల్లో మెరుగ్గా ఉంటున్నారనీ చెబుతున్నారు. తల్లిదండ్రులు వీరికి ఎక్కువ సమయం, ఇతర వనరులు కేటాయించడమే అందుకు కారణమని మరిశోధకులు అభిప్రయాపడ్డారు. చదువుల పరంగా దీర్ఘకాలంలో ఈ విషయంలో తేడా రావొచ్చేమో కానీ, ఒక్కరే సతానమైతే చిన్నప్పుడు తల్లిదండ్రులు చూపించే సంరక్షణ వారికి లాభం చేకూర్చేలా ఉందంటున్నారు. అమెరికాలో 29 ఏళ్ల వయసున్న 3221 మంది పైన చేసిన మరో అధ్యయనం లోనూ ఇదే తేలింది. ఒక్కరే ఉన్న పిల్లలు. తోబుట్టువులున్న పిల్లలతో సమానంగా లేదా అంతకంటే ఎక్కువ సంతోషంగా ఉన్నారని ఈ అధ్యయనం చెబుతోంది.

# నిమ్మతో హెయిర్ మాస్క్

✦ బౌల్‌లో టేబుల్ స్పూన్ హెన్నా పౌడర్ తీసుకుని అందులో జుట్టుకు వేసుకునేట్టు పేస్ట్‌లా కలపాలి. ఇందులోకి ఒక కోడిగుడ్డుసోన వేయాలి. సగం నిమ్మకాయను కోసి ఆ రసాన్ని పిండాలి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు మాస్క్‌లా వేసి ఆరిన తర్వాత కడిగేయాలి. ఇలా చేస్తే జుట్టు నల్లగా ఉంటుంది ✦ టేబుల్ స్పూన్ నిమ్మరసం, నాలుగు టేబుల్ స్పూన్ల పెరుగును బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి అరగంట తర్వాత శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే తలమీద చల్లగా ఉంటుంది. ✦. రెండు టేబుల్ స్పూన్ల నిమ్మరసం, రెండు టేబుల్ స్పూన్ల కొబ్బరి నీళ్లు కలపాలి. బాగా కలిపిన తర్వాత ఈ నీళ్లను జుట్టు మాదుకు తగిలేట్లు పట్టించి ఆరిన తర్వాత కడిగేసుకోవాలి. దీనివల్ల జుట్టు మృదువుగా ఉంటుంది. 3. రెండు టేబుల్ స్పూన్ల నిమ్మరసం, రెండు టేబుల్ స్పూన్ల కొబ్బరి నీళ్లు కలపాలి. బాగాకలిపిన తర్వాత ఈ నీళ్లను జుట్టు మాదుకు తగిలేట్లు పట్టించి ఆరిన తర్వాత కడిగేసుకోవాలి. దీనివల్ల జుట్టు మృదువుగా ఉంటుంది. ✦. బౌల్‌లో టేబుల్ స్పూన్ నిమ్మరసం, రెండు టేబుల్ స్పూన్ల ఆలివ్ ఆయిల్, రెండు టేబుల్ స్పూన్ల తేనె వేసికలపాలి. దీనినన జుట్టుకు పట్లేట్టు పట్టించి ఆరిన తర్వాత మైల్డ్ షాంపూతో శుభ్రపరచుకోవాలి. దీనినన వల్ల జుట్టు పెరుగుతుంది. ✦ రెండు టేబుల్ స్పూన్ల అలోవెరా జెల్‌లోకి టేబుల్ స్పూన్ నిమ్మరసం కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి అరగంట తర్వాత క్లీన్ చేసుకోవాలి. దీనివల్ల జుట్టులోకి ఇన్ఫెక్షన్లు తొలగి పోతాయి. ✦. జుట్టులో చుండ్రు పోవాలంటే కేవలం నిమ్మరసం పట్టించుకున్నా చాలు. దీంతో పాటు సిట్రస్ వల్ల జుట్టులో మంట వచ్చినట్లు కొందరికి ఉంటుంది. దీనివల్ల అన్ఫెక్షన్లు పోతాయి.

# దుస్తులు ఎక్కువ కాలం మన్నాలంటే..



**కొత్త దుస్తులు వేసుకునేటప్పుడు వాటిని అపురూపంగా చూసుకుంటాం. కానీ రాన్రానూ వాటి విషయంలో శ్రద్ధ తగ్గిపోతుంటుంది.** ఫలితంగా కొద్ది రోజులకే దుస్తులు పాతవాటిలా మారిపోతాయి. అలా జరగకుండా దుస్తులు ఎక్కువ కాలం మన్నాలంటే, కొత్తవాటిలా మెరిపోవాలంటే వాటిని ఉతికేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు.

**చల్లని నీటిలోనే...** చాలామంది మురికి ఎక్కువగా ఉండే బట్టలను వేడి నీళ్లలో నానబెట్టి ఉతకు తుంటారు. బాగా మురికిగా ఉన్న వాటికి ఈ చిట్కా ఉపకరిస్తుంది. కానీ వాటితో పాటే మిగతా దుస్తుల్ని కూడా వేడినీటితో ఉతకడం పొరపాటు. ఇలా చేయడం వల్ల వాటి నాణ్యత దెబ్బతింటుంది. కొన్ని దుస్తులకైతే దారాలు పోగులు బయటికొచ్చేయడం, ముడుచుకుపోవడం.. గమనించచ్చు. కాబట్టి రోజూ వేసుకునే దుస్తుల్ని చల్లటి నీటిలో నానబెట్టి ఉతకడం మంచిది.

**తిరగేసి ఆరేయాలి...** బట్టలు ఉతికేటప్పుడు లోపల, బయట రెండువైపులా శుభ్రం చేయాలని గుర్తుంచుకోండి. అందుకే ముందు బయటి భాగం శుభ్రం చేసుకుంటే తర్వాత బట్టలుతిరగేసి లోపలి భాగం ఉతకచ్చు. అలాగే ఉతికిన బట్టల్ని తిరగేసి, ముడత లేకుండా ఆరేయాలి. ఇలా చేయడం వల్ల బట్టలుబాగా శుభ్రపడటమే కాకుండా ఎండకు రంగు కోల్పోకుండా ఉంటాయి.

**లేబుల్స్ ఆధారంగా..** బట్టలు కొన్నప్పుడు వాటికి కొన్ని లేబుల్స్ ఉంటాయి. ఇంటికొచ్చాక వాటిని కత్తిరించి పక్కన పడేయకుండా ముందు దాని మీద ఇచ్చి వివరాలను ఓ సారి గమనించండి. దీనివల్ల ఆ బట్టలను డ్రైవాష్ చేయాలా? వాషింగ్ మెషీన్‌లో వేయాలా? లేక చేత్తో ఉతకాలా? నీడలో ఆరేయాలా లేక ఎండలోనా? వంటి విరాలు తెలిసే అవకాశం ఉంటుంది. అలాగే వాటినిఇస్త్రీ చేయచ్చా? లేదా? కూడా తెలుస్తుంది. ఆ వివరాల ఆధారంగానే దుస్తుల్ని శుభ్రం చేస్తే అవి ఎక్కువ కాలం మన్నుతాయి.



**ఇవి వద్దు..** బట్టలకు మురికి తొందరగా వదిలిపోయి అవి తళతళా మెరిసిపోవాలని ఉతికే నీళ్లలో క్లోరిన్, బ్లీచ్ వంటివి కలుపు తుంటారు కొందరు. నిజానికి వీటివల్ల దారాల నాణ్యత తగ్గిపోతుంది. ఫలితంగా బట్టలు త్వరగా చిరిగి పోతాయి. అందుకే వీటికి బదులు వెనిగర్‌ని ఉపయోగించడం మంచిది. వెనిగర్ దుస్తులకు కొత్త మెరుపునూ అందిస్తుందట.

**మరకలు పడిన వెంటనే...** బట్టల మీద మరకలు పడిన వెంటనే వాటిని పోగొట్టే ప్రయత్నం చేయాలి. అలాకాకుండా ఉతికే సమయంలో చూసుకుందామని వదిలేస్తే ఆ మరకలు మరింత కఠినంగా మారి ఎంత రుద్దినా వదలవు. ఫలితంగా ఆ ప్రదేశంలో రంగూ కోల్పోతాయి.


**గాఢత తక్కువగా..** బట్టలు ఉతకడానికి ఉపయోగించే సబ్బులు తక్కువ గాఢత కలిగినవైతే మంచిది. ఎక్కువ గాఢత ఉన్న డబ్బులు, డిటర్జెంట్లను ఉపయోగించడం. మురికి తొందరగా పోవాలని ఎక్కువ మొత్తంలో వాటిని వాడటం వంటివి చేయడం వల్ల దుస్తున దెబ్బతింటుంది.

# బుగ్గల్లో కొవ్వు పేరుకుపోకుండా..



చెక్కిళ్లు లావుగా ఉంటే.. కిందికి వేలాడి వయసు పైబడినట్లుగా, అందవిహీనంగా కనిపిస్తాయి. దీనికి కారణం చెక్కిళ్లలో పేరుకుపోయిన అనవసర కొవ్వులే! దీన్ని వీలైనంత త్వరగా తగ్గించుకుంటేనే ముఖం అందాన్ని తిరిగి పొందగలుగుతాం. ఈ క్రమంలో చెక్కిళ్లలో పేరుకుపోయిన కొవ్వును కరిగించుకోవడానికి కొన్ని సులభమైన మార్గాలున్నాయి.

**మసాజ్‌తో...** ఫేషియల్ మసాజ్ చేసుకోవడం వల్ల ముఖంపై ఆయా భాగాల్లో పేరుకుపోయిన కొవ్వుల్ని సులభంగా కరిగించుకోవచ్చు. చెక్కిళ్లలో పేరుకున్న కొవ్వుల్ని కరిగించుకోవడానికి. ముందుగా ఫేషియల్ మసాజ్ క్రీం లేదా ఆయిల్‌ను కొద్దిగా చేతిలోకి తీసుకుని దాన్ని చేతివేళ్ల సహాయంతో చెక్కిళ్లపై రాసుకోవాలి. ఆ తర్వాత చేతివేళ్లతో గుండ్రంగా, గడ్డం భాగం నుంచి పై దిశగా నెమ్మదిగా, మృదువుగా మసాజ్ చేయాలి. ఈ ప్రక్రియను ఐదారుసార్లు చేయాలి. అనంతరం మునివేళ్లతో పెదాల చివర్ల నుంచి చెవుల వరకు పైదిశగా కనీసం పదిసార్లు మసాజ్ చేయాలి. తర్వాత దవడ భాగంలో చేతివేళ్ల సహాయంతో పైదిశగా నెమ్మదిగా స్ట్రోక్స్ ఇవ్వాలి. ఈ విధంగా ఐదారుసార్లు చేయాలి. ఇలా బుగ్గలపై ఒకదాని తర్వాత మరొకటి చొప్పున మసాజ్ చేస్తే త్వరలోనే మంచి ఫలతాన్ని పొందచ్చు.



**గాలి ఊదడం...** బుగ్గల్లో పేరుకున్న కొవ్వు కరిగి..నాజూగ్గా తయారు కావడానికి గాలి ఊదే ప్రక్రియ ఎంతగానో తోడ్పడుతుంది. ఈ ప్రక్రియను రోజూ కనీసం పదిసార్లు చేస్తే త్వరలోనే చక్కటి ఫలితం లభిస్తుంది. బెలూన్‌లోకి గాలి ఊదే క్రమంలో చెక్కిళ్లలోని కండరాయి వ్యాకోచ, సంకోచాలకు గురవుతాయి. ఫలితంగా ఆ భాగంపై ఒత్తిడి పడి అక్కడ పేరుకున్న కొవ్వులు సులభంగా కరిగిపోతాయి. కాబట్టి లావుపాటి చెక్కిళ్లు ఉన్నవారు ఈ ప్రక్రియను తరచూ పాటించడం ద్వారా సమస్య తగ్గే అవకాశం ఉంటుంది.

**ఇలా చేస్తున్నారా? ...** చూయింగ్ గమ్. నోటి దుర్వాసనను పోగొట్టడానికి మాత్రమే కాదు. బుగ్గల్లో పేరుకున్న కొవ్వుల్ని కరిగించడానికి కూడా ఉపయోగపడుతుంది. రోజూ మధ్యాహ్నం, రాత్రి భోజనం చేసిన తర్వాత చూయింగ్ గమ్‌ని నమలడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. అయితే ఎందుకునే చూయింగ్‌గమ్ మాత్రం షుగర్ ఫ్రీగా ఉండేలా చూసుకోవడం ఉత్తమం. ఈ నమిలే ప్రక్రియ వల్ల చెక్కిళ్లకు మంచి వ్యాయామం జరిగి ఆ భాగంలోని కొవ్వులు కరిగిపోతాయి. దీంతోపాటు మనం సాధారణంగా ఏదైనా తింటున్నప్పుడు ఎలాగైతే దవడలు కదిలిస్తామో. అలాగే ఖాళీగా కూర్చున్నప్పుడు కూడా కాసేపు చేయడం వల్ల చెక్కిళ్లలో పేరుకుపోయిన కొవ్వును కరిగించుకోవచ్చుట!



**ఇవి కూడా...** భోజనం తర్వాత నీటితో నోటిని పుక్కిలించడం చాలా మంచి ప్రక్రియ. ఇలా చేయడం ద్వారా నోట్లో చిక్కుకున్న ఆహార పదర్థాల అవశేషాలను తొలగించడం మాత్రమే కాదు.. బుగ్గలను నాజూగానగనూ తయారుచేసుకోవచ్చు. కాబట్టి రోజుకు నాలుగైదుసార్లు నోటి నిండా నీరు తీసుకుని బాగా పుక్కిలించి కాసేపటి తర్వాత ఉమ్మేయాలి. ఫలితంగా చెక్కిళ్లనునాజూగ్గా చేసుకోవచ్చు. అలాగే జంక్‌ఫుడ్, చక్కెరలు, నూనె పదార్థాలు.. మొదలైన వాటికి దూరంగా ఉండడం మంచిది. మధ్యాహ్నం నిద్రపోకపోవడం, రాత్రి పడుకోవడానికి దాదాపు రెండు గంటల ముందుగానే తినడం రోజూ కాసేపు స్కిప్పింగ్ రోప్ వ్యాయామం చేయడం. వంటి చిన్న చిన్న చిట్కాల ద్వారా బుగ్గల్లో కొవ్వు పేరుకుపోకుండా జాగ్రత్తపడచ్చు.



# దైవకృప

**చేసిన పని విజయవంతమైనప్పుడు అది తన కృషితోనే సాధ్యమైంది అనడం పరిపాటి.కానీ దైవకృప లేనిదే ఏదీ పూర్తికాదని, మనం నిమిత్తమాత్రులమే అని మహనీయులు ఉద్ఘాటించారు.** అర్జునుడు మత్స్య యంత్ర పరీక్షలో నెగ్గి ద్రౌపదిని వివాహం చేసుకున్నాడు. ఆ సందర్భంలో స్వయంవర వేడుకకు విచ్చేసిన రాజులు, పెద్దలు అందరూ అర్జునుణ్ణి అభినందించారు. కృష్ణుడు మాత్రం నోరు మెదపక పోవడంతో బావా, నువ్వొక్కడివే నన్ను ప్రశంసించలేదు. ఎందుకో తెలుసుకోవచ్చా? అనడిగాడు అర్జునుడు. అప్పుడు కృష్ణుడు ఇందులో నీ గొప్పతనం ఏముంది అర్జునా? అన్నాడు. అదేంటి? విలువిద్యలో అన్ని మెలకువలూ ఉపయోగించి ఏకాగ్రతతో మత్స్యయంత్రంలో ఉన్న చేపకన్నును, కింద జలాశయంలో దాని నీడను చూసి బాణం ప్రయోగించడం చిన్న విషయమా? తక్కిన రాజులు చేయలేని పనిని నేను చేశాను కదా అన్నాడు అర్జునుడు. కృష్ణుడు నవ్వి అర్జునా! నీకంటే ముందు వాళ్లకి జలాశయంలో నీళ్ల గాలికి అలలుగా కదలడం వల్ల చేప నీడను సరిగా చూడలేక పోయుంటారు. అలా గురి తప్పి ఉంటుంది. నువ్వు బాణం ఎక్కు పెట్టినప్పుడు వాయుదేవుడు సహకరించినందున అలలు లేక చేప కన్నును స్పష్టంగా చూసి గురిపెట్టగలిగావు. అంతే అన్నాడు.కనుక నేను అనే అహం లేకుండా ప్రయత్నించాలి. దానికి దైవకృప తోడైతేనే పనిలో విజయం సాధ్యమౌతుంది.

ఆధ్యాత్మికం

# తియ్యతియ్యటి ఛెనా పోడా



**ఒడిశా వాసుల వంటల్లో 'ఛెనా పోడా' ప్రత్యేకమైంది. తాజా పనీర్‌తో తయారయ్యే ఈ వంటకం ఎంత ఆరోగ్యకరమో అంత రుచిగానూ ఉంటుంది. ఎలా చేయాలంటే.** ముందుగా బేకింగ్ ప్యాన్‌లో బటర్ పేపర్ వేసి.. నెయ్యి రాయాలి. లేకుంటే.. ప్యాన్ అంచులకు నెయ్యి రాయొచ్చు. అవెన్‌ను 180 డిగ్రీల ఉష్ణోగ్రతతో 15 నిమిషాలు ప్రీహీట్ చేయాలి. పావుకిలో పనీర్ తీసుకుని.. చిదిమి పొడి చేయాలి. అందులో అర కప్పు పంచదార నెయ్యి వేసి.. చపాతీపిండిలా కలపాలి. పిండి ఎంత మెత్తగా కలిపితే.. ఛెనా పోడా అంత రుచిగా వస్తుందన్నమాట. పిండి పొడిగా ఉందనుకుంటే కొన్ని పాలు పోయొచ్చు. అందులో అర చెంచా యాలకుల పొడి, కాస్త బియ్యప్పిండి, చిటికెడు వంట సోడా, పిస్తా, బాదం, కిస్‌మిస్, జీడిపప్పుపలుకులు వేసి మెత్తగా కలపాలి. బియ్యప్పిండి బదులు ఉపారవ్వ కూడ వాడొచ్చు. ఈ మిశ్రమాన్ని ప్యాన్‌లో వేసి కొంచెం బియ్యప్పిండి బదులు ఉప్మారవ్వ కూడా వాడొచ్చు. ఈ మిశ్రమాన్ని ప్యాన్‌లో వేసి కొంచెం కదిలిస్తే సమంగా పరచుకుంటుంది. దీన్ని 30 నుంచి 45 నిమిషాలు అవెన్‌లో బేక్ చేయాలి. చల్లారాక ప్యాన్‌లోంచి తీసేసి.. ముక్కలుగా కట్ చేస్తే సరి..బంగారు రంగులో కేక్‌లా రుచిగా ఉండే ఛైనా పోడా రెడీ. ఇది భోజనం అయ్యాక డిజర్ట్‌లా లేదా స్వీట్ స్నాక్‌లో ఎంతో బాగుంటుంది. మూడు రోజుల పాటు నిలవుండే ఈ వంటకం మంచి పోషకాహారం కూడా.

# పాక్ టూర్‌పై వీడని సస్పెన్స్

## అందరి దృష్టి భారత్‌పైనే
## ఛాంపియన్ ట్రోఫీకి చురుకుగా ఏర్పాట్లు



**ఢిల్లీ:** ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025 ఎడిషన్ నిర్వహణపై ఇంకా సస్పెన్స్ వీడటం లేదు. ఛాంపియన్స్ ట్రోఫీ నిమిత్తం టీమిండియా పాకిస్థాన్ పర్యటనకు వెళుతుందా లేదా అనేదానిపై ఉత్కంఠత నెలకొంది. ఇక ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణ కోసం పాకిస్థాన్‌లో జరుగుతున్న ఏర్పాట్లపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) సంతృప్తి వ్యక్తం చేసింది. టోర్నీకి సంబంధించిన పనులను వేగవంతం చేయాలని పాకిస్థాన్‌ను విజ్ఞప్తి చేసింది. ఐసీసీ సమావేశంలో పాల్గొనేందుకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఛైర్మన్ దుబాయ్ వెళ్లారు. ఈ టోర్నమెంట్‌ను నిర్వహించడానికి పాకిస్థాన్ కరాచీ, లాహోర్, రావల్పిండి లోని స్టేడియంలను మెరుగుపరచాలని నిర్ణయించుకుంది. ఈ మేరకు అభివృద్ధి వివరాలను సైతం ఐసీసీకి పిసిబి సమర్పించింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు అందరి దృష్టి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ)పైనే ఉంది. ప్రపంచ అగ్రశ్రేణి క్రికెట్ జట్టు అయిన భారత్ లేకుండా ఛాంపియన్స్ ట్రోఫీ విజయ వంతం కాదనేది అన్ని దేశాలకు తెలిసిందే. ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) చీఫ్ రిచర్డ్ గౌల్డ్ స్పందిస్తూ భారత్ లేకుండానే ఐసీసీ టోర్నీ ముందుకు సాగదని ఇప్పటికే ప్రకటించారు. ఇదేసమయంలో టీమిండియాను పాకిస్థాన్ పంపే విషయంలో బీసీసీఐ ఇంకా ఎలాంటి ధృవీకరణ ఇవ్వ లేదు. కేంద్ర ప్రభుత్వ అనుమతి తర్వాతే జట్టును పంపే నిర్ణయం తీసుకుంటామని బోర్డు చెబుతోంది. పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనున్న ఈ ఐసీసీ టోర్నీకి భారత్ వెళ్లడం దాదాపు కష్టమనే చెప్పాలి. మరోవైపు పాక్ మాత్రం తమ దేశంలోనే ఛాంపియన్స్ నిర్వహిస్తామని ధీమాగా చెబుతోంది. ఛాంపియన్స్ ట్రోఫీని తమ దేశంలో నిర్వహించడమే తమ తొలి ప్రాధాన్యత అని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) అంటోంది. భారత్ ప్రభుత్వం టీమిండియాను పాక్‌లో ఆడడానికి అనుమతి ఇవ్వకపోవడంతో పాటు, యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌లో మ్యాచ్‌ల నిర్వహణకు మొగ్గు చూపుతోందని పేర్కొంటోంది. కానీ పాకిస్థాన్‌లో భారత్ ఆడకపోయినా ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మాత్రం లాహోర్‌లోనే గడాఫీ స్టేడియంలో నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేస్తోంది. కాగా భారత్ క్రికెట్ జట్టు 16 ఏళ్లుగా పాకిస్థాన్‌లో పర్యటించ లేదు. ఛాంపియన్స్ ట్రోఫీకి కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది, 2008లో ముంబయి ఉగ్రదాడి జరిగినప్పటి నుండి పాకిస్తాన్‌లో భారత్ జట్టు పర్యటించడం లేదు. ఇరు జట్లూ ఐసీసీ టోర్నీల్లో మాత్రమే మ్యాచ్‌లు ఆడుతున్నాయి. అది కూడా తటస్థ వేదికలపైనే కావడం విశేషం. ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీలోనూ ఫిబ్రవరి 23న భారత్-పాకిస్థాన్ జట్ల మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. ఇక ఫైనల్‌కు లాహోర్‌లని గడాఫీ స్టేడియం ఆతిథ్యమివ్వనుంది. మరోవైపు ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్‌తో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లు హైబ్రీడ్ మోడల్‌లో నిర్వహిస్తే తమకు ఎటువంటి అభ్యంతరం లేదని టీమిండియా చెబుతోంది. భారత్ ఆడే మ్యాచ్‌లు పాక్‌లో కాకుండా తటస్థ వేదికల్లో నిర్వహించడమే హైబ్రీడ్ మోడల్ లక్ష్యంగా ఉంది. అయితే దీనికి పాకిస్థాన్ మాత్రం ముందుకు వచ్చే పరిస్థితి లేదు. అయితే హైబ్రీడ్ మ్యాచ్‌ల నిర్వహణ కోసం శ్రీలంక, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా తదితర దేశాల క్రికెట్ బోర్డులు ముందుకు వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో అసలు ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ పాల్గొనే విషయమై సందిగ్ధత కొనసాగుతోంది.

## ఆట



# వన్డే సిరీస్ శ్రీలంక కైవసం

## 5 వికెట్ల తేడాతో వెస్టిండీస్ చిత్తు

**ఢిల్లీ:** స్వదేశంలో వెస్టిండీస్‌తో జరుగుతున్న పరిమిత ఓవర్ల సిరీస్‌లలో శ్రీలంక జోరు కొనసాగుతోంది. 2-1 తేడాతో ఇప్పటికే టీ 20 సిరీస్‌ను కైవసం చేసుకున్న లంకేయులు తాజాగా వన్డే సిరీస్‌ను కూడా సొంతం చేసుకున్నారు. తాజాగా జరిగిన రెండో వన్డేలో అసలంక సేన 5 వికెట్ల తేడాతో వెస్టిండీస్‌ను చిత్తు చేసింది. మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2'0 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. వర్షం కారణంగా 44 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన విండీస్ 36 ఓవర్లలో 189 పరుగులకు ఆలౌట్ అయింది. షెర్ఫాన్ రూథర్‌ఫర్డ్ 80 పరుగులు, గుడకశ్ మోటీ 50 పరుగులతో నాటౌట్‌గా హాఫ్ సెంచరీలు చేయడంతో వెస్టిండీస్ ఈ మాత్రం స్కోరు అయినా చేయగలిగింది. 58 పరుగుకు 8 వికెట్లు కోల్పోయిన విండీస్‌ను వీరిద్దరూ ఆదుకున్నారు. తీక్షణ 3/25, అషిత ఫెర్నాండో 3/35, హసరంగ 4/40 విండీస్‌ను దెబ్బకొట్టారు. అనంతరం స్వల్ప లక్ష్య ఛేదనకు దిగిన శ్రీలంక బ్యాటర్ అసలంక 62 పరుగులతో అర్ధసెంచరీతో రాణించి నాటౌట్‌గా 38.2 ఓవర్లలోనే 5 వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింది. శ్రీలంక ఇన్నింగ్స్‌లో నిషన్ మధుష్క 38 పరుగు, సమర విక్రమ 38 పరుగులతో ఓ మోస్తరు స్కోర్లు చేశారు. విండీస్ బౌలర్లలో అల్జరీ జోసఫ్ 2 వికెట్ల, మోటీ, ఛేజ్ తలో వికెట్ పడగొట్టారు. ఇక నామ మాత్రమైన మూడో వన్డే ఈ నెల 26వ తేదీన జరగనుంది.

## రెండో టెస్టు: తొలి ఇన్నింగ్స్

# 259కే కివీస్ ఆలౌట్

### అదరగొట్టిన యంగ్ స్పిన్నర్ సుందర్.. కెప్టెన్ రోహిత్ 0కి ఔట్

**ఢిల్లీ:** భారత్‌తో జరుగుతున్న రెండోటెస్టులో న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్ ముగిసింది. పూనే వేదికగా గురువారం ప్రారంభమైన రెంటో టెస్టు తొలిఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ 259 పరుగులకు కుప్పకూలింది. ఓపెనర్ డేవాన్ కాన్వే 141 బంతుల్లో 76 పరుగులు, 11 ఫోర్లు, రచిన్ రవీంద్ర 105 బంతుల్లో 65 పరుగులు, 5 ఫోర్లు, ఒక సిక్స్ చేసి హాఫ్ సెంచరీలు సాధించారు. స్పిన్ ఆలౌ రౌండర్ వాషింగ్టన్ సుందర్ అదరగొట్టి కివీస్ పతనాన్ని శాసించాడు. తొలి ఇన్నింగ్స్‌లో 7 వికెట్లతో కివీస్ బ్యాటర్ల గుండెల్లో రైళ్లు పరుగెత్తించాడు. మరోవైపు సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ 3 వికెట్లు దక్కించుకున్నాడు. టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్ 7వ ఓవర్లోనే ఓపెనర్ టామ్ లేథమ్ 15 పరుగులతో పెవిలియన్ చేరాడు. అశ్విన్ అతడిని ఎల్‌బిడబ్ల్యూగా వెనక్కి పంపాడు. మరో ఓపెనర్ కాన్వే, యంగ్ బ్యాటర్‌రచిన్ రవీంద్రతో మంచి పార్టనర్‌షిప్ కొనసాగించాడు.దీంతో న్యూజిలాండ్ 3 వికెట్ల నష్టానికి 196 పరుగులతో పటిష్ట స్థితిలోనే నిలిచింది. ఇక మరోసారి న్యూజిలాండ్ భారీ స్కోర్ సాధించే దిశగా వెళుతున్న సమయంలో సుందర్ మ్యాజిక్ చేశాడు. 65 వ్యకిగత పరుగుల వద్ద రచిన్‌ను క్లీన్ బౌల్డ్ చేసి భారత్‌కు బ్రేక్ ఇచ్చాడు. అలాగే కొద్ది సేపటికే వికెట్ కీపర్‌టామ్ బ్లండెల్ 3పరుగులు చేసేటప్పటికీ అతడిని కూడా సుందర్ పెవిలియన్ చేర్చాడు దీంతో న్యూజిలాండ్ 5వికెట్ల నష్టానికి 201 పరుగులుకు చేరింది. ఇక స్పిన్‌కు సహకరిస్తున్న పిచ్‌పై సుందర్ ఆ తర్వాత కూడా అదిరే ప్రదర్శనతో టపటపా వికెట్లు కూల్చాడు. సుందర్ దెబ్బకు కివీస్ 62 పరుగుల వ్యవధిలో చివరి 7వికెట్లు కోల్పోయింది. కాగా ఈ ఇన్నింగ్స్‌లో మొత్తం 10 వికెట్లు స్పిన్నర్లు సుందర్, అశ్విన్‌కు దక్కడం విశేషం. ఇక ఫస్ట్ ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియాకు ఆదిలోనే షాక్ తగిలింది. భారత్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ ఒక్క పరుగు కూడా చేయకుండా డకౌట్‌గా పెవిలియన్ చేరాడు. పేసర్ టిమ్ సౌథీ ఇన్‌స్వింగర్‌కు రోహిత్ క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. దీంతోభారత్ 1 పరుగుకే తొలి వికెట్‌కోల్పోయింది. ఆట ముగిసే సమయానికి ప్రస్తుతం టీమిండియా ఒక వికెట్ కోల్పోయి 16 పరుగుల స్కోరుతోఉంది. యశస్వీ జైస్వాల్ 6 పరుగులు, శుభ్‌మన్ గిల్ 10 పరుగులతో క్రీజులో ఉన్నారు.







# దక్షిణాఫ్రికా సూపర్ విక్టరీ

## సొంతగడ్డపై పోరాడి ఓడిన బంగ్లాదేశ్

**ఢిల్లీ:** బాంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో పర్యాటక దక్షిణాఫ్రికా సూపర్ విక్టరీ సాధించింది. హోరాహోరీగా జరిగిన పోరులో 7 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా ఘన విజయం సాధించింది. చివరి దశలో పోరాడినా సొంత గడ్డపై బాంగ్లాదేశ్ జట్టుకు ఓటమి తప్ప లేదు. ఢాకా వేదిక జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బాంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 106 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 307 పరుగులు చేయగా, దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 308 పరుగులు, ఛదనలో 3 వికెట్ల నష్టానికి 106 పరుగులు చేసి విజయతీరాలకు చేరింది. దక్షిణాఫ్రికా పేసర్ రబాడ మ్యాచ్ మొత్తంలో 9 వికెట్లు తీసి బాంగ్లాదేశ్ ఓటమికి ప్రధాన కారకుడయ్యాడు. కైల్ వెర్రిన్ తొలి ఇన్నింగ్స్‌లో 114 పరుగులతో సూపర్ సెంచరీ చేసి తమ జట్టు గెలుపునకు పునాది వేశాడు. తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లా జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 106 పరుగలకు ఆలౌట్ అయింది. రబాడ, వియన్ ముల్డర్, కేశవ్ మహరాజ్ తలో మూడు వికెట్ల, డీన్ పైడిట్ ఒక వికెట్ తీసి బాంగ్లా ఇన్నింగ్స్‌ను కుప్పకూల్చారు. బాంగ్లా ఇన్నింగ్స్‌లో మహ్మదుల్ హన్ 30 పరుగులు, తైజుల్ ఇస్లాం 16 పరుగులు, మెహిది హసన్ మిరాజ్ 13 పరుగులు, ముష్ఫికర్ రహీం 11 పరుగలతో రెండంకెల స్కోర్లు చేశారు. అనంతరం దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్‌సలో 308 పరుగులకు ఆలౌట్ అయింది. కైల్ వెర్రిన్ సూపర్ సెంచరీతో 114 పరుగులు చేసి తన జట్టుకు గౌరవప్రదమైన స్కోరును అందించాడు. ముల్డర్ 54 పరుగులతో హాఫ్ సెంచరీ చేసి రాణించగా, బంగ్లా బౌలర్లలో తైజుల్ ఇస్లాం 5 వికెట్లు, హసన్ మహమూద్ 3 వికెట్లు, మెహిది హసన్ మిరాజ్ 2 వికెట్లు పడగొట్టారు. ఇక 202 పరుగులు వెనుకబడి రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన బాంగ్లాదేశ్ ఈ ఇన్నింగ్స్‌లో 307 పరుగులకు ఆలౌట్ అయింది. తద్వారా దక్షిణాఫ్రికా ముందు 106 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఉంచింది. బాంగ్లా బ్యాటర్ మెఎహిది హసన్ మిరాజ్ 97 పరుగులు చేసి తృటిలో సెంచరీని చేజార్చుకున్నాడు. రబాడ 6 వికెట్లు తీసి బాంగ్లా పతనాన్ని శాసించాడు. కేశ్ మహారాజ్ 3 వికెట్లు, ముల్లర్ ఒక వికెట్ పడగొట్టారు.

## వాణిజ్యం

# మైక్రోసాఫ్ట్‌ను వీడుతున్న మహిళా ఉద్యోగులు!

**ముంబై, అక్టోబరు 24:** సాఫ్ట్‌వేర్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ఉద్యోగుల్లో వైవిధ్యాన్ని కాపాడేందుకు అవస్థలు పడుతోంది. ఆ సంస్థకు రాజీనామా చేసి వెళ్లిపోయే ఆరిలో కొన్ని వర్గాల సంఖ్య పెరుగుతున్నట్లు గుర్తించింది. ముఖ్యంగా మహిళలు, నల్లజాతీయులు, లాటినిక్స్‌లు కంపెనీని వీడడం ఎక్కువైంది. కంపెనీకి చెందిన డైవర్సిటీ అండ్ ఇంక్లూజన్ రిపోర్ట్ విడుదలైంది. దీనిలో ఈ విషయాలు బయటపడ్డాయి. వీటిల్లో స్వచ్ఛంద రాజీనామాలు, కంపెనీ నుంచి తొలగింపులు ఉన్నాయి. ఈ యేడాది జూన్‌తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో మొత్తం రాజీనామాల్లో 32.7శాతం మహిళలే ఉన్నట్లు తేలింది. గతేడాది 31శాతంతో పోలిస్తే ఇది స్వల్పంగా పెరిగింది. నల్లజాతీయుల రాజీనామాలు 8.7శాతం నుంచి 10శాతానికి, లాటినిక్స్ 8శాతం నుంచి 9.8శాతంకు పెరిగినట్లు తేలింది. ప్రత్యర్థి సంస్థలు తమ ఉద్యోగులను లాక్కోవడం, ఆన్‌లైన్ రిటైల్ వ్యాపారంలోకి మారడం వంటి కారణాలుగా భావిస్తోంది. ప్రాతినిధ్యం లేని వివిధ వర్గాల ప్రజలను నియమించుకోవడాన్ని మైక్రోసాఫ్ట్ కొనసాగిస్తుందని



సంస్థ డైవర్సిటీ అధికారి లిండ్సే రే మైక్‌ఇంటైర్ వెల్లడించారు. అలా నియమించుకొన్న వారిని మెంటార్లను ఏర్పాటు చేసి కెరీర్ ఆప్షన్లు ఇస్తామని తెలిపారు. అప్పుడే వారు నమ్మకముంచి మైక్రోసాఫ్ట్‌లో కొనసాగుతారన్నారు. ఇప్పటికే క్లౌడ్ రంగంలో సంస్థ వేగంగా అభివృద్ధి చెందుతుండడంతో ప్రపంచవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో విస్తరిస్తోంది. దీంతో వివిధ వర్గాల ప్రజలను నియమించుకొనే అవకాశం లభిస్తోందని లిండ్సే పేర్కొన్నారు. ఉద్యోగుల్లో వైవిధ్యం సంస్థ చేపట్టే కృత్రిమ మేధ ప్రాజెక్టులకు చాలా ముఖ్యం. వీటిని జాతి,లింగవివక్ష లేకుండా తీర్చిదిద్దే అవకాశం ఉంటుంది. అతి తక్కువ కంపెనీలు మాత్రమే ఉద్యోగుల జాతి, లింగ గణాంకాలను బహిర్గతం చేస్తాయి.

# మేకర్ ఎన్వీడియాతో రిలయన్స్ ఇండస్ట్రీస్ డీల్

**ముంబై, అక్టోబరు 24:** రిలయన్స్-ఎన్వీడియా కలిసి దేశంలో ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మించడానికి భాగస్వామ్యం కలిగి ఉన్నాయని ఎన్వీడియా సిఇఒ జెన్సన్ హువాంగ్ ప్రకటించారు. ప్రస్తుతం ఏఐ అభివృద్ధిలో అతిపెద్ద చిప్ తయారీదారుల్లో ఒకటిగా ఉన్న ఎన్వీడియా కీలక ఆటగాడిగా మారిన విషయం విదితమే. అత్యధిక జనాభా కలిగి, అధిక సంఖ్యలో కంప్యూటర్ ఇంజినీర్లను కలిగి ఉండడానికి ఇది ఒక అద్భుతమైన అవకాశంగా హువాంగ్ అంబానీతో అన్నారు. దీనికోసం రిలయన్స్ ఇండస్ట్రీస్‌తో భాగస్వామిగా మారడం తనకు గౌరవంగా, విశేషంగా అందని ఎన్వీడియా సిఇఒ పేర్కొన్నారు. ముంబైలో జెన్సన్ హువాంగ్‌తో సంభాషణ సందర్భంగా ఈ విషయం బయటకు వెల్లడైంది. యుఎస్, చైనాతో పాటు, భారతదేశంలో ఉత్తమ డిజిటల్ కనెక్టివిటీ మౌలిక సదుపాయాలు ఉన్నాయని ముఖేష్ పేర్కొన్నారు. టెలికం రంగంలో జియో సేవల మాదిరిగానే ఎన్వీడియాతో భాగస్వామ్యం ద్వారా క్వాలిటీతో కూడిన ఏఐ ఇన్‌ఫ్రా అందుబాటులోకి తీసుకురాగలమని




అంబానీ బలమైన నమ్మకాన్ని ప్రదర్శించారు. దీనికి ముందు సెప్టెంబరు 2023లో రిలయన్స్-ఎన్వీడియా భారతదేశంలో ఏఐ సూపర్ కంప్యూటర్‌లను అభివృద్ధి చేస్తామని ప్రకటించాయి. దాని భాషలపై శిక్షణ పొందిన పెద్ద భాషా నమూనాలను నిర్మిస్తామని చెప్పాయి. అయితే తర్వాతి కాలంలో టాటా గ్రూప్‌తో ఇదే విధమైన భాగస్వామ్యాన్ని చిప్ మేకర్ ఆవిష్కరించింది. అయితే ఎన్వీడియా దేశీయంగా టెక్ మహీంద్రా వంటి ఇతర భారతీయ సంస్థలతో కూడా ఒప్పం దాలను కుదుర్చుకుంది. ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్‌తో కస్టమర్‌సేవలను అందించేందుకు, ఆరోగ్య రంగంలో వైద్య, పేషెంట్ కేర్ సేవలను అందించడానికి ఏఐని వినియోగించనున్నట్లు కంపెనీ వెల్లడించింది. దీనికి ముందు కొన్ని నెలల కిందట రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత అంబానీ జియో బ్రెయిన్,ఏఐ టూల్స్ గురించి వార్షిక సర్వసభ్య సమావేశంలో స్టేక్ హోల్డర్లకు వెల్లడించిన విషయం విదితమే. తాజా పరిణామాలతో రానున్న రోజుల్లో రిలయన్స్ స్టాక్ లాభపడవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు




**ముంబై, అక్టోబరు 24:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం ఫ్లాట్‌గా ముగిసాయి. విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలు, కంపెనీల త్రైమాసిక ఫలితాలు అంచనాలను అందుకోలేకపోవడంతో వరుస నష్టాలతో ట్రేడవుతున్న సూచీలు, గురువారం కూడా స్వల్ప నష్టాలతో ముగిసాయి. ఉదయం సెన్సెక్స్ 80,098.30 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమై చివరికి 16.82 పాయింట్లు నష్టపోయి 80,065 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 36 పాయింట్లు నష్టపోయి 24,399 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.07గా ఉంది. అల్ట్రాటెక్ సిమెంట్, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, అదానీ పోర్ట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, ఐటిసి, మారుతి సుజుకి, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 76.49 డాలర్లుగా ఉండగా, బంగారం ఔన్సు 2,749 డాలర్ల వద్ద కొనసాగింది.

# భారత్ నుంచి ఎఐ ఎగుమతులు: ఎన్వీడియా సిఇఒ

**ముంబై, అక్టోబరు 24:** కంప్యూటర్ రంగంలో ప్రపంచానికి సుపరిచితమైన భారత్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విషయంలోనూ సత్తా చాటబోతోందని ఎన్విడియా వ్యవస్థాపకుడు, సిఇఒ జెన్సన్ హువాంగ్ అన్నారు. భవిష్యత్‌లో ప్రభావవంతమైన ఏఐ సొల్యూషన్స్‌ను ప్రపంచానికి ఎగుమతి చేయబోతోందని చెప్పారు. ఈ మేరకు ముంబైలో నిర్వహించిన ఎన్విడియా ఏఐ సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు. భారత్‌లో తమ ఎకోసిస్టమ్ విస్తరణకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. కంప్యూటర్ రంగంలో ప్రపంచానికి భారత్ చాలా సుపరిచితమని, ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ ఎగుమతులకు హబ్‌గా ఉందని కొనియాడారు. భవిష్యత్‌లో ఎఐ ఎగుమతుల్లోనూ లీడర్‌గా మారనుందని పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్ తరహాలోనే ఎఐని భారత్ ప్రపంచదేశాలకు ఎగుమతి చేయనుందన్నారు. సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులకు అడ్డాగా ఉన్న భారత్, ఎఐ అభివృద్ధి సరఫరాలో పవర్‌హౌస్‌గా మారనుందని చెప్పారు. భవిష్యత్‌లో ప్రతి వ్యక్తికీ ఓ ఎఐ కో-పైలట్లు ఉండబోతున్నాయని చెప్పారు. ఎఐ వల్ల ఉద్యోగాలు హరించుకుపోతాయన్న ఆందోళనల పైనా హువాంగ్ స్పందించారు. ఎఐ పూర్తిగా ఉద్యోగాలు తుడిచిపెట్టబోదని, దాని స్వరూపాన్ని మారుస్తుందని పేర్కొన్నారు. వ్యక్తి కంటే ఎఐ మెరుగ్గా పని చేయగలదని భావించినప్పుడు మాత్రమే ఆ ఉద్యోగం పోతుందని చెప్పారు. భారత్‌లో ఏఐ మౌలిక సదుపాయాల కల్పనకు రిలయన్స్‌తో ఎన్వీడియా భాగస్వామ్యం కుదుర్చుకుంటున్నట్లు ఆ కంపెనీ సిఇఒ హువాంగ్ ప్రకటించారు. సమ్మిట్‌లో భాగంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముఖేష్ అంబానీతో భేటీ అయిన సందర్భంగా ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ భాగస్వామ్యం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు ముఖేష్ అంబానీ పేర్కొన్నారు. అమెరికా, చైనా తర్వాత పెద్ద డిజిటల్ కనెక్టివిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ భారత్ కలిగి ఉందని ముఖేష్ పేర్కొన్నారు. ఎన్వీడియా సిఇఒ జెన్సన్ హువాంగ్‌ను బాలీవుడ్ నటుడు అక్షయ్‌కుమార్ కలిశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మార్షల్ ఆర్ట్స్ వంటి విషయాల గురించి చర్చించుకున్నారు. ఈ విషయాన్ని తెలియచేస్తూ అక్షయ్ తాజాగా ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.



# పార్లమెంటరీ కమిటీ సమావేశానికి సెబి చీఫ్ డుమ్మా

**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** పార్లమెంటరీ కమిటీ సమావేశానికి సెబి చీఫ్ మాధబి పురీ బచ్ డుమ్మా కొట్టారు. దేశంలోని నియంత్రణ సంస్థల పనితీరును సమీక్షించేందుకు సెబి చీఫ్‌కు పార్లమెంటరీ కమిటీ (పిఎసి) సమన్లు జారీ చేసిన విషయం విదితమే. దీంతో అక్టోబరు 24 గురువారం ఆమె కమిటీ ముందు హాజరుకావాల్సి ఉంది. అయితే కొన్ని ముఖ్యమైన కారణాల రీత్యా తాను హాజరుకాలేనని కమిటీకి తెలియచేశారు. దీంతో రివ్యూ కమిటీ సమావేశాన్ని వాయిదా వేసినట్లు తెలుస్తోంది. సెబి చీఫ్ గైర్హాజరుపై ప్యానెల్‌కు నేతృత్వం వహిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత కెసి వేణుగోపాల్ స్పందించారు. 'మొదటి కమిటీ సమావేశంలో రెగ్యులేటరీ పనితీరుపై సమీక్షించాలని భావించాం. మీటింగ్ కోసం సంబంధిత వ్యక్తులకు నోటీసులు పంపాం. వారు సమావేశం నుంచి మినహాయింపు కోరారు. కానీ మేం దాన్ని తిరస్కరించాం. ఆ తర్వాత తాను, తన బృందంతో కలిసి మీటింగ్‌కు హాజరవుతామని తెలిపారు. అయితే కొన్ని ముఖ్యమైన కారణాల వల్ల ఆమె ఢిల్లీకి వచ్చే పరిస్థితి లేదని గురువారం ఉదయం 9:30 గంటలకు మాకు సమాచారం అందింది. ఆమె అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని సమావేశాన్ని వాయిదా వేశాం' అని తెలిపారు. బచ్‌కు పిఎసి కమిటీ సమన్లు పంపడం ఇది రెండోసారి.




# చైనా వస్తువుల దిగుమతులకు చెక్

**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** కేంద్ర ప్రభుత్వం తాజాగా చైనా నుంచి దిగుమతయ్యే ఐదు వస్తువులపై ఐదేళ్లపాటు అమలయ్యేలా యాంటీ డంపింగ్ డ్యూటీకి తెరతీసింది. వీటిలో గ్లాస్ మిర్రర్, సెల్‌ఫోన్ ట్రాన్స్‌పరెంట్ ఫిల్మ్ తదితరాలున్నాయి. తద్వారా పొరుగు దేశం నుంచి భారీగా దిగుమతవుతున్న వస్తువులకు చెక్ పెట్టింది. దీంతో చౌక దిగుమతుల నుంచి దేశీయ తయారీదారులకు రక్షణ లభించనుంది. యాంటీడంపింగ్ డ్యూటీ విధించిన చైనా వస్తువుల జాబితాలో ఐసోప్రొపిల్ ఆల్కహాల్, సల్ఫర్ బ్లాక్, సెల్‌ఫోన్ ట్రాన్స్‌పరెంట ఫిల్మ్, థెర్మోప్లాస్టిక్ పాలీయురెథేన్, అన్‌ఫ్రేమ్‌డ్ గ్లాస్ మిర్రర్ చేరాయి. సాధారణ ధరల కంటే తక్కువ ధరల్లో ఈ వస్తువులు చైనా నుంచి భారత్‌కు దిగుమతి అవుతున్నాయి. రెవెన్యూ శాఖ, పరోక్ష పన్నులు, కస్టమ్స్ సెంట్రల్ బోర్డ్



విడిగా జారీ చేసిన ఐదు నోటిఫికేషన్ల ద్వారా డ్యూటీలు ఐదేళ్లపాటు అమల్లో ఉంటాయని వెల్లడించింది. మెడికల్, పారిశ్రామిక అవసరాలకు వినియోగించే ఐసోప్రొపిల్ ఆల్కహాల్‌పై టన్నుకి 82 డాలర్ల నుంచి 217 డాలర్ల మధ్య వివిధ కంపెనీలపై సుంకాన్ని విధించింది. చర్మంపై యాంటీసెప్టిక్, హ్యాండ్ శానిటైజర్‌గానూ ఈ ప్రొడక్ట్ వినియోగమవుతోంది. టెక్స్‌టైల్ డయింగ్, పేపర్, లెదర్ తయారీలో వినియోగించే సల్ఫర్‌బ్లాక్‌పై టన్నుకి 389 డాలర్ల సుంకాన్ని ప్రకటించింది. ఈ బాటలో ఆటోమోటివ్, మెడికల్, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలలో వినియోగించే థెర్మోప్లాస్టిక్ పాలీయురెథేన్‌పై కేజీకి 0.93 డాలర్ల నుంఇచ 1.58 డాలర్లు, ప్యాకేజింగ్ మెటీరియల్‌గా వినియోగించే సెల్‌ఫోన్ ట్రాన్స్‌పరెంట్ ఫిల్మ్‌పై కేజీకి 1.34 డాలర్లు చొప్పున డ్యూటీ విధించింది. అన్‌ఫ్రేమ్‌డ్ గ్లాస్ మిర్రర్‌లపై టన్నుకి 234 డాలర్ల యాంటీ డంపింగ్ సుంకాన్ని ప్రకటించింది. వాణిజ్య శాఖ పరిశోధన విభాగం డిజిటిఆర్ సూచనల మేరకు ప్రభుత్వం తాజా చర్యలను చేపట్టింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.